ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-12-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 303, పేజీలు : 12 వెల : 6.50

కేంద్రమాజీ మంత్రి చిన్మయానంద అరెస్టుకు ఆదేశం
న్యూయార్క్, సింగపూర్ అత్యంత ఖరీదైన నగరాలు
9లో



## ముంచుకొస్తున్న 'ముందస్తు'!

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** ముందస్తు ఎన్నికల విషయమై ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలంగా చర్చ జరుగుతోంది. అయితే సీఎం జగన్ తీసుకుంటున్న నిర్ణయాలన్నీ ఎన్నికలను ఎదుర్కోవడానికన్నట్టుగానే ఉన్నాయి. మరో ఐదారు నెలల్లో ఎన్నికలు ఎదుర్కోవడానికి ఉన్న పార్టీలు ఏం చేస్తాయో అన్నీ జగన్ చేస్తున్నారు. జిల్లాల్లో పర్యటిస్తూ పార్టీ నేతల్ని గడప గడపకు పంపుతున్నారు. అధికార యంత్రాంగాన్ని ఎన్నికలకు తగ్గట్టుగా ప్రక్షాళన చేస్తున్నారు. ఎలా చూసినా ముందస్తు ఎన్నికలసన్నాహాలేనన్న వాదన గట్టిగా వినిపిస్తోంది. మరోసారి గెలవాలంటే తప్పకుండా ముందస్తు ఎన్నికలకు వెళ్ళాలని ప్రశాంత్ కిషోర్ టీం సలహా ఇచ్చిందన్న వాదన వైసీపీలో కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ముందస్తు సన్నాహాలు ప్రారంభించారని చెబుతున్నారు. గతంలో తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన విధానాన్నే పాటిస్తూ షెడ్యూల్ కన్నా ఆరునెలల ముందే ఎన్నికలకు వెళ్ళాలని, వైసీపీ అధినేత జగన్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. దానికి సన్నాహకంగా బస్సు యాత్ర చేపట్టాలని అనుకుంటున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### ఈ కోణంలోనే జగన్ నిర్ణయాలు?
### వచ్చే ఏప్రిల్, మేలో ఎన్నికలు!
### 6నెలలు ముందుగా ఎన్నికలు మంచిదన్న పికె టీమ్!

ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై కూడా పీకే టీమ్ సర్వే మొదలుపెట్టింది. కొందరు ఎమ్మెల్యేలు ప్రజల నుంచి నిరసన సెగ ఎదుర్కొంటున్నారు. వీరందరి జాబితాను పీకే టీమ్ సిద్ధం చేసినట్టు విశ్వసనీయ సమాచారం.

**ముందుగానే అభ్యర్థులను ఖరారు చేస్తున్న అధిష్టానం:** రానున్న ఎన్నికల్లో గెలుపు గుర్రాలు ఎవరన్న దానిపై ఇప్పటికే ముఖ్యమంత్రి అన్ని వర్గాల నుంచి నివేదికలు రప్పించుకుని కసరత్తు మొదలు పెట్టారు. ఇందులోభాగంగా నియోజకవర్గాలకు ఎన్నికల పరిశీలకులుగా సీనియర్లను నియమించుతూ కసరత్తు మొదలు పెట్టారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని నియోజకవర్గాల్లో సమీక్షలు నిర్వహిస్తూ అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. టెక్కలి వంటి చోట్ల వర్గ పోరు ఉన్నా అభ్యర్థిని ఖరారు చేశారు. అధిష్టానం వైఖరి ఏంటన్నది ఇప్పటికే నియోజకవర్గాల్లో అగ్రశ్రేణి నాయకత్వానికి అర్థం అయిపోయినట్టుంది. అందుకే ఎవరు ఉంటారో ఎవరు పోతారో అంతా అధినేత ఇష్టం అంటూ నాయకులు వరుసగా హింట్లు ఇస్తూనే ఉన్నారు. అటు అధినేత జగన్‌కూడా ఇదే విషయాన్ని ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేశారు. ఎవరూ తమకు టికెట్ ఖాయం అనే భావనలో ఉండోద్దని.. జగన్ స్పష్టం చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్ళి మంచిమార్కులు తెచ్చుకున్న వారికే టికెట్‌అంటూ కుండబద్దలు కొట్టేశారు.

ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు ముందస్తు ఊహాగానాలకు మరింత ఊతమిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఆయన గడప గడపకు మన ప్రభుత్వం, సామాజిక న్యాయ భేరి బస్సు యాత్ర వంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. తాజాగా బీసీ నేతలతో రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించబోతున్నారు. ప్రతిపక్షాల పొత్తు ≫2



## రేపు నేవీ డే
## అద్భుతంగా రిహార్సల్స్
### జనసంద్రమైన సాగర తీరం
### రానున్న రాష్ట్రపతి ముర్ము
### నగరంలో భారీభద్రతా ఏర్పాట్లు



**జ్ఞానాపురం (విశాఖపట్నం), డిసెంబరు 2, ప్రభాతవార్త:** తూర్పు నావికాదళం నేవీ డే రిహార్సల్స్‌ను అద్భుతంగా ప్రదర్శించారు. డిసెంబరు 4వ తేదీన విశాఖ బీచ్‌లో భీకరదాడులు నిర్వహించేలా నేవీ పలు ప్రదర్శనలు నిర్వహించేందుకు సర్వసన్నాహాలు పూర్తి చేసింది. ఏటా డిసెంబరు 4వ తేదీన నిర్వహించే నేవీ డేను ఈ ఏడాది కూడా తూర్పు నౌకాదళం సముద్రతీరంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ తొలి పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము సమక్షంలో నేవీ తన యుద్ధ తంత్రాలను ప్రదర్శించనున్నారు. నేవీ నిర్వహించనున్న ప్రదర్శనలో ఏపి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా పాల్గొననున్నారు. ఆపరేషన్ డెమో పేరుతో నిర్వహిస్తున్న నేవీ ≫2

## విదేశీ నిధుల దారి మళ్లింపు?
### విజయవాడలోని అక్కినేని మహిళా ఆసుపత్రిలో ఇడి సోదాలు
### హాస్పిటల్ చైర్‌పర్సన్ డాక్టర్ మణిని అదుపులోకి తీసుకున్న అధికారులు

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో అక్కినే ఉమెన్స్ ఆస్పత్రిలో శుక్రవారం ఈడి సోదాలు చేసింది. విదేశీ నిధులు అక్రమంగా దారి మళ్ళింపు చేసారనే ఆరోపణలపై ఈడి ఈ సోదాలు చేసినట్లు సమాచారం. అమెరికా వైద్యురాలిగా ఉంటూ విజయవాడల అక్కినేని మణి విజయవాడలో తన ఇంటి పేరిట ఉమెన్స్ ఆస్పత్రిని స్థాపించారు. శిశు వైద్యం, స్త్రీ ప్రసూతి, ఇతర మహిళా సంబంధిత వ్యాధులకు చికిత్స అందించే అంశంలో విజయవాడలో గుర్తింపులో ఉన్న ఆస్పత్రుల్లో ఒకటి. ఈ ఆస్పత్రికి డాక్టర్ మణి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. మంగళగిరికి సమీపంలో ఉన్న ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రిలో గతంలో ఆమె డైరెక్టర్‌గాను వ్యవహరించారు. అయితే డాక్టర్ మణి విదేశీ నిధులను తన ఆస్పత్రి ద్వారా మళ్ళించినట్లు పలు అభియోగాలు వెల్లువెత్తాయి. కోవిడ్ సమయంలో చికిత్స తీసుకున్న 1500 మంది రోగుల వివరాలను రికార్డులో నమోదు చేయకుండానే. వారి నుంచి భారీ ఫీజు వసూలు చేసినట్లు ఆస్పత్రిపై అభియోగాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన అనామతు వివరాలను ఈడి స్వాధీనం చేసుకుంది. కొంత మంది ఉద్యోగుల సమకారంతో కోవిడ్ రోగులనుంచి వసూలు చేసిన ఫీజులను ప్రైవేటు ఖాతాల్లోకి జమచేసి నట్లు ఆరోపణలున్నాయి.

ఈ క్రమంలో ఆస్పత్రిపై ఈడి అధికా రులు దాడి చేసారు. అభియోగాలకు బలం చేకూర్చే పలు రికార్డులను, డిస్కులను ఈడి అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. దాడుల సమయంలో అధికారులు ఆస్పత్రి సిబ్బంది నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆస్పత్రి కార్యాలయంలోకి, చైర్మన్ గదిలోకి ఎవ్వరిని అనుమతించలేదు. ఇదే సందర్భంలో ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రితోను సంబంధాలపై ఈడి అధికారులు ఆరా తీసారు. చైర్మన్ మణిని అదుపులోకి తీసుకుని రహస్య ప్రదేశంలో విచారిస్తున్నట్లు సమాచారం. ఆమెతో పాటు ఇదే ప్రదేశంలో ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రి మాజీ డైరెక్టర్లు నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్, ఉప్పాల శ్రీనివాసరావు, నళిని మోహన్‌లను ఈడీ అధికారులు విచారిస్తున్నారని సమాచారం!



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం వైఎస్ జగన్

## జాతీయస్థాయి పర్యాటక కేంద్రంగా చిత్రావతి రిజర్వాయర్
### పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు
### రూ.5.60కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు 2, ప్రభాతవార్త :** పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం పార్నపల్లె వద్ద ఉన్న చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు(సీబీఆర్)ను ఉన్నత ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులను కల్పించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు (సీబీఆర్) చేరుకుని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అక్కడున్న ప్రజలు, నాయకులకు సీఎం అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రూ.4.10కోట్ల పాడా నిధులతో అధునాతనంగా సీబీఆర్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా దేశంలోనే ఉన్నత ప్రమాణాలతో వైఎస్ ఆర్‌లేక్‌వ్యూరెస్టారెంట్, పార్కుతోపాటు రూ.1.50 కోట్ల పాడా నిధులతో నాలుగుసీట్ల స్పీడ్ బోటు, 18సీట్ల ఫ్లోటింగ్ జెట్టి పర్యాటక బోటింగ్ సిస్టమ్ అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అలాగే లేక్‌వ్యూ పార్కులోఏర్పాటు చేసిన దివం ≫2



ప్రత్తిపాడు జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో కాలిపోతున్న వాహనం

## రొయ్యల కంటైనర్‌ను ఢీకొన్న ఇసుకలారీ
### ప్రత్తిపాడు జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం
### నలుగురు సజీవ దహనం

**ప్రత్తిపాడు,డిసెంబరు 2, ప్రభాతవార్త:** ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం జాతీయ రహదారిపై గురువారం అర్థరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కడియం నుండి ఇసుకలోడుతో తుని వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి డివైడర్‌ను దాటి రాజమహేంద్రవరంవైపు రొయ్యల లోడుతో వెళ్తున్న కంటైనర్‌ను ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా వాహనాల క్యాబిన్‌లలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు సజీవ దహనం అయ్యారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కంటైనర్ డ్రైవర్ వినోద్‌కుమార్, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం యనమదుర్రుకు చెందిన సూపర్‌వైజర్ కాళి పెద్దిరాజు, కృష్ణా జిల్లా కోడూరు మండలం మెరకగుంటపాలెంకు చెందిన లారీ డ్రైవర్ జన్ను శ్రీను, ఇసుకలారీలో ఉన్న గుర్తు తెలియని మరో వ్యక్తి కాలిబూడిదయ్యారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తర ≫2

## కానిస్టేబుల్ ఆత్మహత్య



రామకృష్ణ (ఫైల్)

**నంద్యాల క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రామకృష్ణ (35)అనే పోలీస్ అదే పోలీసు ≫2



## చరమాంకానికి జాబిల్లి యాత్ర!
### 11న సముద్రంలోకి జారనున్న ఓరియన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** నాసా ప్రయోగించిన ఆర్టెమిస్-1లోని ఒరియన్ స్పేస్ క్రాఫ్ట్ భూమిపైకి తిరుగు ప్రయాణానికి సిద్ధమైంది. దీనిని ఆర్టెమిస్-1 ప్రాజెక్టులో భాగంగా నవంబరు 16న ప్రయోగించారు. నవంబరు 25న చంద్రుడి వైపు సుదూర ప్రాంతానికి ఇది చేరుకొంది. తాజాగా తిరుగు ప్రయాణం మొదలుపెట్టిన ఒరియన్ డిసెంబర్ 11వ తేదీన భూమిపై సముద్రంలోపడుతుంది. ఈ ప్రయోగంలో ముఖ్యంగా ఒరియన్ ఉష్ణ కవచాల మన్నికను పరీక్షించనున్నారు. ఇది గంటకు దాదాపు 39,400 కిలోమీటర్ల వేగంతో భూ వాతావరణంలోకి ప్రవేశించనుంది. స్పేస్ స్టేషన్ నుంచి వ్యోమగాములు భూమిపైకి వచ్చే వేగం కన్నా ఇది చాలా అధికం. ఇది భూమి పైకి తిరుగు ప్రయాణం మొదలుపెట్టే ముందు 10 చిన్న ఉపగ్రహాలను విడుదల చేయనుంది. ఇవి చంద్రుడి దక్షిణ ధ్రువంపై మంచును గుర్తించడం వంటి పనులు చేయనున్నాయి. భవిష్యత్తులో జరిగే ఆర్టెమిస్ ప్రాజెక్టుల్లో మనుషులు అక్కడే ల్యాండ్ అవ్వనున్నారు. ఈ ప్రయోగం ≫2



## సున్నపురాయి గనిలో ఘోర ప్రమాదం ఏడుగురు దుర్మరణం
### శిథిలాలకింద మరికొందరు

**రాయ్‌పూర్,డిసెంబరు 2:** చత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదంజరిగింది. బస్తర్‌జిల్లాలోని ఓ గని కుప్పకూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. గని ఒక్కసారిగా కూలిపోవడంతో అందులోనుంచి సున్నపురాయిని వెలికితీస్తున్న ఏడుగురు కూలీలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. దాంతో ఊపిరి ఆడక చనిపోయారు. అయితే చనిపోయిన వారిలో ఆరుగురు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈఘటన నాగర్నార్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని మల్గావ్‌గ్రామంలో జరిగింది. వెంటనే పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అక్కడే ఏడుగురు మాత్రమే మట్టిన తవ్వుతున్నారు. వారంతా చనిపోయా ≫2



## జగన్ బటన్ నొక్కితే తాడేపల్లి ప్యాలెస్‌లోకి మద్యం, ఇసుక ఆదాయం
### తాడేపల్లిగూడెం బహిరంగ సభలో చంద్రబాబు

**తాడేపల్లిగూడెం,డిసెంబరు 2,ప్రభాతవార్త:** జగన్ బటన్ నొక్కగానే మద్యం, ఇసుక ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌లోకి వెళుతుందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఎన్టీఆర్ చౌక్‌లో శుక్రవారం రాత్రి 10.45గంటల వరకు జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. తెలుగుదేశానికి కంచుకోట అయిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచే ఇదేం ఖర్మ..మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టామన్నారు. నేను సినిమా యాక్టర్‌ను కాదు..కొత్త సినిమా రిలీజ్ కాలేదు...అయినా ఇంత జనం వచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి వచ్చానన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజల మీద భరించలేని బాదుడు మోపుతుందన్నారు. కరెంటు, ఆర్టీసీ, చెత్త పన్ను ఇలా అన్నీ బాదుడే.. బాదుడు అన్నారు. సైకో సి.ఎం. ఊరికో సైకోను తయారు చేస్తున్నాడన్నారు. నేను ప్రజల గుండెల్లో ఉన్నాను, నా పోరాటం ప్రజాపోరాటం అని చంద్రబాబు ప్రకటించారు. 2014లో ఈ జిల్లాలో అన్ని సీట్లు గెలిపించారు, రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్లీ చరిత్ర తిరగ రాయాలన్నారు. ఏ తప్పు చేయని చింతమనేని ప్రభాకర్‌పై ఈప్రభుత్వం 29కేసులు పెట్టింద ≫2



## కెసిఆర్ కుమార్తె కవితకు సిబిఐ నోటీసులు
### లిక్కర్‌స్కాంలో వివరణ కోసం ఇచ్చామన్న అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు2:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శుక్రవారం రాత్రి కీలక పరిణామం చోటుచేసుకుంది. టిఆర్‌ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సిబిఐ నోటీసులు జారీ చేసింది. సీఆర్‌పీసీ 160 సెక్షన్ కింద ఆమెకు నోటీసులు ఇచ్చింది. ఈనెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు విచారణ జరుపుతామని పేర్కొంది. హైదరాబాద్‌లో లేదా ఢిల్లీలో ఎక్కడ అందుబాటులో ఉంటారో తెలిపాలని నోటీసుల్లో పేర్కొంది. కేవలం వివరణ కోసమే నోటీసులు ఇచ్చినట్లు సిబిఐ అధికారులు తెలిపారు. నోటీసులపై ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ తనకు నోటీసులు అందాయని ధృవీకరించారు. ఈనెల 6న సిబిఐ విచారణకు హాజరవుతానని, ఆరోజు తన నివాసంలో అందుబాటులో ఉంటానని సిబికి తెలిపినట్లు కవిత వెల్లడించారు. 6వ తేదీన తన ఇంటి వద్దే సిబిఐ అధికారులకు వివరణ ఇస్తానని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఇప్పటికే అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో కవిత పేరును ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి కుమార్తె కావడంతో, ఓపదవీ బాధ్యతల్లో ఉన్నందున విచారణకు హాజరై వాంగూల్మాన్ని ≫2



# భారత్ జట్టుకు ఆదోని శర్వాణి

**ఆదోనిలీగల్, డిసెంబరు 2, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణానికి చెందిన అంజలి శర్వాణి భారత మహిళా క్రికెట్ టీంకు ఎంపికయ్యింది. త్వరలో స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే 20-20 మ్యాచ్‌కు టీంలో చోటు దక్కించుకుంది. మిల్టన్ స్కూల్‌లో విద్యనభ్యసించి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పులికొండ వెంకటేష్ ఆధ్వర్యంలో క్రికెట్ మెళుకువలు నేర్చుకుని అంచెలంచెలుగా ఎదిగి ఇండియా టీంకు ఎంపిక కావడం ఆదోని పట్టణానికే గర్వకారణమని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. తండ్రి రమణారావు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కాగా, తల్లి గృహిణిగా ఉన్నారు. కూతురు ఎదుగుదల నేటి బాలికలకు ఆదర్శనీయమని కొనియాడారు.

**హర్షం వ్యక్తం చేసిన క్రికెట్ అసోసియేషన్:** ఆదోని పట్టణానికి చెందిన అంజలి శర్వాణి జాతీయ క్రికెట్ క్రీడాకారిణిగా ఎంపిక కావడం హర్షణీయమని ఆదోని క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విట్టా రమేష్, ఉపాధ్యక్షులు భూపాల్‌చౌదరి, ముజీబ్ అహ్మద్, మల్లప్ప, సెక్రటరీ పులికొండ రంగస్వామి కొనియాడారు. త్వరలోనే అంజలి శర్వాణికి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజలను, వ్యాపారులను ఇతర ప్రముఖులను భాగస్వామ్యం చేసి కనివిని ఎరుగని రీతిలో జాతీయ క్రీడాకారిణికి అభినందన సభ జరుగుతుందన్నారు. మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

# అద్భుతంగా రిహార్సల్స్

≫ ప్రదర్శనకు వేలాదిమంది ప్రజలు తరలివచ్చారు. నేవీలో పనిచేస్తున్న నేవీ, సివిలియన్ ఉద్యోగులకు పాస్‌లు అందజేయడంతో వారంతా కుటుంబాలతో సహా డెమో వీక్షించేందుకు హాజరయ్యారు. దీనికోసం నేవీ మలివిడత రిహార్సల్స్‌ను శుక్రవారం బీచ్‌లో నిర్వహించింది. సాగరతీరం యుద్ధ క్షేత్రంగా మారింది. ఆహ్లోదలాలికే సముద్రతీరం భీతిల్లిన యుద్ధ బాంబులతో దద్దరిల్లింది. యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, యుద్ధ నౌకలతో బంగాళాఖాతంలో తూర్పు నావికాదళం సందడి చేసింది. హెలికాప్టర్ నుంచి సముద్రంలో చిక్కుక్కున్న వారిని ఎలా రక్షించాలనేది వీక్షకులకు చూపించారు. ముష్కరులు తీరాన్ని చుట్టుముడితే మన రక్షణదళం ఎలా ప్రతిస్పందిస్తుంది అనేది ఎంతో నేర్పరితో ప్రదర్శించారు. సముద్రతీరాన బాంబుల మోత వినిపించడంతో సందర్శకులు గుండెను అరచేతిలో పెట్టుకుని కూర్చున్నారు. త్రివర్ణపతాకంతో ముఖ్యఅతిథిని గౌరవించే సన్నివేశం ఆహుతులను ఆకట్టుకుంది. తూర్పు నౌకాదళం నుంచి సాగరతీరం వరకు పూర్తిగా రక్షణ వ్యవస్థ అప్రమత్తమైంది. రాష్ట్రపతి పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి నేవీతో పాటు రాష్ట్ర పోలీసులు కూడా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించనున్న నేవీ విన్యాసాలకు లక్షల్లో ప్రజలు తిలకించేందుకు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన అన్ని చర్యలను నేవీ, పోలీసు విభాగాలు తీసుకున్నాయి. వీటన్నింటిని వినియోగిస్తూ శుక్రవారం పూర్తిస్థాయి రిహార్సల్స్ ప్రదర్శనను నేవీ పూర్తి చేసింది.

ఈ ప్రదర్శన తిలకించడానికి విశాఖ నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీగా తరలివచ్చారు. రక్షణ వ్యవస్థ శ త్రువులను ఎలా ఎదుర్కో వాలో అనేది తూర్పు నౌకాదళం ప్రదర్శించింది. పారాచూట్‌ల సహాయంతో సైనికులు ఆకాశం నుంచి మైదానంపైకి వచ్చే సన్నివేశాలు ఆహుతులను అబ్బురపరిచాయి. 1971 ఏడాదిలో భారత నావికాదళం పాకిస్తాన్‌పై జరిపిన యుద్ధంలో గెలుపొందిన సంఘటన నేపథ్యంలో నేవీ ఏటా నేవీ డేను ఒక ఉత్సవంలా సాగిస్తోంది.

# ఏడుగురు దుర్మరణం

≫రు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. బాధితులు గనిలో మట్టిని తవ్వుతుండగా ప్రమాదం జరిగిందని కార్మికులు శిథిలాలకింద చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారులు తెలిపారు. సంఘటన ప్రాంతానికి ఎన్‌డిఆర్‌ఎఫ్‌బృందాలు చయేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. స్థానికులు ఈ గనినుంచి సున్నపురాయిని తవ్వితీస్తున్నట్లు తేలింది. ఇది అత్యంత విలువైన ఇసుకరూపంలో ఉన్నది కావడంతో సున్నపురాయి తరహాలో ఉంటుంది. ఈ సున్నపురాయిని గ్రామస్తులు వారి ఇళ్లకు పెయింట్‌వేసుకోవడానికి వినియోగిస్తారు. తరచూ గ్రామస్తులు ఈ గనుల్లో తవ్వుకుని సున్నపురాయిని తీసుకెళుతుంటారు. కొన్నిపర్యాయాలు ఇలాంటి సందర్భాల్లో క్షీణించిన గనుల పైకప్పు కూలి పడు తుంది. శుక్రవారంనాటి ప్రనమాదం కూడా అలాంటిదే. గ్రామస్తులు గనుల్లో ఉన్నారు. సున్నపురాయిని తవ్వుకుంటున్న తరుణంలో హటాత్తుగా గనిపైక ప్పుకూలి పోయింది. మొత్తంఅందరూ ఈ శిథిలాల కింద చిక్కుకు పోయారు. ఇప్పటివరకూ ఏడుగురు చనిపోయినట్లు పోలీసులేతెలిపారు. మరికొందరు ఈ శిథిలాల కిందచిక్కుకుని ఉండవచ్చునిఅంచనా.మృతులసంఖ్య పెరిగే ప్రమాదం ఉంది.

# కానిస్టేబుల్ ఆత్మహత్య

≫ స్టేషన్ లోని పైనున్న విశ్రాంతి గదిలో ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తోటి కానిస్టేబుల్ విశ్రాంతిగదిని చూశారు. ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనను చూసిన పోలీసులు హుటాహుటిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారణ చేశారు. కూతవేటు దూరంలో ఉన్న జిల్లా ఎస్పీకి సమాచారం అందడంతో ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డిలు ఆత్మహత్యకు పాల్పడిన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. మృతుడు రామకృష్ణ సూసైడ్‌నోట్ ఫోన్‌విడియోకాల్‌లో మాట్లాడినట్లు పోలీసుల సమాచారం. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్యాల మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రొయ్యల కంటైనర్‌ను ఢీకొన్ని ఇసుకలారీ

≫ లించారు.పెద్దాపురం డీఎస్పీ సుంకర మురళీమోహన్, సీఐ కిషోర్‌బాబు,ఎస్సై సుధా కర్ శోభన్‌బాబులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.ప్రత్తిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సిబిఐ నోటీసులు

≫ఇచ్చే విషయంలో ఆమెకు సిబిఐ వెసులుబాటు ఇవ్వడం గమనార్హం. ఢిల్లీ మద్యం కేసులో భాగస్వామ్యం,అనుమానం ఉన్న 36 మంది పేర్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అమిత్ అరోరా రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. ఈ కేసుతో సంబంధముందున్న అనుమానంతో ఈడీ అరెస్ట్ చేసింది. కోర్టులో హాజరుపరిచిన సందర్భంగా రిమాండ్ రిపోర్టులో తెలుగు రాష్ట్రాలకు చెందిన కల్వకుంట్ల కవిత,శరత్‌చంద్రారెడ్డి,గోరంట్ల బుచ్చిబాబు, బోయినపల్లి అభిషేక్,సృజన్‌రెడ్డి పేర్లు ఉన్న విషయం తెలిసిందే.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:02/12/22

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:163 | DAY - KUIL SERIES Dr No:163 |
| 1st Prize Rs.100000/- 639265 | 1st Prize Rs.100000/- 835117 |
| 2nd Prize Rs.7000/- 24113 | 2nd Prize Rs.7000/- 14004 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04428 18720 30429 38555 52470 | 29330 30188 34652 38419 42237 |
| 66065 70283 73283 81000 87977 | 47001 47173 49246 52545 88234 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1384 2429 2908 3883 4332 4790 5235 | 0652 2837 4179 4640 5372 6534 8283 |
| 5667 8121 8309 | 9028 9775 9989 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0008 1824 3602 5572 5649 6403 6513 | 0264 0561 0860 1429 1740 3126 3750 |
| 6886 7734 8910 | 4203 5212 5933 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0138 1444 2702 4320 5962 7022 9080 | 0002 0885 2317 4146 6048 6996 8648 |
| 0149 1560 2779 4542 6052 7139 9171 | 0003 1013 2562 4293 6052 7108 8820 |
| 0538 1580 2857 4981 6081 7302 9247 | 0093 1116 2611 4548 6066 7158 8843 |
| 0646 1628 2930 5029 6141 7360 9284 | 0191 1124 2943 4624 6129 7710 9130 |
| 0840 1641 3161 5186 6312 7496 9410 | 0231 1249 3036 4721 6131 7720 9137 |
| 0989 1646 3339 5449 6330 7559 9449 | 0300 1281 3366 4923 6297 7777 9302 |
| 1151 1706 3367 5456 6429 7588 9458 | 0431 1368 3384 5115 6317 7903 9432 |
| 1155 1749 3573 5529 6433 7692 9522 | 0469 1577 3429 5219 6368 7971 9737 |
| 1250 1975 3615 5596 6454 7816 9837 | 0479 1669 3432 5428 6377 8066 9897 |
| 1285 2131 3617 5603 6665 7840 9838 | 0501 1704 3447 5544 6403 8214 9939 |
| 1313 2233 3701 5605 6671 7879 | 0617 1721 3477 5565 6447 8272 |
| 1341 2274 3723 5614 6754 8065 | 0737 1731 3542 5604 6481 8280 |
| 1390 2432 3923 5631 6774 8757 | 0761 1910 3547 5730 6545 8297 |
| 1427 2671 4226 5872 6888 8821 | 0784 1958 3616 5747 6552 8398 |
| 1428 2685 4252 5954 6891 9040 | 0823 2011 3627 6004 6881 8645 |

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:02/12/22

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:163 | DAY - DEER SERIES Dr No:163 |
| 1st Prize Rs.100000/- 212872 | 1st Prize Rs.100000/- 132946 |
| 2nd Prize Rs.7000/- 09605 | 2nd Prize Rs.7000/- 92847 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03578 04876 05110 10815 20440 | 02024 05928 09955 29288 37131 |
| 25038 45102 58341 60283 67006 | 48154 80793 85425 86940 91825 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0090 0154 0341 0452 0759 1231 5365 | 0255 0428 3666 4987 5093 5668 7820 |
| 5533 9869 9924 | 8607 8912 8988 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3281 3455 5917 6776 7297 7491 7749 | 0139 0251 0287 0928 3573 4580 5235 |
| 8206 8894 9181 | 5844 8099 8240 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 1314 2810 4550 6436 7839 9083 | 0020 1641 3337 4696 6009 7737 9471 |
| 0269 1588 2821 4790 6447 7908 9232 | 0084 2105 3438 4825 6242 7886 9510 |
| 0337 1713 2877 5106 6688 7934 9464 | 0388 2186 3607 5165 6272 8053 9511 |
| 0658 1905 2882 5203 6955 8075 9476 | 0527 2370 3693 5245 6429 8097 9576 |
| 0743 1933 3046 5345 7073 8088 9549 | 0544 2411 3992 5381 6603 8184 9692 |
| 0894 1985 3083 5425 7117 8164 9668 | 0573 2426 4099 5600 6741 8196 9706 |
| 0937 2061 3157 5554 7127 8285 9671 | 0836 2488 4142 5628 6758 8470 9730 |
| 0953 2137 3284 5869 7156 8336 9756 | 1022 2538 4173 5677 6998 8480 9821 |
| 0989 2190 3411 5969 7282 8352 9798 | 1054 2609 4287 5723 7316 8680 9828 |
| 1025 2321 3457 6060 7289 8497 9891 | 1097 2622 4421 5743 7474 8729 9872 |
| 1066 2341 3548 6112 7505 8548 | 1109 2790 4443 5765 7506 8800 |
| 1074 2419 3695 6206 7554 8576 | 1111 2804 4559 5838 7509 8963 |
| 1086 2610 3714 6218 7575 8680 | 1334 3147 4573 5881 7611 9070 |
| 1137 2660 3986 6318 7630 8924 | 1506 3166 4638 5918 7708 9248 |
| 1274 2717 4248 6399 7722 8972 | 1591 3228 4666 5948 7726 9439 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:02/12/22

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:163 | DAY - VAIRAM SERIES Dr No:22 |
| 1st Prize Rs.100000/- 564683 | 1st Prize Rs.50000/- 657941 |
| 2nd Prize Rs.7000/- 17077 | 2nd Prize Rs.7000/- 67953 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05931 12733 14560 34367 49806 | 02425 05292 10335 43849 49169 |
| 55782 57077 84045 84889 97785 | 66814 77425 93812 94953 98572 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0030 0330 3784 5067 5257 5821 5827 | 1230 1570 2124 3644 5515 5538 5726 |
| 6497 7240 9468 | 7310 7374 9821 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1806 2351 3038 3722 5947 6133 6419 | 0368 1544 2557 5036 5788 6611 7533 |
| 6772 9045 9499 | 7668 8703 8764 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1807 3338 5066 6205 7573 8805 | 0085 1950 3353 4324 5696 7061 9121 |
| 0145 1900 3386 5164 6261 7589 8874 | 0203 1964 3476 4483 5768 7270 9183 |
| 0146 1911 3443 5216 6303 7706 8932 | 0209 2016 3505 4665 5784 7314 9353 |
| 0169 2034 3690 5299 6444 7827 8990 | 0357 2183 3796 4679 5863 7565 9672 |
| 0187 2092 3778 5361 6457 7902 9271 | 0546 2272 3819 4826 5974 7676 9813 |
| 0418 2098 3805 5384 6647 8048 9287 | 0590 2326 3889 4844 6058 7701 9845 |
| 0481 2175 3857 5426 6712 8068 9333 | 0653 2378 3982 4856 6074 7710 9866 |
| 0551 2191 3991 5531 6729 8090 9607 | 0698 2590 3999 4865 6154 7718 9904 |
| 0653 2199 4588 5681 6743 8132 9747 | 0765 2797 4001 4937 6204 7965 9962 |
| 0909 2211 4707 5703 6798 8366 9922 | 0808 2946 4023 5031 6295 7997 9997 |
| 1352 2476 4802 5800 6828 8444 | 1072 2952 4035 5147 6542 8466 |
| 1397 2760 4820 6052 6896 8462 | 1407 3120 4057 5587 6731 8487 |
| 1471 2859 4944 6095 7132 8492 | 1526 3189 4259 5600 6794 8605 |
| 1678 3021 4970 6124 7171 8665 | 1780 3224 4276 5615 6857 8630 |
| 1739 3049 5037 6190 7380 8730 | 1854 3250 4302 5635 6885 8790 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:02/12/22

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:163 | DAY - MANI SERIES Dr No:22 |
| 1st Prize Rs.50000/- 177305 | 1st Prize Rs.50000/- 492246 |
| 2nd Prize Rs.7000/- 57572 | 2nd Prize Rs.7000/- 30558 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02062 05053 13802 31250 34409 | 15609 31898 52479 52590 56288 |
| 48004 52900 68285 84781 88243 | 56606 59071 83374 89802 95062 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0102 0326 1447 3233 3440 7332 7449 | 2484 3234 3862 5383 5603 7315 7778 |
| 8877 9742 9966 | 8326 8922 9753 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0144 2789 3563 4512 5279 6528 6710 | 2575 3024 4743 5708 6022 6615 8311 |
| 6933 9613 9772 | 8818 9220 9631 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1667 2864 4787 5779 7444 9190 | 0105 1426 3498 5513 6286 7405 9121 |
| 0077 1684 3051 4830 6017 7542 9238 | 0151 1504 3501 5556 6307 7423 9146 |
| 0089 1862 3054 4845 6057 7668 9304 | 0304 1532 3633 5666 6403 7427 9150 |
| 0145 1905 3105 5032 6102 7707 9312 | 0350 1693 3754 5718 6405 7463 9352 |
| 0370 1936 3218 5151 6267 7967 9461 | 0502 1877 3966 5745 6448 7550 9417 |
| 0524 2032 3228 5184 6292 8151 9571 | 0713 2129 3994 5774 6464 7822 9581 |
| 0545 2153 3288 5278 6304 8208 9622 | 0748 2373 4015 5813 6531 7997 9603 |
| 0703 2173 3295 5355 6319 8267 9787 | 0799 2599 4052 5817 6541 8181 9648 |
| 0736 2294 3374 5445 6338 8292 9817 | 0902 2662 4114 5832 6692 8369 9749 |
| 0799 2371 3492 5516 6413 8431 9980 | 0945 2716 4123 5892 7109 8380 9870 |
| 0957 2423 3521 5562 6461 8452 | 1013 2757 4147 6036 7185 8410 |
| 1090 2463 3584 5578 6512 8569 | 1072 2848 4190 6038 7252 8478 |
| 1270 2485 3702 5581 6685 8671 | 1146 3229 4422 6168 7271 8624 |
| 1376 2490 4441 5697 6877 9046 | 1273 3367 4640 6197 7279 8686 |
| 1464 2510 4590 5701 7007 9175 | 1356 3381 4909 6220 7389 8891 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:02/12/22

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:163 | DAY - VISHNU SERIES Dr No:163 |
| 1st Prize Rs.50000/- 946715 | 1st Prize Rs.50000/- 783428 |
| 2nd Prize Rs.7000/- 57276 | 2nd Prize Rs.7000/- 75179 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02447 07922 15116 30954 38141 | 05956 31620 35092 44154 69102 |
| 65103 67192 74055 89062 95646 | 69521 70743 85560 92989 99923 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1086 1110 2262 2609 3368 3410 3824 | 1244 3789 4234 4462 4628 4752 5939 |
| 6815 6874 8538 | 8494 8867 9398 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0312 0821 0824 2876 3175 5893 6731 | 0804 2325 2642 2790 4688 4969 4995 |
| 9046 9352 9587 | 6118 7010 8498 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0051 2198 3122 4709 5845 7243 8878 | 0019 1901 3245 4851 5777 7544 8967 |
| 0190 2225 3177 4752 5907 7449 8955 | 0181 1990 3448 4913 5792 7758 9202 |
| 0336 2229 3438 4777 5983 7483 8985 | 0258 2061 3545 4915 6041 7810 9242 |
| 0467 2256 3450 4991 6196 7743 9016 | 0283 2067 3603 5183 6149 7894 9283 |
| 0505 2401 3526 5002 6281 8016 9023 | 0285 2111 3695 5198 6282 7898 9371 |
| 0572 2424 3811 5056 6282 8214 9226 | 0574 2159 3872 5199 6517 7904 9599 |
| 0921 2456 3830 5130 6394 8295 9308 | 0699 2428 3929 5240 6563 8029 9680 |
| 1090 2655 3898 5213 6434 8418 9328 | 0839 2448 4072 5256 6945 8078 9747 |
| 1470 2671 3933 5216 6541 8494 9616 | 1080 2629 4102 5399 6999 8396 9836 |
| 1560 2685 3996 5263 6577 8506 9926 | 1252 2739 4144 5450 7032 8398 9864 |
| 1604 2750 4021 5310 6597 8537 | 1440 2841 4159 5497 7101 8645 |
| 1671 2827 4098 5399 6997 8547 | 1468 2968 4170 5527 7142 8693 |
| 1783 2840 4143 5649 7047 8586 | 1520 3081 4448 5544 7230 8745 |
| 2055 2849 4275 5747 7103 8634 | 1528 3093 4545 5643 7247 8800 |
| 2069 3042 4318 5782 7174 8830 | 1575 3199 4702 5720 7516 8957 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:02/12/22

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:163 | DAY - LION SERIES Dr No:22 |
| 1st Prize Rs.50000/- 527824 | 1st Prize Rs.50000/- 672994 |
| 2nd Prize Rs.7000/- 95839 | 2nd Prize Rs.7000/- 48210 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16373 27635 38208 38708 49943 | 15577 26147 37432 48968 61292 |
| 51535 62405 73236 84410 95430 | 61687 72726 83319 94249 94685 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0788 2489 3819 3934 4047 4428 7881 | 0681 1416 1641 1937 3735 3916 5634 |
| 7949 8309 9421 | 7048 7807 8159 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0343 1071 1831 1983 3022 5236 7532 | 1576 2078 3635 3986 5129 6148 8374 |
| 8059 8087 9888 | 8946 9119 9776 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0192 2009 4460 5627 6733 7500 9293 | 0078 0998 3030 3931 5792 7219 8979 |
| 0259 2072 4564 5653 6853 7857 9465 | 0147 1067 3033 3948 5796 7254 9048 |
| 0277 2499 4607 5683 6891 7860 9497 | 0271 1092 3072 4262 5940 7638 9309 |
| 0296 2555 4675 5755 6982 7866 9587 | 0397 1204 3084 4478 5981 7652 9327 |
| 0567 3028 4682 5784 7047 7997 9652 | 0420 1366 3211 4596 6124 7693 9331 |
| 0652 3182 4858 5916 7122 8034 9659 | 0470 1481 3390 4782 6194 7989 9360 |
| 0696 3263 4969 5948 7175 8250 9727 | 0512 1573 3400 4828 6226 8002 9565 |
| 0934 3390 4986 6090 7211 8530 9746 | 0522 1903 3401 4830 6244 8031 9595 |
| 1117 4006 5005 6156 7225 8562 9775 | 0570 1989 3433 4896 6337 8183 9617 |
| 1258 4013 5032 6334 7226 8643 9994 | 0651 2144 3537 5043 6557 8253 9724 |
| 1288 4092 5294 6407 7236 8647 | 0665 2230 3595 5212 6698 8261 |
| 1309 4188 5372 6481 7325 8738 | 0766 2747 3742 5261 6758 8613 |
| 1320 4227 5418 6522 7404 8911 | 0783 2779 3809 5316 6804 8658 |
| 1341 4245 5496 6523 7427 8987 | 0884 2892 3818 5374 6818 8738 |
| 1471 4444 5502 6553 7476 9286 | 0908 2995 3907 5539 7151 8957 |

# ముంచుకొస్తున్న 'ముందస్తు'!

≫ రాజకీయాలకు, ముందస్తు ఎన్నికల ద్వారా బ్రేక్ వేయాలనేది జగన్ వ్యూహంగా తెలుస్తోంది. జనసేనతో టీడీపీ కలిస్తే.. బీజేపీ దూరంగా ఉంటుందని, భావిస్తున్న జగన్ ప్రనభుత్వ వ్యతిరేకత చీలి విజయం దక్కుతుందని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ పర్యాయం టీడీపీ గెలుపును అడ్డుకుంటే భవిష్యత్‌లో తిరుగుండదనేది జగన్ ఆలోచనగా భావిస్తున్నారు. అందుకే విధేయులైన అధికారుల్ని కీలకమైన పోస్టుల్లో నియమిస్తున్నారు. పోలింగ్ రోజున అధికార యంత్రాంగం కలిసి వచ్చేలా సన్నాహాలు చేసుకుంటున్నారు. విమర్శలు వస్తున్నా ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారనే విమర్శలు వచ్చినా డిఎస్పీ పోస్టింగ్‌లు ఇచ్చిన తీరే దీనికి నిదర్శనం అంటున్నారు.

## వచ్చే ఏప్రిల్, మేలో ఎన్నికలు?

షెడ్యూల్ కంటే ముందుగానే ఎన్నికలకు ముఖ్యమంత్రి జగన్ గంట కొట్టేస్తారని అంచనా.. బహుశా వచ్చే ఏడాది ఏప్రిల్.. మే సమయంలో ఉండవచ్చుని కొన్ని వర్గాల విశ్లేషణ. ముందస్తు ఎన్నికల సన్నాహంలో భాగంగానే ఈ మధ్య జగన్మోహన్‌రెడ్డి పథకాల వేగం పెంచారు. ఉచితాలు కూడా ఊపందుకున్నాయి.

మరో వైపు మూడు రాజధానుల మూడు ముక్కలాట జోరు కూడా పెరిగింది. అధికార పార్టీ ఈ సన్నద్ధతలో భాగంగా తన వ్యూహాలు పటిష్టం చేసుకోవడంతో పాటు ప్రతిపక్షాల జోరు పెరగకుండా పగ్గాలువేసే పనిలో కూడా గట్టిగా నిమగ్నం అయింది. ఒక పక్క తెలుగుదేశం నుంచి నాయకులను ఆకర్షించే వ్యూహాలు అమలు చేస్తూనే, మరో పక్క పవన్ కళ్యాణ్ దూకుడుకు కళ్లెం వేయడంపై ఎక్కువ దృష్టి పెడుతోంది అధికార పార్టీ. ప్రస్తుత పరిణా మాలు దీన్నే నిర్ధారిస్తున్నాయి. మరి జగన్ ఆలో చనలు ఎలా ఉన్నాయో.. అసెంబ్లీ రద్దు చేసే వరకూ తెలియదు. ఎందుకంటే ఈ ముం దస్తు వ్యూహం ఎంత సీక్రెట్‌గా ఉంచుకుంటే అంత ప్రయోజనమని అధినేతకు తెలుసు.



చిత్రావతి రిజర్వాయరు అందాలను చూస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

# చిత్రావతి రిజర్వాయర్

≫ గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్ర హాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్‌లో పర్యాటకుల కోసం అధునాతనంగా నిర్మించిన అతిథి గృహాలను ప్రారంభించారు. అతిథి గృహాల నుండి లేక్‌వ్యూ పాయింట్ నుండి రిజర్వాయరులో ఉన్న జలకళను చుట్టూ ఉన్న ఆహ్లాదకరమైన పచ్చదనాన్ని తిలకించి కొద్దిసేపు ప్రకృతి అందాలను ఆస్వాదించారు. అనంతరం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాంటూన్ బోటులో కూర్చుని రిజర్వాయరు నందు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఇతర నాయకులతో కలిసి లాహిరి లాహిరి లాహిరిలో.. అంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బోటులో షికారు చేశారు. బోటు నడిపే వారితో సీఎం మాటామంతి కలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంత ప్రజలకు మా కుటుంబం ఎంతో రుణపడి ఉందని, గత 40 ఏళ్లుగా కష్టసుఖాల్లో మా వెంట ఉండి మేము న్నామని మమ్మల్ని ముందుకు నడిపించారని, ఈ ప్రాంత వాసులకు ఎంత చేసినా తక్కువేనన్నారు. పులివెందుల నియోజకవర్గ ప్రజలకు అతి దగ్గరలోనే అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి తెచ్చి వారు ఆనందంగా గడిపేందుకు చిత్రావతి రిజర్వాయరు వద్ద ఉన్నత ప్రమాణాలతో కూడిన పర్యాటక కేంద్రం అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ ప్రాంతం ఎంతో అనువైనదని, ఇక్కడ అన్నిరకాల వనరులు సమృద్ధిగా ఉన్నాయని, జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

**ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించిన ముఖ్యమంత్రి :** వైఎస్ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్‌లో జిల్లా నీటిపారుదల శాఖ వారు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిలకించారు. ఈ ఫోటో సెషన్‌లో జిల్లాలోని మేజర్ రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, వాటి సామర్థ్యంకు సంబంధించి పూర్తి వివరాలను ఆ శాఖ అధికారులు కూలంకుషంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సీఎం ఓఎస్డీలు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా ఎస్పీ అన్బురాజన్, జాయింట్ కలెక్టరు సాయికాంత్ వర్మ, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాబిల్లి యాత్ర

≫ విజయవంతమైతే 2024లో ఆర్టెమిస్-2 యాత్రను నాసా నిర్వహిస్తుంది. అందులో నలుగురు వ్యోమగాములు ఉంటారు. అయితే వారు చంద్రుడిపై దిగరు. జాబిలి ఉపరితలానికి 9వేల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో చంద్రుడిని చుట్టి వస్తారు. ఆ యాత్ర విజయవంతమైతే విశ్వంలో మనిషి ప్రయాణించిన అత్యంత ఎక్కువ దూరం అదే కానుంది. 2025లో ఆర్టెమిస్-3 జరుగుతుంది. ఆ యాత్రలో ఒక మహిళ సహా నలుగురు వ్యోమగాములు చంద్రుడి దక్షిణ ధ్రువంపై కాలుమోపుతారు. ఇందుకోసం ఒరాయన్, స్పేస్‌ఎక్స్‌కు అనుసంధానమవుతుంది. అప్పుడు ఒరాయన్‌లోని వ్యోమగాములు ఆ వ్యోమనౌకలోకి ప్రవేశిస్తారు. భూ కక్ష్యలోని డిపో నుంచి స్టార్‌షిప్‌నకు ఇంధనం అందుతుంది. తర్వాతి దశలో గేట్‌వే పేరుతో చంద్రుడి కక్ష్యలో ఒక మజిలీ కేంద్రాన్ని నాసా ఏర్పాటు చేస్తుంది.

## వారం - వర్జ్యం

**3-12-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి జ్యేష్ఠ
దశమి ఉ.08-04; ఉత్తరాభాద్ర ఉ.08-43
వర్జ్యం రా.08-31 ల 10-05
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# మంత్రి అమర్‌నాథ్‌కు అరుదైన గౌరవం
## మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదా
## రాష్ట్రపతి పర్యటన బాధ్యతలు అప్పగింత

**విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబరు 2, ప్రభాతవార్త:** పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు అరుదైన గౌరవం లభించింది. ఈనెల 4వ తేదీన భారత రాష్ట్రపతి ముర్ము విశాఖ నగరానికి రానున్నారు. నాలుగో తేదీన విశాఖలో జరగనున్న నేవీ డేకి ఆమె ముఖ్యఅతిధిగా హాజరవుతున్న సంగతి తెలిసిందే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ నగరానికి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్ళేంతవరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఆమె వెంట ఉంటారు. సాధారణంగా రాష్ట్రపతికి గవర్నర్, ముఖ్యమంత్రి విమానాశ్రయంలో స్వాగతం పలకాల్సి ఉంటుంది. రాష్ట్రపతి ఢిల్లీ నుంచి నేరుగా విజయవాడ వస్తారు. అక్కడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. దీంతో విశాఖలో జరిగే రాష్ట్రపతి కార్యక్రమాలను పర్యవేక్షించే బాధ్యతలను రాష్ట్రపరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. విశాఖ విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికే దగ్గరనుంచి విశాఖ నుంచి రాష్ట్రపతి తిరిగి వెళ్లేంతవరకు ముఖ్యమంత్రి స్దానంలో ప్రభుత్వ ప్రతినిధిగా అమర్నాధ్ వ్యవహరించనున్నారు. నేవీ డేలో కూడా రాష్ట్రపతితో పాటు మంత్రి అమర్నాధ్ దంపతులు పాల్గొంటారు.

# తాడేపల్లి ప్యాలెస్‌లోకి మద్యం, ఇసుక ఆదాయం

≫ న్నారు. అచ్చెన్నాయుడు, చివరకు 72 ఏళ్ల అయ్యన్నపాత్రుడి పై రేప్ కేసు పెట్టారని, ఇది ఈ ప్రభుత్వంలో వేధింపులని వివరించారు. బాబాయ్ ను చంపినవాడు మనకు ముఖ్యమంత్రి కావాలా అని ప్రజలను ప్రశ్నించారు. నీ బాబాయ్ ను చంపింది ఎవరో ఇప్పటికైనా చెప్పు, లేకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని జగన్‌కు చంద్రబాబు సూచించారు. సైకో పాలన వద్దు...సైకిల్ పాలన కావాలి...అంటూ చంద్రబాబు నినాదం ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు తన మానస పుత్రిక అని పేర్కొన్నారు. ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తాను అధికారంలోకి రాగానే ఆక్వా సాగుకు యూనిట్ రూపాయిన్నరకే విద్యుత్ ఇస్తానని ప్రకటించారు. జగన్ బటన్ నొక్కితే జనం ఖాతాల్లోకి డబ్బులు రావడం కాదు...జగన్ సాయంత్రం కాగానే బటన్ నొక్కుతాడు,..తాడేపల్లి ప్యాలెస్ గేట్లు తెరుచుకుని లారీల కొలదీ డబ్బు మద్యం ఆదాయం తాడేపల్లి ప్యాలెస్ లోకి వెళుతుందన్నారు. ఇసుక ఆదాయం కూడా అక్కడికే వెళుతుందన్నారు. జగన్ కొత్త పథకం రోడ్ల మీద ఉయ్యాల బాట అంటూ రోడ్ల దుస్థితి గురించి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ముద్దులకు మోసపోయారు..ఒక్క ఛాన్స్ అనగానే ఐస్ అయిపోయారు....అంటూ ప్రజలకు వివరించారు. సి.పి.ఎస్. రద్దుపై సమాధానం చెప్పు, లేకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చెయ్యి అంటూ డిమాండ్ చేశారు. నూటికి వెయ్యి శాతం రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనంటూ ధీమా వ్యక్తం చేశారు. సమరానికి సిద్ధం కావాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇక తాడేపల్లిగూడెంలో ఎవరైనా లే అవుట్ వేస్తే ఎకరానికి పది లక్షలు, ఎవరైనా బిల్డింగ్ కట్టుకుంటే డబ్బులు ఇవ్వాలి, బార్ లైసెన్సుకు 15 నుంచి 20 లక్షలు...ఇలా అన్ని పనులకు రేటు కట్టి డబ్బులు వసూలు చేస్తున్న చిలక్కొట్టు సత్యనారాయణ అంటూ ధ్వజమెత్తారు. చిల్లర కొట్టు..చిలక కొట్టు....అంటూ విమర్శించారు. ఇంకా ఎక్కువగా మాట్లాడితే నా మీద రాళ్లు వేయిస్తాడేమో..అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. చంద్రబాబు ప్రసంగం కొనసాగుతుండగా అంబులెన్స్ రావడంతో దానికి దారి ఇవ్వాలంటూ ఆయన జనాన్ని కోరి అంబులెన్స్‌కు దారి చూపించారు. ఇదిలా ఉండగా చంద్రబాబు ప్రసంగిస్తున్న ప్రదేశానికి కూత వేటు దూరంలో పాత ప్రభుత్వాసుపత్రి సందులో వైకాపా కార్యకర్తలు భారీగా మోహరించి నల్ల బెలూన్లు గాలిలోకి వదిలారు. చంద్రబాబు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు ఉరుకులు, పరుగులు తీసారు. ఒకవైపు చంద్రబాబు ప్రసంగం...మరోవైపు వైకాపా నిరసనలతో కాస్త ఉద్రిక్తత ఏర్పడినప్పటికీ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు సఫలీకృతమయింది. చంద్రబాబుకు ముందు తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ ఇక్కడ అవినీతి తిమింగలం ఉంది, దానిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, రామరాజు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.



శుక్రవారం కోహిమాలోని రాజ్‌భవన్‌లో నాగాలాండ్ మంత్రులతో మాట్లాడుతున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య, ఆహార సలహాలు తూచా తప్పకుండా పాటించండి. గృహ యోగం.

**వృషభం:** ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి, సంయమనం పాటించండి.

**మిథునం:** విద్యార్థులకు శుభ యోగం. నూతన వ్యక్తులతో పరిచయం.

**కర్కాటకం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** సాహిత్య సభలు, సమావేశాలకు హాజరవుతారు. గృహ రుణాలు తీరుస్తారు.

**కన్య:** బ్యాంకు రుణాలు మంజూరు. ఆరోగ్య సమస్యలుంటాయి. చర్చలు విఫలం.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**ధనుస్సు:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**కుంభం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు.వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యం. చిరు వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
64.87 కోట్లు
మరణాలు-66.42 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 275
మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 11
మృతులు -0

# మీరందించిన సహకారం మరువలేనిది

**ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**

**పారదర్శకతతో పరిపాలనను అందిస్తున్నాం**

**మండల నాయకులతో సీఎం జగన్**



లింగాల మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్

**పులివెందుల, డిసెంబరు 2, ప్రభాతవార్త :** నాన్న చనిపోయాక పులివెందుల నియోజకవర్గంలోని ప్రజలు ముఖ్యంగా లింగాల మండల ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రెండురోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం లింగాల మండలంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు వద్ద పర్యటించిన అనంతరం ఆయన లింగాల మండల వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సొంత నియోజకవర్గంలోని ప్రజలు కలవడం ఎన్నటికీ ఆనందాన్ని ఇస్తుందన్నారు. మీరిచ్చిన సహకారంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా మనోధైర్యంతో ఈ రోజు నిలిచి ఉన్నానని తెలిపారు. పులివెందుల ప్రాంత అభివృద్ధికి ఎప్పటికీ వెనకాడనని అన్నారు. పాదా అభివృద్ధి పనుల పురోగతి గురించి జిల్లా కలెక్టరు, ముఖ్యమంత్రికి వివరించారు. లింగాల మండలంలో జరుగుతున్న మొత్తం అభివృద్ధి పనుల పురోగతి గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి వివరించారు. అనంతరం పలు అభివృద్ధి అంశాలపై పలువురు నాయకులు సలహాలు, సూచనలు అందించారు. అలాగే పలు అభివృద్ధి పనులపై వినతిపత్రాలను కూడా సీఎంకు అందజేశారు. అనంతరం వారిని ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక పాలసీ, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అన్ని వర్గాల ప్రజలు సమ్మతి, సహకారం అవసరం అన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్తి కరంగా అందించడం జరుగుతోందన్నారు. వ్యవస్థ సక్రమంగా జరగాలంటే వివక్షతకు తావివ్వకూడదన్నారు. పరిపాలనను పారదర్శకంగా సాగిస్తున్నదే ప్రజా వ్యవస్థ పటిష్ఠంగా సాగుతుందన్నారు. అవినీతికి, పక్షపాతానికి తావు లేకుండా కుల, మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా అలుపెరగకుండా అత్యంత పారదర్శకతతో పార్టీ అభివృద్ధికి శ్రమిస్తున్న నాయకులకు, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమృత, బాబురెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కైలాససదన్‌కు రూ.16లక్షలు విరాళాన్ని అందిస్తున్న దాతలు

## కైలాససదన్ అతిథిగృహానికి రూ.16లక్షలు విరాళం

**శ్రీకాళహస్తి, డిసెంబరు 2 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి పలువురు దాతలు విరాళాన్ని అందిస్తున్నారు. ఉచిత నిత్యాన్నదానం తోపాటు, గోసంరక్షణకోసం, మరోవైపు దేవస్థానం నిర్మించిన అతిథిగృహాలకు తమ వంతు విరాళాన్ని అందిస్తున్నారు. కాగా భక్తులకు ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో నిర్మించిన కైలాససదన్ అతిథిగృహం నందు దాతలు భాగస్వామ్యం అయ్యేలా దేవస్థానం విరాళాల స్వీకరణ జరుగుతోంది. శ్రీకాళహస్తి వాస్తవ్యులైన రామమూర్తిస్వామి గతంలో స్వామిఅమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన సందర్భంలో ఆలయంలోని పలు సేవా కార్యక్రమాలు మరియు భక్తుల అందజేయు విరాళాలు గురించి తెలిపారు. వెంటనే వారు కైలాససదన్‌ను పరిశీలించి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ సమక్షంలో మొదటి బ్లాక్ గదిలోని రూం నంబర్ 5,6 రెండు సింగిల్ రూం గదులకు ఒక్కొక్క గదికి రూ.8లక్షల చొప్పున రెండు గదులకు రూ.16లక్షల విరాళాన్ని అందించారు. ఈసందర్భంగా ఆలయ ఛైర్మన్ దాతలకు స్వామిఅమ్మవార్ల ప్రత్యేకదర్శనంతో పాటు పూజలు నిర్వహించుకునేలా ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆలయ ధర్మకర్త అంజూరుతారకశ్రీనివాసులు మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన కైలాససదన్‌లోని రెండు బ్లాక్స్‌లోని 125గదుల్లో 101 సింగిల్‌రూమ్స్, 24సూట్‌రూంలు ఉన్నాయని, సూట్‌రూంకు రూ.15లక్షలు, సింగిల్‌రూంకు రూ.8 లక్షలు చొప్పున దాతలు విరాళం చెల్లించి స్వామి అమ్మవార్ల సేవలో భాగస్వామ్యం అయ్యే విధంగా దేవస్థానం అవకాశం కల్పించిందన్నారు. విరాళాలు అందించిన దాతలకు ఏడాదికి 45రోజులు వరకు ఉచితంగా బస వసతి కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం దాతలను దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఏసి మల్లికార్జునరావు, విజయలక్ష్మి, చెంచురామయ్య, నరసింహగుప్త, చంద్రశేఖర్‌రాజు, ప్రమీలమ్మ, సుధాకర్‌రాజు, కళ్యాణచక్రవర్తి, శివశంకర్, శ్రీనివాస్, అయ్యప్ప మరియు ఆలయాధికారులు పాల్గొన్నారు. కాగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా భరద్వాజతీర్థంలో ఉన్న గోశాలలో ఉన్న గోసంరక్షణకు ముప్పాళ్ళ కృష్ణంరాజు దంపతులు మరియు వారి కుటుంబసభ్యులు రూ.30వేలు విరాళాన్ని అందించారు.

# మెరుగైన జీవన నాణ్యతకు పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

## పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణపై శ్రీసిటీ ప్రతినిధులు



రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో శ్రీసిటీ అధినేత రవీంద్ర సన్నారెడ్డి

**తడ, డిసెంబరు 2 ప్రభాతవార్త:** మెరుగైన జీవన నాణ్యత కోసం సమర్థవంతమైన పర్యావరణ నిర్వహణతో ఆర్థిక వృద్ధిని పెంపొందించాలని శ్రీసిటీ పారిశ్రామికవాడ ప్రయత్నిస్తున్నట్లు ఇక్కడి పలు కంపెనీల ప్రతినిధులు పేర్కొన్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో జరుగుతున్న 12వ అంతర్జాతీయ ఎస్‌డబ్ల్యుఎం సదస్సులో వివిధ పరిశ్రమల ప్రతినిధులు వివరణాత్మక ప్రసంగం చేశారు. ఘన వ్యర్థాల సుస్థిర నిర్వహణపై ఈ అంతర్జాతీయ సదస్సు జరుగుతోంది. శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి శ్రీసిటీ అభివృద్ధి గురించి వివరించారు. పర్యావరణ పర్యవేక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణ కోసం తగిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలతో ఆన్‌లైన్ పర్యవేక్షణ వ్యవస్థను నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఓ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. శ్రీసిటీ చేపడుతున్న పచ్చదనం, పర్యావరణ నిర్వహణ వ్యవస్థల వివరాలను సవివరంగా పేర్కొన్నారు. వ్యాపార అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా శ్రీసిటీలోని పరిశ్రమలు పనిచేస్తున్నాయని ఈ సందర్భంగా రవి సన్నారెడ్డితో పాటు పరిశ్రమల ప్రతినిధులు చెప్పారు. శ్రీసిటీ పర్యావరణ విభాగం అధికారి డాక్టర్ పి.వెంకటేశ్వరన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి కార్బన్ న్యూట్రల్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌గా గుర్తింపు పొందాలన్న లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. శ్రీసిటీ వినూత్నమైన హరిత కార్యక్రమాలను అవలంబించి అమలు పరుస్తున్నదని, స్థిరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థతో ఈ బహుళ పారిశ్రామికవాడ దేశంలోనే ప్రముఖ వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. శ్రీసిటీ చేపడుతున్న చురుకైన సుస్థిరచర్యల ఫలితంగా ఇతర పారిశ్రామిక వాడలకు ఓ మోడల్‌గా పరిగణిం పబడుతోందని ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న పలువురు ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ప్రతిష్టాత్మకమైన ఇటువంటి సదస్సులో పాల్గొని తమ విధివిధానాలను స్పష్టంగా వివరించి శ్రీసిటీ నిర్వాహకులు తమ పర్యావరణ హితాన్ని చాటుకున్నారు.

## అక్కదేవతల ఆశీస్సులతో ఘాట్‌లో సురక్షిత ప్రయాణం

### ఏడుగురు అక్కదేవతలకు వేడుకగా పూజలు

**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌రోడ్డులో ఉన్న ఏడుగురు అక్కదేవతల ఆశీస్సులతో భక్తులు సురక్షిత ప్రయాణం సాగిస్తున్నారని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇక్కడ కొలువైన దేవతలు మహాశక్తిమంతులని అన్నారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, శుక్రవారం ఇక్కడి దేవతలకు ఉదయం విశేషంగా శుక్రవారం టిటిడి రవాణాశాఖ ఆధ్వర్యంలో ఏడుగురు అక్కదేవతలకు వైభవంగా అభిషేకం, అభిషేకం చేసి పూజలు చేశామన్నారు. అక్కదేవతల గుడిలో ఏడుగురు అక్కదేవతలను ప్రత్యేకంగా పూలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, డిఐలు జానకిరామిరెడ్డి, మోహన్, డ్రైవర్లు, భక్తులు పాల్గొన్నారు.



## వెంకన్న అభిషేకసేవలో ప్రముఖులు

**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున అభిషేకసేవలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. స్వామివారి అభిషేకసేవలో పాల్గొన్న వారి జీవిత ధన్యమవుతుందని విశ్వాసం. శుక్రవారం తెల్లవారుజామున రాజ్యసభసభ్యులు సిఎం రమేష్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మహారాష్ట్ర ఎంపిలు శ్రీకాంత్‌షిండే, హేమంత్‌పాటిల్ స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వీరికి వేదాశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## స్మగ్లర్లపై ఉక్కుపాదం

### వ్యూహాత్మకంగా ఎర్రచందనం అక్రమరవాణా కట్టడి: తిరుపతి టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి చక్రవర్తి

**తిరుపతి,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి చిత్తూరుజిల్లాలోనేగాక రాయలసీమ జిల్లాల శేషాచలం అటవీప్రాంతంలో విస్తారంగా ఉన్న ఎర్రచందనం వృక్షాల పరిరక్షణ, స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతానని , స్మగ్లర్ల కట్టడికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తామని అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ నూతన ఎస్‌పి కె.చక్రవర్తి తెలిపారు. శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమరవాణా జరగకుండా చర్యలు తీసుకోవడంతోబాటు ఎక్కడెక్కడ నుంచి స్మగ్లర్లు ఎలా ప్రవేశిస్తారనే కోణంలో ఆరా తీసి గట్టి నియంత్రణ చర్యలు తీసుకుంటామన్నారు. స్మగ్లర్ల కట్టడికి ప్రత్యేక వ్యూహాలను, అవసరమైన చర్యలను ఇతర విభాగాల అధికారులతో కలసి రూపొందిస్తామని తెలిపారు. టాస్క్‌ఫోర్స్ నూతన ఎస్‌పిగా నియమితులైన కె,చక్రవర్తి శుక్రవారం ఉదయం తిరుపతిలో బాధ్యతలు చేపట్టారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆయనకు స్వాగతం పలికి ఇక్కడి పరిస్థితులను వివరించారు. ఏలూరు ఏఎస్‌పిగా పనిచేస్తూ పదోన్నతిపై ఎస్‌పిగా తిరుపతి టాస్క్‌ఫోర్స్‌కు నియమితులయ్యారు.

# రాష్ట్రపతి ముర్ము రాక ఏర్పాట్లు షురూ!

## అత్యంత భద్రత నడుమ శ్రీవారి దర్శనం



**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారిగా తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం మరో రెండు రోజుల్లో రానున్నారు. రాష్ట్రపతి రాకకోసం తిరుపతి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది. 15వ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము రెండురోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈనెల 4వతేదీ రాత్రి తిరుపతి, తిరుమలకు విచ్చేస్తున్నారు. ఆమె తిరుపతిలోని పలు కార్యక్రమాలతో బాటు కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్నారు. 4వతేదీ రాత్రి 8.40గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డుమార్గంలో తిరుమలకు చేరుకుని బసచేస్తారు. 5వతేదీ సోమవారం ఉదయం అతిథి గృహం నుంచి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకొంటారు. తిరుమల ఆలయ సాంప్రదాయాన్ని పాటిస్తూ వరాహ స్వామిని దర్శించుకున్న అనంతరం శ్రీవారి ఆలయం విచ్చేస్తారు. స్వామివారి దర్శనం చేసుకుని తిరుమల నుంచి ఉదయం 10గంటలకు బయలుదేరి తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం చేరుకుంటారు. అక్కడ మహిళ సాధికారతపై స్టాల్స్‌ను సందర్శించి ఆడిటోరియంలో విద్యార్థినులు, ఆచార్యులు, అధ్యాపకురాళ్ళతో ముఖాముఖి నిర్వహిస్తారు.

సోమవారం మధ్యాహ్నం 12గంటల కు విమానాశ్రయం చేరుకుని ఢిల్లీకి పయన మవుతారు. రెండు రోజుల తిరుమల,తిరుపతి పర్యటనలో భద్రత పరంగా తీసుకోవాల్సి న జాగ్రత్తలు, దర్శనం, వసతి తదితర ఏర్పాట్లపై తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, అదనపు ఎస్‌పి మునిరామయ్య, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి, ఎస్‌బి సిఐ రామకృష్ణ మాచారి, భద్రత ,రెవెన్యూ, టిటిడి అధికారులు తిరుమల శ్రీవారి ఆలయం, పరిసరాలు,పద్మావతి అతిథి గృహం ప్రాంతాలు పరిశీలించారు. తీసుకో వాల్సి న భద్రత చర్యలపై సమీక్షించారు.

# బస్సెక్కితే గోవిందుని దర్శనం!

## తెలంగాణ ఆర్టీసి వెయ్యిమందికి సదవకాశం




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** బస్సెక్కితే ఏడుకొండల వెంకన్న దర్శనం ఎలాగని ఆశ్చర్యపోతున్నారా!ఇది నిజమేనా!?అనే సందేహం పలువురు తెలంగాణ ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఇది అక్షరాల నిజం.ఆ దేవదేవుడు,ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు నానా తంటాలు పడుతున్నారు. నెలరోజుల ముందుగానే తిరుమల యాత్ర నిర్ణయించుకుని, రాజకీయనేతల, ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు పట్టుకు వచ్చినా తిరుమలలో దర్శనాలు దొరకని పరిస్థితి ఎదురవుతోంది. ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా ఆంధ్రప్రదేశ్ నుండేగాక తెలంగాణరాష్ట్రం నుంచి తిరుమలకు వచ్చే భక్తులు ఇప్పుడు ఆర్టీసి యాజమాన్యం ఈ దర్శన సౌకర్యం కూడా కల్పిస్తోంది. ఇందుకు ఆయా ప్రాంతాల నుంచి తెలంగాణ ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించడానికి వారంరోజుల ముందు టిక్కెట్ బుక్‌చేసుకుంటే తిరుమల దర్శనం టోకెన్ కూడా జారీచేస్తారు. 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు వెయ్యివరకు తిరుమల తిరుపతి దేవస్థానం తెలంగాణ ఆర్టీసికి కేటాయించింది. టిటిడి యాజమాన్యం తెలంగాణ ఆర్టీసికి వెయ్యిటిక్కెట్లు విడుదల చేస్తుంది. తిరుమలకు రావాలనుకునే భక్తులు ముందుగానే టిక్కెట్ బుక్‌చేసుకుంటే స్వామివారి దర్శనం కూడా లభించేలా చూస్తోంది. ఇప్పుడు తెలంగాణ ఆర్టీసి అధికారులు తిరుమల వెంకన్న దర్శనం భాగ్యంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.ఇదే విధానంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డురవాణా సంస్థకు కూడా టిటిడి యాజమాన్యం కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు బస్సు టిక్కెట్‌తోబాటు స్వామివారి దర్శనం టిక్కెట్ కూడా అందిస్తోంది. ఈ అవకాశాన్ని తిరుమలకు వచ్చే భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసి విజ్ఞప్తి చేస్తోంది.

# డెంగ్యూ జ్వరాలతో ప్రజలు

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో లేని వైద్యం**

**ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిజ నిర్ధారణలేని పరీక్షలు, బిల్లులు మోత**

**ఒకదానికొకటి పొంతనలేని ల్యాబ్ రిపోర్టులు**

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు**

**విచారణ చేపట్టిన అధికారులు**




**కొత్తపేట, డిసెంబరు2, ప్రభాతవార్త:** వారపు సంతల్లో దుకాణాలులా విచ్చలవిడిగా వెలసిన రక్త పరీక్షాకేంద్రాలు (ల్యాబ్స్) ద్వారా ఒకదానికొకటి ఇస్తున్న పొంతనలేని రిపోర్టులతో ప్రజలు భయ భ్రాంతులకు గురి కావడమేకాకుండా ఒళ్ళుగుల్ల చేసుకుంటున్నారని,దీనిని అసరాగా తీసుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజల డబ్బును విపరీతంగా గుంజుకుంటున్నారని,వీటిని అరికట్టేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.దీనికి సంబందించి కొత్తపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన ఇళ్ళ చంద్రరావు సాదారణ సమస్యలపై వైద్యం చేయించుకునేందుకు రామా నర్సింగ్ హోమ్‌కు వచ్చాడు.దీంతో అతనికి రక్త పరీక్షలు నిర్వహించిన ఆస్పత్రి వైద్యులు డెంగ్యూ జ్వరం రావడంతో ప్లేట్లెట్స్ కణాలు 35 వేలకు పడిపోయాయని, వెంటనే ఆస్పత్రిలో చేరాలని సూచించారని చంద్రరావు తెలిపారు.చంద్రరావుకు ఏ విదమైన ఆరోగ్య సమస్యలు లేకపోవడంతో రిపోర్ట్ తీరును అనుమానించిన చంద్రరావు బంధువులు కొత్తపేటలోని వేరే ల్యాబ్‌లో రక్త పరీక్షలు చేయించుకోగా 1.50లక్షల ప్లేట్లెట్స్ కణాలు ఉన్నట్లు రిపోర్టు ఇచ్చారన్నారు.ఆ రిపోర్ట్‌ను రామా నర్సింగ్ హోమ్ డాక్టరుకు చూపించడంతో మరళా తమ సొంత ల్యాబ్‌లో పరీక్షలు జరపగా 36వేలు వచ్చినట్లు రిపోర్ట్ ఇచ్చారన్నారు.మళ్లీ అనుమానించిన చంద్రరావు బంధువులు రావులపాలెం ల్యాబ్‌లో పరీక్ష చేయించగా 2.60 లక్షల ప్లేట్లెట్స్ కణాలున్నట్లు రిపోర్ట్ ఇచ్చారన్నారు.ఆస్పత్రి ల్యాబ్ రిపోర్ట్‌కు, ప్రైవేట్ ల్యాబ్ రిపోర్టుకు ఎందుకు తేడా వచ్చిందని డాక్టర్‌ను ప్రశ్నించడంతో పొంతనలేని సమాధానమిచ్చి తప్పించుకున్నారని తెలిపారు. చంద్రరావుతో పాటు, అతని బంధువులు జిల్లా కలె క్టర్‌కు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయ డంతో, డాక్టర్ సుమలత ఆధ్వర్యంలో శుక్రవారం విచారణ చేపట్టారు. బాదితులను,డాక్టర్‌ను విచారించి, ల్యాబ్‌ను పరిశీలించారు.అనంతరం డాక్టర్ సుమలత విలేకరులతో మాట్లాడుతూ అస్పత్రి ల్యాబ్‌లో తేడా లున్నట్లు గుర్తించామని,అలాగే ప్రైవేట్ ల్యాబ్‌లలో ఇస్తున్న పొంతనలేని రిపోర్టులపై నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు అందిస్తానని,దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరతానని డాక్టర్ సుమలత తెలిపారు.వైద్యం కోసం అస్పత్రికి తెలితే,లేని రోగం కోసం బిల్లులు మోత మ్రోగిస్తున్నారని సామాన్య ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ల్యాబ్ రిపోర్టులు ఒకదానికొకటి పొంతనలేకపోవడంతో రోగులను, వైద్యులను సందిగ్ధానికి గురిచేస్తాయన్నారు. దాంతో వైద్యం చేయించుకోవాలా, వద్దా, చేయించుకోకపోతే ప్రాణానికి ప్రమాదం చేకూరుతుందోనని రోగులు ఆందోళనకు గురి అవుతున్నారన్నారు.ల్యాబ్‌లలో ప్రమా ణాలు పాటిస్తున్నారా?లేదా?దీనిపై పూర్తి విచారణ జరిపి వైద్యంపై అనుమానాలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# మారిన జగనన్న గోరుముద్ద, విద్యార్థుల్లో ఆనందం



విద్యార్థులకు మధ్యాహ్నభోజనం వడ్డిస్తున్న హెచ్‌ఎం జ్ఞానప్ప

**శ్రీకాళహస్తి, డిసెంబరు 2 ప్రభాతవార్త:** నాడు నేడు పథకంలో భాగంగా కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను కోట్లు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారు. ఈనేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ఇప్పటికే వారికి జగనన్న విద్యాకానుకలో భాగంగా వారికి బ్యాగు, పుస్తకాలు, షూ, టై, సమవస్త్రాలు అందిస్తున్నారు. అంతేకాకుండా వారికి పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం దృష్టిసారించింది. గత నెల 25వ తేదీనుంచి కొత్త మెను అందుబాటులోకి వచ్చింది. దీంతో విద్యార్థులు కొత్తమెనుతో మద్యాహ్న భోజనాన్ని సంతోషకరంగా తింటున్నారు. గతంలో కొందరు మద్యాహ్నభోజనం తినకుండా ఇంటి నుంచి క్యారియర్లు తెచ్చుకుని తింటున్నారు. అయితే ప్రతి ఒక్కరు పాఠశాలలోనే భోజనం చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం జగనన్న గోరుముద్దలో కొత్త మెనూ ఏర్పాటు చేశారు. సోమవారం పొంగల్, ఉడికించిన గుడ్డు, కూరగాయలపలావు, గుడ్డుకూర, వేరుశనగచిక్కీ, మంగళవారం పులిహోర, టమోటపచ్చడి, దొండకాయ పచ్చడి, ఉడికించిన గుడ్డు, బుధవారం కూరగాయాల అన్నం, బంగాళాదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, వేరుశనగచిక్కీ, గురువారం సాంబార్‌బాత్, ఉడికించిన గుడ్డు, శుక్రవారం అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, వేరుశనగచిక్కీ, శనివారం ఆకుకూర అన్నం, పప్పు చారు, తీపి పొంగలిగా నిర్ణయించారు. పట్టణంలోని బాబుఅగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తింటున్న భోజనాన్ని 'ప్రభాతవార్త' పరిశీలించి విద్యార్థులు అభిప్రాయాలు తెలుసుకుంది. ప్రతి గురువారం అందిస్తున్న సాంబార్ అన్నం ఎంతో బాగుందని పలువురు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో అటు ప్రధానోపాధ్యాయుడితోపాటు,ఉపాధ్యా యులు కూడా ఈభోజనాన్నే తినడం గమనించదగ్గ విషయం.

**సాంబార్ అన్నం ఎంతో బాగుంది:మౌనేష్, ఏడో తరగతి:** పాఠశాలలో అందిస్తున్న మద్యాహ్నభోజనం ఎంతో బాగుందని పాఠశాలలోఏడోతరగతి చదువుతున్న విద్యార్థి మౌనేష్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ గతంలో ఇంటి నుంచి భోజనం తెచ్చుకుని తినేవారమని మారిన మెనూతో కొత్త భోజనం, కూరలు అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని ఇంట్లోనే తింటున్నట్లు ఉందని సంతోషం వ్యక్తం చేశాడు.దీంతో వారంలో ఒక్కొక్కరకంగా తమకు భోజనాలు కడుపు నిండా పెడుతున్నారని ఆనందాన్ని వ్యక్తం చేసింది.

**కొత్త మెనూతో విద్యార్థుల్లో సంతోషం:హెచ్‌ఎం జ్ఞానప్ప:** కొత్త మెనూతో విద్యార్థులో సంతోషం వ్యక్తమవుతోందని బాబుఅగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జ్ఞానప్ప అన్నారు. మారిన కొత్త మెనుతో పాఠశాలలో ఉన్న విద్యార్థులు భోజనాన్ని తింటున్నారని ముఖ్యంగా సాంబార్ అన్నం ఎంతో బాగుందని వివరించారు.దీనితోపాటు ప్రతివారం రోజుకో మెనూతో విద్యార్థులకు భోజనం అందిస్తుండడం సంతోషమన్నారు.దీంతో ఇంటి నుంచి విద్యార్థులు క్యారియర్లు తెచ్చుకునే వారి సంఖ్య పూర్తిగా తగ్గిందన్నారు.తనతోపాటుపాఠశాలలో ఉపాధ్యాయులు కూడా భోజనాన్ని తింటున్నారన్నారు.

## బిసిల ఆత్మబంధువు సిఎం జగన్: ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీల ఆత్మబంధువని, రాష్ట్ర చరిత్రలో బీసీ వర్గాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించిన సిఎంగా గుర్తింపు తెచ్చుకున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విటర్ వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు. ఈనెల 7న విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ మహాసభలో సీఎం జగన్ పాల్గొంటారని అన్నారు. వెనుకబడిన కులాలే తమ ప్రభుత్వానికి, పార్టీకి వెన్నెముకని అన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం 2022 సం.లో ప్రవాస భారతీయులు ద్వారా 100 బిలియన్ డాలర్లు అనగా 8 లక్షల కోట్ల రూపాయలు రెమిటెన్స్ రూపంలో భారతదేశానికి అందాయని విజయసాయిరెడ్డి తెలిపారు. ప్రపంచంలోనే 100 బిలియన్ డాలర్ల రెమిటెన్స్ అందుకున్న మొట్టమొదటి దేశంగా భారతదేశం చరిత్ర సృష్టించిందని అన్నారు. అది భారతదేశ ఆర్థిక సామర్థ్యాన్ని, కుటుంబ విలువల్ని తెలియజేస్తుందని అన్నారు. ప్రపంచంలోనే అనేక దేశాలలో సుమారు 3.5 కోట్ల మంది భారతీయులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారని తెలిపారు.

వార్త

మూర్ఖుల పట్ల కృతజ్ఞతగా ఉండాలి తప్ప వాళ్లతో పోటీ పడకూడదు. -ఎసెన్‌బర్గ్

- మార్క్‌ట్వైన్

# ప్రమాదం అంచున ప్రజారోగ్యం!

మొన్న మలేరియా, నిన్న చికెన్‌గున్యా, డెంగ్యూ, నేడు కరోనా ఇలా ఒక్కొక్క సారి ఒక్కొక్క వ్యాధి ప్రజారోగ్యంపై దాడి చేయడంతో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ఈ వ్యాధులబారిన పడుతుంటే లక్షల సంఖ్యలో అసువులు బాస్తున్నారు. ఈ వ్యాధులకు తోడు కేన్సర్,ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా మరోపక్క ప్రబలిపోతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సమకూర్చుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాలుకు వారువీరు అనే తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు.ఆ శక్తి ముందు మానవుడు ఎప్పటికీ తలవంచుకోవాల్సి వస్తున్నా చాటుతూ ఈ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. పారిశుద్ధ్యం లోపంవల్ల దోమలు వ్యాపించి ఈ విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని, వ్యాధిసోకిన వెంటనే చికిత్స ప్రారంభిస్తే ప్రాణాపాయం ఉండదని చెపుతున్నారు. చికెన్‌గున్యావల్ల అసలు ప్రాణాపాయం లేదని, కాకపోతే ఆ వ్యక్తికి అప్పటికే ఉన్న రోగాలు మరింత పెరిగి ప్రాణాపాయం ఉండవచ్చునేమో కానీ కేవలం చికెన్‌గున్యా వల్ల ప్రాణాపాయం అవకాశం లేదని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఇక డెంగ్యూ ఇటీవల మళ్లీ విజృంభిస్తున్నది. వేల సంఖ్యలో ఆస్పత్రుల పాలవుతున్నారు.ఈ డెంగ్యూవ్యాధి ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చింది కాదు.ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు 1997లో మొదటి కేసునమోదు అయింది.ఆ తర్వాత అప్పుడప్పుడు ఈ వ్యాధితో ఎంతో మంది బాధపడుతున్నా. అసువులు వీడుతున్నా గుర్తించిన సందర్భాలు లేవు. 2003లో ఐదుగురు చనిపోగా, 2004లో 230మందికి ఈ వ్యాధి సోకి ఒకరు చనిపోయినట్లు, కానీ 2005 వచ్చేసరికి 21 మంది చనిపోయినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.ఇటీవల కాలంలో డెంగ్యూ విస్తరిస్తున్నది. ఇక కరోనా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కరోనా సృష్టించిన బీభత్సం నుండి ఇంకా మానవజాతి పూర్తిగా కోలుకోలేదనే చెప్పొచ్చు. వ్యాధిసోకి చికిత్స పొందినవారు నేటికీ పూర్తిగా ఆరోగ్యవంతులు కాలేకపోతున్నారు. ఈ వ్యాధి నియంత్రణకు టీకాలు వచ్చిన తర్వాత కొంతమేరకు ఫుల్‌స్టాప్ పెట్టించగలిగారని చెప్పొచ్చు. కానీ నిన్న మొన్న చైనాలో మళ్లీ ఈ కరోనా విజృంభిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే లక్షమందికిపైగా ఈ వ్యాధికి గురయ్యారని, రోజుకు కొత్తగా నాలుగైదువేల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.ఇకపోతే ఈ విషజ్వరాలే కాదు గుండెజబ్బులు, కిడ్నీరోగాలు, ఇతర వ్యాధులకు డాక్టర్లు, వైద్యం ఉన్నా వాటికి అయ్యే వ్యయం సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోయింది, పెరిగిపోతున్నది. వైద్యం ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. కార్పొరేట్‌రంగం ప్రవేశించినప్పటి నుంచి వైద్యం అనేది బీదాబిక్కి బడుగు వర్గాలకేకాదు మధ్యతరగతి వారికి కూడా అందని ద్రాక్షపండుగా తయారైంది. రోగిని,రోగాన్ని పరిశీలించి, పరీక్షించి వైద్యం అందించే రోజులు పోయి రోగిజేబును చూసి వైద్యం చేసే రోజులు దాపురించాయి. సొంత డబ్బు, లేక బ్యాంకుల నుంచి అప్పోసప్పో చేసి నక్షత్రపు హోటళ్లస్థాయికి మించి ఆస్పత్రులను నిర్మించడం,ఆ తర్వాత పెట్టుబడిని వడ్డీతోసహా రాబట్టడం కోసం చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడం లేదు. ఈ సంపాదన ఆరాటప్రపాటిలో నైతికవిలువలు పాటించడంలేదు. అందరూ అలాగే వ్యవహరిస్తున్నారని చెప్పడం లేదుకాని, అధికశాతం ఆమార్గంలోనే పయనిస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా రోగనిర్ధారణకు జరిపే పరీక్షల వ్యయం అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. సోకిందే ఏ రోగమో తెలుసుకోనేందుకు జరిపే పరీక్షలకే వేలాదిరూపాయలు వ్యయం చేయాల్సివస్తున్నది. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించడం విచారకరం. ప్రజారోగ్యరంగంలో జఠిలంచటానికి ఇప్పటికీ చర్యలు తీసుకునేందుకు ఎలాంటి నియమ నిబంధనలు రూపొందించలేదు. రెండు,మూడు దశాబ్దాలుగా ఈ విషయంలో కమిటీలు,అధ్యయనాలు సమీక్షలతో కాలం గడుపుతున్నారే తప్పసమగ్ర చట్టానికి రూపకల్పన జరగలేదు. దీంతో ఎన్నోఏళ్లు కష్టపడి సంపాదించిన డబ్బులు వెనుకేసుకొని పేదరికం నుంచి కొంతమేరకైనా బయటపడిన మధ్యతరగతి కుటుంబాల్లో ఏ ఒక్కరు ఇలాంటి వ్యాధిబారిన పడి కార్పొరేట్ వైద్యాన్ని ఆశ్రయిస్తే ఉన్నదంతా ఊడ్చుకుపోయి మళ్లీ దారిద్ర్యానికి చేరువ అవుతున్నారు. దేశంలో వేలాది కుటుంబాలు ఈ సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి.ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ లాంటి పథకాలున్నప్పటికీ దారుణంగా ఉంది.అయితే తెలంగాణ ప్రభుత్వం ఇటీవల వైద్యరంగంలో తీసుకువస్తున్న మార్పులు కొంతమేరకు సాధారణ,పేద ప్రజలకు ఊరట కలిగిస్తున్నాయనే చెప్పొచ్చు.ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా ఉన్నట్లు వార్తలు అందుతున్నాయి.ఆ ప్రాంతాల్లో మందులు ఉంటే డాక్టర్లు ఉండరు.డాక్టర్లు ఉంటే మందులు ఉండవు. వైద్య సిబ్బందిని ఎంత పెద్దఎత్తున నియమిస్తున్నా ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లలేకపోతున్నారు. ఈ రాష్ట్రం ఆరాష్ట్రం అనికాదు.స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ప్రజారోగ్య రంగంలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ రోగులకు చికిత్స అందించే విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. పంచాయతీరాజ్, పురపాలక శాఖలు పారిశుద్ధ్య విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. గ్రామీణ నీటి సరఫరాకు ప్రజారోగ్యశాఖ మంచినీరు కలుషితంకాకుండా జాగ్రత్త వహించాలి. ప్రజారోగ్యసంరక్షణ బాధ్యత ప్రభుత్వం మీదనే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

ప్రాచీన మూఢవిశ్వాసాలను అంటిపెట్టుకోక, నవ్య సత్యాల కోసం సంసిద్ధుడై ఉండు.



స్వామి వివేకానంద

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు

### మోయలేని భారం!

రాష్ట్ర హైకోర్టును కర్నూలుకు తరలించాలన్న ఆలోచన సరేనది కాదు. హైకోర్టుకు వచ్చేకేసులలో రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినవే 90శాతం ఉంటాయి.పాలనా రాజధాని అమరావతిలోనో,విశాఖపట్నంలోనో ఉంటే ఆయాకేసుల వాదప్రతివాదనలు,వాయిదాలకు ప్రభుత్వాధికారులు కర్నూలు వెళ్లి రావడం చాలా వ్యయప్రయాసలతో కూడుకున్న వ్యవహారాన్ని విస్మరించరాదు.రాష్ట్రప్రజలందరికీ సంబంధించిన పాలనా వ్యవహారాలు, న్యాయవ్యవస్థ అన్ని ప్రాంతాల ప్రజలకు సమాన దూరంలోఉండాలికదా?అసలు కర్నూలుకు కావల్సింది ముఖ్యంగా సాగునీరు,వ్యవసాయ ఆధార పరిశ్రమలు, రవాణా, విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరచడం. వాటి కోసం పోరాటం చేయాల్సినయువత, రాజకీయ చట్రంలో ఇరుక్కు పోయి భావోద్వేగాలతో ఆందోళనకు దిగడం వలన ఎటువంటి ప్రయోజనం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆచితూచి మాట్లాడాలి

స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి సతీమణి విజయమ్మ వైకాపా పార్టీకి దాదాపు దశాబ్దకాలంపాటు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా ఉండి పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారు. ఆవిడ ఇప్పుడు ఏ స్థానంలో ఉన్నా రాజశేఖర్ రెడ్డి సతీమణిగా ప్రజల్లో గుర్తింపు,గౌరవం పొందారు.తన కుమారుని పాలనపై విలేఖరుల ప్రశ్నకు ఆవిడవెలిబుచ్చిన సమాధానం పేలవంగానే ఉంది. మనసులో మాట నిజాయితీగా చెప్పిన నైజం రాజశేఖర్ రెడ్డి గారిది. అలాగే విజయమ్మ దాపరికం లేకుండా మనసు విప్పి మాట్లాడాలి. కుటుంబ విషయాలు ప్రజలకు అవసరం లేదు. కానీ తాను ఒకప్పు అధ్యక్షురాలిగా పార్టీ విజయానికి కృషి చేసిన నేపథ్యంలో ప్రజలకు తన కుమారుని పాలనపై తన అభిప్రాయం చెబితే గౌరవప్రదంగా ఉంటుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అధిక నిధులు కేటాయించాలి

నూతనంగా ఏర్పడినటువంటి మున్సిపాలిటీలపై ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధను పెట్టాలి. మున్సిపాలిటీలలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా మారింది. మున్సిపాలిటీలలో డ్రైనేజీవ్యవస్థ చాలా అస్తవ్యస్తంగా ఉన్నది. అవసరం ఉన్న చోట సిసిరోడ్ల నిర్మాణం జరగడం లేదు. రోజు రావాల్సిన తాగునీరు క్రమం తప్ప కుండారావడంలేదు.ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి అధిక నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### గ్లైఫోసేట్‌తో కేన్సర్

దేశంలో విచ్చలవిడిగా వినియోగంలో ఉన్న గ్లైఫోసేట్ వలన క్యాన్సరేగాక అవకాశాలు 30శాతం ఉన్నందున దాని వినియోగాన్ని తక్షణం నియంత్రించాలన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం తక్షణం పాటించాలి. 2010-20 మధ్యకాలంలో ఈ హెర్బిసైడ్ కలుపు మందు వినియోగం 35 శాతం పెరగడం వల్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. పత్తిసాగుల ప్రకారం దేశంలో గ్లైఫోసేట్‌ను కేవలం తేయాకు తోటల్లో కలుపు నివారణకే అనుమతులు ఇవ్వగా, వాటిని బేఖాతరు చేసి కూరగాయలు, పండ్ల తోటలు వంటి తోట సాగులకు,పత్తిలో యథేచ్ఛగా వినియోగిస్తున్నారు.వ్యవసాయాధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ఆందోళనకరం. ఈ గ్లైఫోసేట్ వాడకం వలన పంటలు విషపూరితమై ప్రజలు, పశువులు,ప్రాణాలకు కేన్సర్‌లాంటి ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి.దీని వాడకంపై అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించకపోవడం ఆందోళనకరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆర్టీసీ బస్సుల్లో డిజిటల్ సేవలు

ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఆర్టీసీ డిజిటల్ బాటపట్టింది. ఇప్పటివరకు ప్రయాణికులు ప్రయాణసమయంలో కండక్టరుకు నగదు చెల్లించి టికెట్ తీసుకోవాల్సి ఉండేది. చిల్లర సమస్యతో ప్రయాణికులు, కండక్టర్లు ఇబ్బందులు పడేవారు. పెద్ద నోటు ఇస్తే కండక్టర్లు టిక్కెట్ వెనకాల చిల్లర రాసి తర్వాత ఇచ్చేవారు. చిల్లర తీసుకోవడం మరిచిపోయి వెళ్లడం జరిగేది. ఇప్పుడు డిజిటల్ చెల్లింపులకు అనుకూలంగా కండక్టర్లకు కొత్త టిమ్స్ అందచేశారు. జేబులో డబ్బులు లేకపోయినప్పటికీ మొబైల్, ఏటిఎం కార్డు, ఖాతాలో నగదు ఉండే చాలు. గూగుల్,ఫోన్‌పే, పేటీఎం ద్వారా డబ్బులు చెల్లించి టికెట్ పొందే విధానం కొత్తటిమ్స్ అందుబాటులోకి వచ్చాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్డును బాగు చేయండి

ఈ మధ్యకాలంలో ప్రయాణం చేయాలంటే ప్రయాణికుల్లో భయం మొదలవుతోంది.రాష్ట్రంలో ఎక్కడచూసినా రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. దీనికి కారణం రోడ్ల పరిస్థితి మరీ దారుణంగా ఉండటం వల్లనే. మూలమూలల గుంతలు ఏర్పడి తారు పోసిన ఆనవాళ్లు లేని రోడ్లు ఆధ్వాన్నంగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కంకర తేలి రోడ్లపై ప్రయాణం చేసే జనం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ దెబ్బతిన్న రోడ్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేసి బాగు చేయాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

# ఎన్నికల కమిషన్ ప్రతిష్టను దిగజార్చొద్దు!

**శేషన్‌కు ముందుగాని ఆయన తర్వాత వచ్చిన ఎన్నికల కమిషనర్లు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారనే చెప్పొచ్చు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమీషన్, విశ్వసనీయత, నిష్పక్షకతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికే అత్యంత ప్రమాదకరం. ఏదిఏమైనా ఎక్కడో ఒక దగ్గర ఎన్నికల నిర్వహణలో యధేచ్ఛగా జరుగుతున్న ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి. చట్టాలు, సంస్కరణలే కాదు రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షికత విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్‌లాంటి అధికారులను నియమించనపుడే అది సాధ్యమౌతుందేమో.**

**దామెర్ల సాయిబాబ**

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ధనబలం, అంగబలం ఉన్నవారేకాదు, నేరచరితులు ప్రవేశిస్తుండడంతో ఎన్నికల ప్రక్రియ ఒక ప్రహసనంగా మారిపోతుండడం ప్రజాస్వామ్యవాదులకు ఆందోళన కలిగిస్తున్నది. బడిత గలవారిదే బర్రె అన్నట్లు ఎన్ని అడ్డదారులు తొక్కి అయినా అధికారం దక్కించుకోవాలని ఆరాట పడేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా అధికారం, పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపులేకుండాపోతున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులా పారించో, అవీఇవీ కాకపోతే భయపెట్టో, బతిమిలాడో, ప్రలోభపెట్టో ఏదోరకంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. ఏదో ఒకటి రెండుతప్ప దాదాపు అన్ని రాజకీయ పార్టీలు అదేపంథాలో నడుస్తున్నాయి. అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమతమ ఆస్తులను కాపాడుకునేందుకు కొందరు,విస్తరించేందుకు ఇంకొందరు, సంఘంలో గౌరవ ప్రతిష్టలుంటాయనే భావనతో మరికొందరు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. పదవులు కొనుగోలు, కోట్లాది రూపాయలు వెచ్చించడానికి వెనుకాడడం లేదు. అలాంటివారికే కొన్ని సందర్భాల్లో పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థిక,అంగబలం లేనివారు ఆ ఛాయలకు వెళ్లే పరిస్థితి కన్పించడం లేదు. ఒకపక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలిచ్చే పార్టీనేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయా ప్రాంతాల్లోవారికి ఉన్న కుల బలమెంత? ఏమేరకు సమీకరించగలుగుతారు? ఆర్థిక స్తోమత ఏమిటి? తదితర వివరాలు సమగ్రంగా సేకరించి వాటి ఆధారంగానే టిక్కెట్లు ఇస్తున్నారు.ఇక కప్పదాట్లకు అదుపేలేకుండాపోతున్నది. అధికారం, పదవులే లక్ష్యంగా ఫిరాయింపులు జరిగిపోతున్నాయి. మొన్న తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఏకంగా స్వామిజీలు కూడా పాల్గొన్నట్లు ఆరోపణలు రావడం ప్రజాస్వామ్య వాదులే విస్తుపోతున్నారు. ఫలితంగా రాజకీయ రూపురేఖలు మారిపోతున్నాయి. పెట్టుబడి, రాబడి, తిరిగి పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారిపోయింది. ఈ ఆరాటపోరాటల్లో కొందరు నేతలు చేయని అక్రమాలంటూ ఉండడంలేదు. తొక్కనిఅడ్డదారులు లేవు. ఇదేమీ కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎక్కడ ఎన్నికలు జరిగినా, ఎంత పెద్దఎత్తున డబ్బులు వెదజల్లుతున్నారో, మద్యం పారిస్తున్నారో అందరికి తెలిసిందే. మొన్న తెలంగాణాలో జరిగిన మునుగోడు ఉప ఎన్నికకు ఎన్ని వందలకోట్లు వెచ్చించారో బహిరంగ రహస్యమే. రాబోయే సాధారణ ఎన్నికల కోసం ఇప్పటి నుండే మందు,సామాగ్రి సమకూర్చుకుంటున్నారనే వార్తలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.అయితే ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికల్లో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటువేసే వాతావరణం ప్రజలకు కల్పించలేరా? డబ్బు, మద్యం పంపిణీ చేయకుండా చట్టాలు లేవా? అధికారులు లేరా? అయినా ఇంత బాహాటంగా ఎందుకు జరుగుతున్నది? తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది. చట్టాలున్నాయి, అధికారులు ఉన్నారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని, చట్టాలకు మరింత పదును పెట్టాలనే డిమాండ్ చాలకాలంగా ఉంది. అయితే ఉన్న చట్టాలను ఏమేరకు త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారు? ఎన్నికల కమీషన్ ఏమేరకు రాగద్వేషాలకు, రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవరిస్తున్నది? వాస్తవంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల కమిషన్ నిర్వహణలోనే జరుగుతున్నాయి. ఆదిలో ఏకసభ్య కమిషన్‌గా ఏర్పడి ఆ తర్వాత త్రిసభ్య కమిషన్‌గా రూపాంతరం చెందింది.ఎన్నికల్లో ఎలా ప్రచారం చేయాలి? ఎంత డబ్బు ఖర్చు పెట్టాలి? సభలు, సమావేశాలు ఏసమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళి రూపొందించారు. అయితే ఈ నియమావళి దాదాపు చాలాకాలం పాటు ఫైళ్లలోనే నిద్రపుచ్చారని చెప్పొచ్చు. చంద్రశేఖర్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌కు టి.ఎన్ శేషన్ నియామకం జరిగిన తర్వాత ఎక్కడలేని గుర్తింపు, ప్రాముఖ్యత వచ్చింది.ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ ఒకటుందని, దానికి నియమావళి ఉందనే విషయం సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చూపించారు. 1990 డిసెంబరు నుంచి 1996 డిసెంబరు వరకు సిఇసి పదవిలో ఉన్న టి.ఎన్ శేషన్ ఎన్నికల నిర్వహణలో పెను మార్పులు తీసుకువచ్చారు. ఇసి స్వయం ప్రతిపత్తి సమగ్రతను నిలబెట్టారు. కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలు పట్టించారు. కొందరు నాయకులకు అయితే పగటిపూటనే కలలు తెప్పించారు. చివరకు కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా, వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితి తెప్పించారు. ఏ తప్పు చేస్తే ఏమూల నుంచి కనిపెట్టి చర్యలకు ఒడిగడతారోననే భయం అభ్యర్థుల్లోనూ, వారిని బలపరుస్తున్న అనుచరుల్లోనూ నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఆనాడు ఇదే అధికారులు ఏమాత్రం వెనుకంజ వేయలేదు. మొన్న బుధవారం ఎన్నికల కమిషనర్ల ఎంపికకు కొలీజియం అనే వ్యవస్థను నెలకొల్పాలంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాలను విచారిస్తూ శేషన్ గొప్పతనాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎమ్ జోసెఫ్ ప్రస్తావించారు. రాజకీయ జోక్యానికి లొంగకుండా, నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకొన్నారని అటువంటి ప్రధాన ఎన్నికల కమీషనర్ మళ్లీ రావాలని ఆయన వ్యాఖ్యానించారు. దీంతో దేశవ్యాప్తంగా శేషన్ ఎన్నికల నిర్వహణలో చేపట్టిన చర్యల గూర్చి మళ్లీ చర్చ జరుగుతున్నది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషన్ అంటే దేశ ప్రధానమంత్రిపై ఆరోపణలు వచ్చినా చర్యలు తీసుకునేలా ఉండాలని, అలాంటి పరిస్థితి రావాలంటే నియామక ప్రక్రియలో కేంద్రమంత్రి మండలిని మించిన వ్యవస్థ భాగస్వామ్యం ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం మొన్న బుధవారం అభిప్రాయపడింది. ఎన్నికల కమిషన్ బలహీనంగా ఉంటే వ్యవస్థ కుప్పకూలిపోతుందని కూడా హెచ్చరించింది. ఎన్నికల ప్రధాన కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి కొలీజియం అనే వ్యవస్థను ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారిస్తున్న జస్టిస్ కె.ఎమ్ జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అనిరుధ్‌బోస్, జస్టిస్ రుషికేశ్‌రాయ్, జస్టిస్ సిటి రవి కుమార్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా కొన్ని కీలక వ్యాఖ్యలు కూడా చేసింది. ఏదిఏమైనా శేషన్‌కు ముందుగాని ఆయన తర్వాత వచ్చిన ఎన్నికల కమిషనర్లు అంత సమర్థవంతంగా వ్యవహరించలేక పోయారనే చెప్పొచ్చు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమీషన్, విశ్వసనీయత, నిష్పక్షికతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికే అత్యంత ప్రమాదకరం. ఏదిఏమైనా ఎక్కడో ఒక దగ్గర ఎన్నికల నిర్వహణలో యధేచ్ఛగా జరుగుతున్న ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి. చట్టాలు, సంస్కరణలే కాదు రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షికత విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్ లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమౌతుందేమో. ●

ఒక్క మాట

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు రావాలంటే..!

**నల్లెల్ల రాజయ్య**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వికలాంగుల అభ్యున్నతి కోసం కోట్లాది నిధులు కేటాయించి ఖర్చు చేస్తున్నామని ప్రతి వేదిక మీద చెప్పుకోవడం జరుగుతున్నది. కోట్లాది నిధులు ఎవరి కోటు జేబుల్లోకి చేరుతున్నాయో తెలియని అయోమయం దాపురించింది. ఏ వికలాంగున్ని పలకరించినా సమస్యలు ఏకరువు పెడుతుండటం బాధాకరంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం చేసిన గొప్పపని ముప్పైఏళ్లుగా స్వతంత్రంగా ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను వివక్షతా పూరితంగా మహిళా శిశుసంక్షేమ శాఖలో విలీనం చేయడంతో పెనం మీది నుండి పొయ్యిలో పడ్డ చందమైంది. ఈ విలీనం సమస్య వికలాంగుల కాళ్లు, చేతులు కట్టేసి నోట్లోకి అన్నం ముద్దలు కుక్కినట్లవుతున్నది. రాష్ట్రస్థాయిలో వికలాంగుల నిధుల కైంకర్యం వార్తలెన్ని వచ్చినా రాజకీయ అండదండలతో ఊరేగుతున్న అధికారులు 317 జీవో ప్రకారం జిల్లాల్లోకి బదలీ అయిన ఉద్యోగులను వారికి కేటాయించిన జిల్లాలో పనిచేయనీయకుండా తన దగ్గరే ఊడిగం చేయించుకోవడం వారికే చెల్లుబాటవుతున్న విషయం విదితమే. ప్రధానంగా దివ్యాంగుల సంక్షేమ శాఖ దివ్యాంగ నిరుద్యోగ వికలాంగుల బ్యాక్ లాక్ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ జారీ చేయడానికి ఐదు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ దివ్యాంగుల పట్ల తీవ్ర వివక్షత కనబరుస్తున్నది. డిసెంబరు 3వ తేదీ 2021న ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్ర శాఖగా ప్రకటించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రత్యేక వికలాంగుల కార్యాలయాలను ఏర్పాటు చేయాలి. వికలాంగుల సంక్షేమ శాఖలో పనిచేసే సంక్షేమ అధికారితోపాటు ఉద్యోగులందరినీ వికలాంగులనే నియమించాలి. ఇలా చేయడం వల్ల వికలాంగుల సాధకబాధకాలు వికలాంగులే అర్థం చేసుకుంటారనడంలో సందేహం లేదు. తెలంగాణ వికలాంగుల సహకార సంస్థలో మూసి వేసిన యూనిట్లను తిరిగి ప్రారంభించడంతో పాటు ముప్పై మూడు జిల్లాల్లో సహకార సంస్థ కార్యాలయాలు నెలకొల్పాలి. దీనివల్ల ప్రపంచంలో వచ్చిన నూతన టెక్నాలజీని ఉపయోగించి ఆయా వైకల్యాలను అధిగమించే ఉపకరణాలను తయారు చేసి అందించడంతోపాటు దివ్యాంగులకు అవసరమైన ఉపాధి శిక్షణలను కూడా అందించవచ్చు. ప్రభుత్వం విడుదల చేసిన, చేస్తున్న పోలీసు, ఎక్సైజ్, అగ్నిమాపక, అటవీశాఖ, భూగనులు, ట్రాన్స్‌కో,జెన్‌కో, రవాణా ఇంకా వికలాంగులు రిజర్వేషన్‌అమలు చేయని శాఖలను గుర్తించి వాటన్నింటిలో రిజర్వేషన్స్ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఎక్కువ ఉద్యోగాలు శాఖల్లోనే ఉన్నాయి. దీనితో నిరుద్యోగ సమస్య కొంత తగ్గే అవకాశము న్నది. ప్రతి జిల్లాలో బధిరులు, అంధులు ప్రాథమిక, ఉన్నత విద్యలు చదువుకోవడానికి పాఠశాలలు, డిగ్రీకళాశాలలను ప్రారంభించాలి. అన్నిరకాల వైకల్యాల వారికి ప్రత్యేక వసతి గృహాల ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, సంక్షేమ పథకాలలో రిజర్వేషన్ కచ్చితంగా అమలు జరగడానికి జిల్లా, రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలి. దివ్యాంగులకు పూర్తి స్థాయి డైరెక్టర్‌ను నియమిస్తే వారు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో సంప్రదింపులు జరిపి చర్యలు గైకొనటంవల్ల దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధి పునరావాస కార్యక్రమాలు త్వరగా దివ్యాంగు లకు అమలై ఎనలేని లబ్ధిని పొందే అవకాశమున్నది. ప్రభుత్వ అన్నిశాఖలకు రాష్ట్రప్రభుత్వం కేటాయించిన సాధారణ బడ్జెట్‌లో ఐదుశాతం నిధులుకేటాయించి దివ్యాంగుల సంక్షేమా భివృద్ధికి ఖర్చు చేయాలి.దివ్యాంగులకు ఆర్థిక సహాయ పథకం ప్రకటించి అమలుచేయాలి.రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో దివ్యాం గులకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి. పైన పేర్కొన్న సమస్యలన్నీ కూడా దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పరిధిలో పరిష్కరించాల్సినవే గనుక నిరాశ, నిస్పృహలకు



# గాడి తప్పుతున్న బ్యాంకింగ్ వ్యవస్థ!

**డాక్టర్ యం. సురేష్‌బాబు**

దేశంలోని ప్రస్తుత సామాజిక, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో బ్యాంకుల విలీనం, నిర్వహణ, సెక్యూరిటీ, ద్రవ్య విధానం దాని పర్యవసనాల పట్ల సగటుజీవి భయాందోళనలో ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు బ్యాంకులే మూలాధారం. ద్రవ్య విధానం సజావుగా సాగాలన్నా, ప్రజలు పొదుపుబాట పట్టాలన్నా, వారి కష్టార్జితం వృద్ధి కావాలన్నా,అది భద్రంగా భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడాలన్నా బ్యాంకులే ప్రధానం. వ్యాపార, పారిశ్రామిక రంగాలకు ఆర్థిక చేయూత లభించాలన్నా బ్యాంకులే కీలకం. ఒక్కమాటలో చెప్పాలంటే ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థకు బలమైన బ్యాంకులే పునాదులు. అటువంటి బ్యాంకింగ్ వ్యవస్థ దేశంలో ఇప్పుడు తీవ్రసంక్షోభంలో ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉనికి ప్రశ్నార్థకమయింది. ఇటీవల బ్యాంకింగ్ రంగంలో వెలుగుచూస్తున్న వరుస పరిణామాలు ఇందుకు నిదర్శనం. ఒకవైపు బ్యాంకుల మనుగడే ప్రశ్నార్థకం చేస్తూ లాభాలను హరిస్తున్న మొండిబకాయిలు, మరోవైపు మోసగాళ్లతో చేతులు కలిపి ప్రతిష్టను దిగజారుస్తున్న ఇంటి దొంగలు, ఇంకోవైపు ప్రభుత్వ విధానాలు, బ్యాంకర్ల నిర్ణయాలతో దెబ్బతింటున్న ఖాతాదారుల విశ్వాసం, ఇంకా వేధిస్తున్న మూలధనం కొరత వెరసి బ్యాంకింగ్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టాయి.ఇక బడా కార్పొరేట్‌ల మోసాలకు బ్యాంకుల్లోని ఉన్నతస్థాయి సిబ్బంది అండగా నిలబడుతుండడం, అలాగే ప్రభుత్వాలు కార్పొరేట్ కేటుగాళ్లపై ఉదాసీన వైఖరి, బడా పారిశ్రామికవేత్తలకు రుణభారం రైటాఫ్ చేయడంతో బ్యాంకుల నష్టాల్ని మరింతగా పెంచుతున్నాయి. భారత్‌లో బ్యాంకుల విలీనం ఇది కొత్తేమీకాదు. అయితే ముందెప్పుడూ ఇంత భారీస్థాయిలో, కేవలం ప్రభుత్వరంగ బ్యాంకులకు మాత్రమే పరిమితమై విలీన ప్రక్రియ చేపట్టలేదు. 1969 జులై 20, అతి పెద్ద 14 వాణిజ్య బ్యాంకులను భారత ప్రభుత్వం జాతీయం చేసింది.వ్యవసాయం, చిన్న పరిశ్రమలు, ఎగుమతులు, పారిశ్రామికీకరణకు ఊతమిచ్చేందుకు, బలహీనవర్గాలను బలోపేతం చేసేందుకు ఆ చర్య తీసుకుంది. బ్యాంకుల జాతీయికరణ, 1991లో చేపట్టిన తర్వాత బ్యాంకింగ్ వ్యవస్థ దేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా మారింది. వినియోగదారులు, పెట్టుబడిదారుల్లో గొప్ప విశ్వసనీయతను సంపాదించు కుంది. పిఎస్‌బిల సంఖ్య తగ్గిపోవడం వల్ల మానవ వనరులు, ఉద్యోగకల్పన, ఆర్థికాభివృద్ధి వంటి వాటికి కొన్ని స్వల్పకాలిక, మరికొన్ని దీర్ఘకాలిక ప్రతికూలతలు ఎదురవ్వొచ్చు. పిఎస్‌బిల విలీనం ఉద్దేశం ఏంటన్న దానిపై పూర్తి స్పష్టత లేదు. బ్యాంకులను లాభాల్లోకి తీసుకురావడం కోసమో లేక పెట్టుబడుల అవసరాలు తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకోలేదు. స్వల్పకాలికంగా ఎదురయ్యే ప్రతికూలతల్లో ప్రధానమైనది మానవ వనరులపై పడే ప్రభావమే. సంస్కృతిపరంగా, కార్యకలాపాలపరంగా ఆయా బ్యాంకుల మధ్య ఉండే తేడాలకు తగ్గట్టు సర్దుకుపోవడం ఉద్యోగుల వైఖరి ఎలా ఉంటుందన్న దాన్ని పరిగణనలోకి తీసుకో కుండా విలీన నిర్ణయం తీసుకు న్నారు. ఎస్‌బిఐ, దాని అనుబంధ ప్రాంతీయ బ్యాంకుల విలీనంతో పోలిస్తే ఇప్పుడు జరగబోయే విలీనం పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎస్‌బిఐ, దాని అనుబంధ బ్యాంకుల వ్యవహారాలు, సంస్థాగత నిర్మాణం ఒకేలా ఉండేవి. కానీ ఇప్పుడు పిఎస్‌బిల విషయంలో అలాకాదు.నిరర్ధక ఆస్తులు, మొండిబకాయిల సమస్యలను నియంత్రించేందుకు బ్యాంకుల సామర్థ్యాన్ని పెంచేందుకు విలీనం ఉపయోగపడుతుందా? అనేది మరో పెద్దప్రశ్న. ప్రపంచ వ్యాప్తంగా ఒకదాని తరువాత మరొక ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతున్నప్పటికీ మనదేశంలో బ్యాంకులు ప్రభుత్వరంగంలో ఉండడంతో సంక్షోభం ప్రభావం కనిపించలేదు. ఒకవైపు అమెరికా తన ఆర్థికవ్యవస్థను కుప్పకూలిన బ్యాంకింగ్ రంగాన్ని కాపాడుకోవడానికి పెద్దఎత్తున బెయిల్ అవుట్ ప్యాకేజీ లను ప్రకటిస్తున్న సమయంలో మన ఆర్థికవ్యవస్థ నామమాత్ర మైన నష్టంతో బయటపడింది. ఆకాలంలో మన బ్యాంకులు లాభాలను ఆర్జించడంతో ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేశాయి. వ్యవసాయ రుణాలు పెద్దఎత్తున ఇవ్వ డంతోపాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు భారీగా నిధులు అందుబాటులోకి తీసుకొచ్చాయి.పంటలసాగుకుబ్యాంకులు విరివిగా లోన్లు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశిస్తున్నా ఏ బ్యాంక్‌కూడా రైతులకు వంద శాతం పంట రుణాలివ్వడం లేదు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంట రుణాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో రెండు లక్షల యాభైవేల మందికి రూ.6,400 కోట్ల రుణాలివ్వాలని టార్గెట్ పెట్టుకోగా, 3,108 కోట్ల రుణాలను మాత్రమే ఇచ్చారు.49 శాతం మాత్రమే లక్ష్యాన్ని సాధించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 6,600.41 కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్‌పెట్టుకున్నారు.కానీ ఇచ్చింది 54శాతం. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రికల్చర్ సబ్సిడీలు అన్నీతీసేశాయి. వ్యవసాయపరంగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతుబంధు, రైతు భరోసా మినహా ఎలాంటి స్కీంలు వర్తించడంలేదు. యంత్రలక్ష్మి విత్తనాలు,ఎరువులు, పిండిసంచులు,వ్యవసాయ పరికరాలు, టార్పాలిన్లు,డ్రిప్, స్ప్రింక్లర్లు తదితర వాటికి సబ్సిడీబంద్‌పెట్టింది. దీంతో రైతులకు వీటి ఖర్చులు కూడా భారంగా మారాయి. క్లస్టర్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పి మూడు సంవత్సరాలవుతుంది. ఇంతవరకు అమలుపరచలేదు.ఇప్పుడు డ్రోన్లు ఇస్తామని చెపుతున్నారు.ఇక సన్నకారు రైతులకు పథకాలు వర్తించడం లేదు. ప్యాక్‌హౌస్ లాంటివి విస్తున్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, పౌల్ట్రీ గేదెల పెంపకానికి డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు సబ్మిట్ చేయాలి. అలాగే ఫార్మర్ ప్రొడ్యూజర్ ఆర్గనైజేషన్ అయిఉండాలి. ఆర్‌బిఐ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఆ కాలంలో దాదాపుగా అన్ని బ్యాంకులు నూరుశాతం లక్ష్యాలను సాధించాలి. ముఖ్యంగా బ్యాంకులలో పనిచేసే సిబ్బంది మేనేజర్ పైస్థాయిలో పనిచేసేవారి పనిమరింత సంక్లిష్టంగా మారింది. టార్గెట్లు ఒకవైపు, పనిభారం మరోవైపు, కిందిస్థాయి సిబ్బందితో తలనొప్పి, ఎక్సిక్యూటివ్ లెవెల్‌లో ఉన్న సిబ్బందికి కొత్త సాంకేతిక విషయంపై అవగాహన లేకపోవడం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లార్నింగ్, డేటా సైన్సు,అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీపై అవగాహన లేకపోవడం, పునశ్చరణ లేక అగమ్యగోచరంగా తయారైంది. వీటికితోడు క్యాష్‌లెస్ ట్రాన్స క్షన్స్అలాగే సైబర్ మోసాలకు, ఓటిపి ద్వారా నష్టపోయిన ఖాతాదారులు ప్రతిరోజూ బ్యాంకుని సంప్రదిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థికరంగనిపుణులతో తక్షణమే కమిటీ వేసి బ్యాంకింగ్ వ్యవస్థను గాడిలో పెట్టాలి. ●



**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విజయవాడ వార్త


ఎన్నారై ఆస్పత్రిలో ఈడీ సోదాలు
మెయిన్‌లో

## భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**విజయవాడ క్రైం,డిసెంబరు 2,ప్రభాతవార్త**

ఈ నెల 4న రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఆహ్వానం మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ రాజ్‌భవన్‌కు రానున్న సందర్భంగా రాజ్‌భవన్ వద్ద సిపి క్రాంతిరాణా టాటా ఆదేశాల మేరకు


**రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న దృశ్యం**

డిసిపి విశాల్‌గున్ని అన్ని శాఖల అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిపి మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నిపూర్,డిసిపి సిఎస్‌డబ్ల్యు ఏబిటిఎస్ ఉదయరాణి,ట్రాఫిక్ డిసిపి శ్రీనివారావు,ఇంటిలిజెన్స్ ఎస్‌పి యంవిఎస్ స్వామి,సిఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి,ట్రాఫిక్ ఏడిసిపి టి.సర్కార్,సిఎస్‌బి ఏసిపి కెవివియన్‌వి ప్రసాద్,ఇంటలిజెన్స్ డిఎస్‌పి మురళీధర్,సౌత్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్,ఏసిపి సిఎస్‌డబ్లు శ్రీ వాసన్,ట్రాఫిక్ ఏసిపి వెంకట నారాయణ,సెంట్రల్ తహసీల్దార్ వి.శ్రీను,ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ నుండి కె.నాగసాయి,ఆర్ అండ్‌బి నుండి మురియ శశాంక్,ఫైర్ డిపార్ట్‌మెంట్ నుండి శ్రీధర్,కమ్యూనికేషన్ ఇనస్పెక్టర్ నాగజ్యోతి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన రవిశంకర్ అయ్యన్నార్

**విజయవాడ క్రైం,డిసెంబరు 2,ప్రభాతవార్త**

ఈ నెల 7న జరుగబోయే జయహో బిసి మహాసభకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా ఇందిరాగాంధీ స్టేడియం,పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే భద్రతా ఏర్పాట్లను శుక్రవారం లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిజి రవిశంకర్ అయ్యన్నార్,విజయవాడ పోలీస్ కమీషన్ క్రాంతి రాణా టాటాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. ట్రాఫిక్‌పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తీసుకునే చర్యల గురించి పరిశీలించి,భద్రతాపరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని ఏర్పాటు చేసే భద్రతా చర్యల గురించి చర్చించి తగు సూచనలు అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిసిపి విశాల్‌గున్ని,ట్రాఫిక్ డిసిపి కె.శ్రీనావాసరావు,ఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి,సెంట్రల్ ఎసిపి ఖాదర్ భాషా,ట్రాఫిక్ ఎసిపి వెంకట నారాయణ,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిజి రవిశంకర్ అయ్యన్నార్,సిపి క్రాంతిరాణా టాటా**

# ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం వేగవంతం

**-కలెక్టర్లకు సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి ఆదేశం**

**గుంటూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాల్లో మంజూరు చేసిన ప్రభుత్వ ప్రాధాన్య భవనాలనిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఇప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని భవనాల నిర్మాణాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు.. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి స్పందన అర్జీల పరిష్కారం, జగనన్న గృహనిర్మాణాలు, ధాన్యం సేకరణ, నాడు-నేడు పనుల పురోగతి, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, గడప గడపకు మన ప్రభుత్వం, ఫ్యామిలీ డాక్టర్ విధానం, డాక్టర్ల నియామకం, భూసర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ తదితర అంశాలపై సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు.. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద గుర్తించిన ప్రాధాన్య పనులకు జారీ చేసిన ఆమోద ఉత్తర్వుల మేరకు గ్రౌడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిఅయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్నకాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేఅవుట్లలో అప్రోచ్ రోడ్ల పనులుపూర్తిచేయాలనానరు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన జగనన్నకాలనీల్లో జల్‌జీవన్ మిషన్ ద్వారా మంచి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. మనబడి నాడు-నేడు రెండో దశలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంచేయాలన్నారు.




**శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి**

ఫ్యామిలీ డాక్టర్ విధానం పటిష్టంగా అమలు చేయటానికి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని, ఖాళీలను భర్తీచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ ప్రాజెక్టులనిర్మాణం కోసం అవసరమైన చోట్ల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. స్పందన పిటిషన్లను నాణ్యతగా పురిష్కరించాల న్నారు. పరిష్కరించిన స్పందన పిటిషన్లకు సంబంధించి అప్‌లోడ్ చేసిన వివరాలతోపాటు దరఖాస్తుదారునితోపాటు తీసిన ఫొటోలు అప్‌లోడ్ చేయబడ్డాయా లేదా అనే విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారి ఎప్పటికపుడు పరిశీలించాల్సి ఉందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు.. వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలెక్టరేట్ విసి హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, పీడి డిఆర్డీఏ హరిహరనాథ్, పీడీ హౌసింగ్‌సాయినాథ్ కుమార్, ఎస్‌ఇ పంచాయతీరాజ్ బ్రహ్మయ్య, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా అధికారి మోహన్‌రావు, కలెక్టరేట్ ఎఒ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీరు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**బాపట్ల, డిసెంబర్ 2,ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి కుళాయి కలెక్షన్ ద్వారా త్రాగునీరు ఇవ్వాలని లక్ష్యంతో ప్రభుత్వం కోట్ల నిధులను మంజూరు చేసినప్పటికి పనులలో పురోగతి లేదని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారుల పై అగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా,డివిజనల్,మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ తాగు నీరు సమస్యను శాస్వతంగా పరిష్కరించాలని ప్రభుత్వం కృషి చేస్తుంటే అధికారులకారులు పట్టించుకోవడం లేదన్నారు.జల జీవన్ మిషన్ ద్వారా గత ఏడాది రూ.205.22 కోట్లతో 723 పనులు మంజూరు చేయగా అందులో కేవలం 340 పనులు మాత్రమే ప్రారంబించటం జరిగిందన్నారు. ఇటివల రూ.382.34 కోట్లతో 697 పనులు జిల్లా కు మంజూరు అయ్యాయన్నారు. ప్రతి ఇంటికి ఎంతో ప్రయోజనం కలిగే పనుల ప్రాధాన్యతను అధికారులు గుర్తించటం లేదన్నారు.దీనిపై మండల స్థాయి అధికారులు సమీక్షలు జరపాలన్నారు.అభివృద్ది పనులను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించాలన్నారు.మండలాల్లో జరిగే పనులు గురించి అధికారులు తెలుసుకోకుండా తమాషా చేస్తున్నారా అంటూ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.అదే విధంగా ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.కొన్నింటికి ప్రభుత్వ స్థలం లేదని చెప్పడంతో అమె అసహనం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించే భవనాలకు స్థలం గుర్తించాలని అదేశాలుజారీ చేశారు.ఎ401 సామాజిక మరుగుదొడ్ల భవన నిర్మానాలు జిల్లాకు మంజూరు కాగా కేవలం 209 మాత్రమే పూర్తయ్యాయని మిగిలిని వాటిని యుద్ద ప్రాధిపతిక పూర్తి చేయాలన్నారు.ఎంపిల్యాండ్స్ కింద రూ.7.87 కోట్లు నిధులు జిల్లాకు మంజూరు కాగా 75 పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం పనులు 280 మాత్రమే పురోగతి ఉండటం పై అధికారులు మండిపడ్డారు. రూ.12.16 కోట్ల నిధులతో చెపట్టే పనులు సత్వరమే పూర్తి చేయాలని అదేశించారు.జిల్లాకు 129 డిజిటల్ లైబ్రేరీలు మంజూరు కాగా కేవలం 49 భవనాలను మాత్రమే ప్రారంబించటం ఎమిటన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తోనే పనులుజరగటం లేదన్నారు.గ్రామ,వార్డుసచివాలయాలను తనీఖీ చేసిన అధికారులు సంబందిత గ్రామ కార్యదర్శులకు మెమోలు జారీ చేయాలన్నారు. పరిశీలనలో గుర్తించిన లోపాలు సరిచేసుకోవాలని తదిపరి తనీఖీలలో అదే అంశాలపై అదికారులు దృష్టి సారించాలన్నారు. డివిజన్,మండల స్థాయిలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.ఈ నెల 5వ తేది నుంచి అన్ని మండలస్థాయి అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా స్పందన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు .స్పందన అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రతి రోజు సాయింత్రం 3 నుంచి 5 గంటల వరకు సచివల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జగనన్న లేఅవుట్లలోని గృహనిర్మాణ పనులు వేగంగా జరిగేలా 50మంది లబ్ధిదారులకు ఒక మేస్త్రీని అనుసందానిస్తూ ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. నెల చివరి నాటికి పనులు పూర్తయ్యేలా లబ్ధిదారులను చైతన్య పర్చలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాస్.డిఆర్‌డిఏ పిడి బి.అర్జున్‌రావు,ద్వామా పిడి శంకర్‌నాయక్,డిపిఒ రమేష్,వివిధశాఖల అదికారులు,నాయకులు,పాల్గొన్నారు.


**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**

## విద్యార్థులకు 'జగనన్న విద్యాజ్యోతి' పుస్తకాల పంపిణీ

**ప్రత్తిపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

స్థానిక భవనం వెంకటరామిరెడ్డి జిల్లా ప్రజాపరిషత్ హైస్కూలులో శుక్రవారం టెన్త్ విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీచేశారు. ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం చదువుతున్న టెన్త్ విద్యార్థులు 145 మందికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీటిసి విప్పాల కృష్ణారెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు.. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ కాసు కృష్ణారెడ్డి, నేలపాటి సురేష్, నిమ్మగడ్డ జనార్ధనరావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో అధికార పూర్వక సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిస్పల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్,గుంటూరు నగరపాలక సంస్థ కమిటీ ఆధ్వర్యంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు గుంటూరు నగరపాలక సంస్థ కమిటి సభ్యులు కమిషనర్ కీర్తి చేకూరి సూచన మేరకు అదనపు కమీషనర్ పెద్ది రోజా ని కలసి శుక్రవారం వినతిపత్రం సమర్పించడం జరిగిందని మధుబాబు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో 4సంవత్సరాలు సెమీ క్రిస్మస్ వేడుకలు మా యూనియన్ అభ్యర్థన మేరకు సంస్థ ఆధ్వర్యంలో జరపటం జరిగిందని గత 2సంవత్సరాలు కరోనా వలన ఆ వేడుకలు జరపలేదని,ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు విజ్ఞానమందిరంలో జరిపించాలని కోరారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మిక చట్టాల వలన కార్మిక,ఉద్యోగులు ఎన్నో రకాల మేలులు పొందుచున్నారని ఆయనకు గుర్తుగా నగరపాలక సంస్థ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నగరపాలక సంస్థ కమీటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి రాయపూడి కోటిబాబు,కోశాధికారి నాగిపోగు సుమన్,ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ పాటుపడాలి

**గుంటూరు మెడికల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని హ్యాపెన్ స్వచ్ఛంధ సేవా


**ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న కాళాజాత బృందం**

సంస్థ అధ్యక్షులు టి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఎయిడ్స్ నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హ్యాపెన్ సంస్థ,ప్రభా కల్చరల్ ఆర్గనైజేషన్ కళాజాతా బృందం స్థానిక ఏటుకూరు రోడ్డులో విస్తృత ప్రచారం కల్పించారు.ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులేదని ముందస్తు జాగ్రత్తల ద్వారా నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు.ఎయిడ్స్ పై సందేహాలు సలహాలు పొందేందుకు 1097హెల్ప్‌లైన్ నంబర్ నందు సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో హ్యాపెన్ సంస్థ సిబ్బంది జయరాజు,అమ్మాజీ,భావన్నారాయణ,సురేష్,కళాజాత బృంద సభ్యులు మల్లికార్జునరావు,లక్ష్మి,కాశీనాథ్,మల్లయ్య,శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై 4న బెజవాడలో రౌండ్ టేబుల్ సమావేశం

**-ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన'**

**గుంటూరు అర్బన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

దేశంలో అత్యధిక జనాభాగా ఉన్న బీసీల అభివృద్ధిని మరచి అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10శాతం కల్పించడం దారుణమని ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక చుట్టుగుంటలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కేశన మాట్లాడుతూ విజయవాడలోని గాంధీనగర్ అలంకార్ టాకీస్ నందు


**సమావేశంలో మాట్లాడుతున్న కేశన శంకరరావు**

ఈనెల 4న డబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి విశ్రాంత న్యాయమూర్తులు,వివిధ కుల సంఘాల నాయకులు,మేధావులు పెద్దఎత్తున హాజరు కానున్నట్లు తెలిపారు.అగ్రవర్ణ పేదలకు కార్పొరేషన్ల ద్వారా వారికి ఆర్థిక చేయూత అందిస్తే తమకు అభ్యంతరం లేదని,రిజర్వేషన్ ఫలాలు పొందేందుకు వారికి ఎటువంటి అర్హత లేదన్నారు.103 రాజ్యాంగ సవరణ ద్వారా సుప్రీం కోర్టు అగ్రవర్ణ పేదలకు ఇచ్చిన 10శాతం రిజర్వేషన్ల తీర్పును పునఃసమీక్షించాలని ఇప్పటికే అనేక వినతులు అందించామన్నారు.ఈ అంశంపై రాజకీయ పార్టీలునోరు మెదపకపోవడం దారుణమన్నారు.అందుకు భవిష్యత్తు రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మరక్రాంతికుమార్,బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లే ఈశ్వరరావు,బిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్,రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు,బిసి నాయకులు బత్తుల శంకరరావు,యూత్ నాయకులు నక్కల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ పంపిణీ

సత్తెనపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త : విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్‌ను పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు, ఎంపిపి జైభూన్, విద్యా కమిటీ ఛైర్మన్ షేక్.ఖాజావలి, హెచ్‌ఎం విజయకమల, ఉపాధ్యాయులు అరుణకుమారి అందించారు. ఎంతో అనుభవం ఉన్న వారితో స్టడీ మెటీరియల్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. జీవితంలో పదవ తరగతి పునాది వంటిదన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న స్టడీ మెటీరియల్, ఇతర సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## వైకాపా ప్రభుత్వంలో గ్రామగ్రామాన అభివృద్ధి: ఎమ్మెల్యే పీఆర్కే

**విజయపురిసౌత్,డిసెంబరు 2 ప్రభాతవార్త :**

వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామగ్రామాన అభివృద్ధి జరుగుతోందని, ఇందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని విజయపురిసౌత్‌లో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ ప్రజలు సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. ఈ వ్యవస్థను పటిష్టం చేసేందుకు సచివాలయాల్లో ఎప్పుటికప్పుడు మెరుగైన వసతులను సమకూర్చుతున్నట్లు చెప్పారు. అలాగే రైతుల సమస్యలు


**జలాశయంలో చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే**

తీర్చేందుకు రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తోందన్నారు. వ్యవసాయాధికారుల సూచనలతో ప్రజలు సాగు చేసి లబ్ధిపొందాలన్నారు. అలాగే గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ప్రజలు ఇంతకు ముందులా మండల కేంద్రాల చుట్టూ తిరిగే పని లేకుండా గ్రామాల్లోనే అన్ని సమస్యలు పరిష్కారమయ్యేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**మత్స్యకారుల జీవనోపాధికి కృషి**

విజయపురిసౌత్‌లోని మత్స్యకారుల జీవనోపాధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పీఆర్కే అన్నారు. విజయపురిసౌత్‌లోని లాంచీ స్టేషన్ వద్ద గల కృష్ణా జలాశయంలో 4 లక్షల చేప పిల్లలను ఆయన విడుదల చేశారు. దీని ద్వారా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు. అలాగే మత్స్యకారుల కాలనీలో రామాలయం ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, సలహా మండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి, జడ్పీటీసీ మల్లుస్వామి, బూడిద శ్రీనివాస్ యాదవ్, పరమేశ్వరరావు, జయప్రకాష్‌రెడ్డి, మునలయ్య, వెంకటేశ్వరరెడ్డి, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## యార్డుకు 20వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు,డిసెంబర్ 2,ప్రభాతవార్త :**

గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 20,444 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 20,160 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 10,522 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 25,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.14,000నుంచి 18,000 వరకు, 273 నంబర్ రకం రూ.14,000 నుంచి రూ.20,000 వరకు, 341 నంబర్ రకం రూ.13,500 నుంచి 23,500 వరకు, తేజ రకం రూ.10,000నుంచి రూ.23,500వరకు, బాడిగి రూ.9,200 నుంచి 25,000వరకు,తాలురకం రూ.6,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

# అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సిఎం జగన్‌దే: కోనా

**కర్లపాలెం,డిసెంబర్2,ప్రభాతవార్త:** సమాజంలో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు.మండల పరిదిలోని పెద్దగొల్లపాలెం పంచాయితీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న కోనా రఘుపతికి గ్రామ మహిళలు,యువకులు,నాయకులు,పూలమాలలు,హారతీలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కోనా మాట్లాడుతూ బీసిలు అంటే వెనుకబడిన వారు కాదని సమాజానికి వెన్నుముఖ వంటివారన్నారు.అటువంటి వారికి గొప్ప ప్రాధాన్యత ఇచ్చినఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు.అంతే కాకుండా అర్హత ప్రామాణికంగా అందరికి సంక్షేమ పథకాలను అందించామన్నారు. పెద్దగొల్ల పాలెం పంచాయితి అంతర్గత రహాదారులు విద్యుత్ స్తంబాలు తాగునీటి కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి వేణుగోపాల్‌రెడ్డి,ఎంపిపి వనజ,సర్పంచ్ నాని,మండల పరిషత్ ఉపాధ్యక్షులు సుబ్బారావు,సర్పంచ్‌లు అదాం కరుణకుమారి, శ్రీనివాస్‌రెడ్డి,నాగాంజనేయరెడ్డి,ఎంపీటీసిలు వైసిపి నాయకులు,సత్యనారాయణరెడ్డి,దరే ్యంధ్ర సాగర్, బెనర్జీ,అరు ్జన్‌రెడ్డి, వీరయ్య, పరమానందకుమార్,మంగళూరు శివారెడ్డి,పాల్గొన్నారు.



# పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత సిఎం జగన్‌దే

## -మంత్రి మేరుగ నాగార్జున

**రేపల్లె, డిసెంబర్ 2,ప్రభాతవార్త:** బాపట్ల సబ్ డివిజన్ మూడు సర్కిల్ కార్యాలయాలను, 11పోలీస్ స్టేషన్లను కలిపి రేపల్లె సబ్ డివిజన్ నూతనంగా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. గురువారం రేపల్లె సబ డివిజన్ కార్యాలయాన్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి వర్యులు మేరుగ నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ సంయుక్తంగా ప్రారంభించారు. మంత్రి మేరుగనాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి బాపట్ల జిల్లా చేయడం వల్ల ప్రజలకు పాలన చేరువ చేయడం జరిగిందన్నారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గాలకు రెవెన్యూ పోలీసు డివిజన్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. బాపట్ల జిల్లాలో ఎస్పీ వకుల్ జిందాల్ శాంతిభద్రతలను సమర్ధవంతంగా కాపాడుతున్నారన్నారు. సబ్ డివిజనల్ ఆఫీసర్గఆ మురళీకృష్ణను నియమించడం జరిగిందన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మాట్లాడుతూ ఇంతకు ముందు రేపల్లె ప్రాంత ప్రజలు తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడానికి బాపట్ల వరకు వెళ్ళవలసి వచ్చేదని,దీని వల్ల సామాన్య ప్రజలకు ఎంతో ఇబ్బందిగా ఉండేదని, ప్రస్తుతం నూతన జిల్లా ఏర్పాటు వల్ల సమస్య తీరిందన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు, టి.మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# 8న మాజీ సీఎం చంద్రబాబురాక

**పొన్నూరు, డిసెంబర్ 2,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు ఈ నెల 8వ తేదీన పొన్నూరు రానున్నట్లు జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. చంద్రబాబునాయుడు పొన్నూరుకు వస్తున్న నేపథ్యంలో సభాస్థలిని ఆయన పరిశీలించారు. ఐలాండ్ సెంటర్‌లోని శివయ్య హోటల్ ఎదురుగా ఉన్న స్థలంలో బహిరంగ సభ నిర్వహించేందుకు స్థలాన్ని పరిశీలించారు. రాత్రికి పొన్నూరులోనే చంద్రబాబునాయుడు బస చేయనున్న నేపథ్యంలో పరంధయ్య పంక్షన్ హాలును పరిశీలించారు. శ్రావణ్‌కుమార్ వెంట మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు,పఠాన్ అహ్మద్‌ఖాన్ తదితరులున్నారు.



# ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు

**పొన్నూరు, డిసెంబర్ 2,ప్రభాతవార్త:** సిపిఎస్ రద్దుకై ఉద్యోగులు విజయవాడ ముట్టడించిన నాటి నుంచి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై ముఖ్యంగా మరీ ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఇది సరైన విధానం కాదన్న విషయాన్ని వైకాపా ప్రభుత్వం గురి్తంచాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. బోధనేతర విధుల నుండి మినహాయింపు అడిగితే దశాబ్దాలుగా ఉపాధ్యాయులచే నిష్పక్షపాతంగా నిర్వహించే ఎన్నికలు, జనగణన విధులకు స్వస్థిచెప్పడం ద్వారా వైకాపా మరోసారి ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడడమేనన్నారు. అన్నపూర్ణ, జెఎన్‌వి, నాడు-నేడు పర్యవేక్షణలకు బోధనేతర సిబ్బందిని కేటాయించమని కోరిన ఉపాధ్యాయులకు వీటిపై మినహాయింపు ఇవ్వకపోవడం ప్రభుత్వ కపట వైఖరిని తెలియజేస్తుందన్నారు. ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులను కొనసాగించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల విధులకు వాలంటీర్లను ఉపయోగిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలా శ్రీను, అంబటి శ్రీను, అందె ఫణిబాబు, తోట సాంబయ్య,దిలీప్‌కుమార్, యరసాని మునలయ్య తదితరులున్నారు.



# 5న హనుమత్ మహాయజ్ఞం

**పొన్నూరు, డిసెంబర్ 2,ప్రభాతవార్త:**

ఈ నెల ఐదవ తేదీన శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారికి హనుమద్వ్రత మహోత్సవం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను స్థానిక కార్యాలయంలో శుక్రవారం వివరించారు. ఈసారి నక్షత్ర హోమకుణ్డాత్మక హనుమత్ మహాయజ్ఞం జరుగుతుందన్నారు. ఏకాహ్నిక దీక్షతో 58మంది దంపతులచేత 27మహోమకుండములతో ఈ మహాయజ్ఞాన్ని వైఖానస ఆగమ శాస్త్ర రీత్యా నిర్వహించనున్నట్లు చెప్పారు.4వ తేదీన విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, తదితర పూజా కార్యక్రమాలు ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 5వ తేదీ ఉదయం 3గటలకు సుప్రభాతసేవ, 4గంటలకు పంచామృత స్నపన, 6గంటలకు స్వామివారికి అలంకరణ, 9గంటలకు 108మంది దంపతులచే హనుమత్ వ్రత కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనువారు రూ.1,116చెల్లించి రశీదు పొందాలన్నారు. పూజా ద్రవ్యములను దేవస్థానము వారు సమకూరుస్తారని చెప్పారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



బాపట్ల జిల్లా వార్త
• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల



# సమగ్రశిక్ష కార్యాలయంలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**బాపట్ల, డిసెంబర్2,ప్రభాతవార్త:**

బాపట్ల జిల్లాలోని ప్రభుత్వ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హులైన ప్రధానోపాధ్యాయులు,స్కూల్ అసిస్టెంట్‌ల నుంచి సమగ్రశిక్ష కార్యాలయంలో ఖాళీగాఉన్న పోస్టులకు ధరఖాస్తు ను ఈ నెల 10వ తేది లోపు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాదికారి పివిజే రామారావు తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమగ్రశిక్ష కార్యాలయంలో కమ్యూనిటి మొబలైజేషన్ అధికారి-1,అసిస్టెంట్ ఐఈ కోఆర్డినేటర్-1,అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి=1,అసిస్టెంట్ ప్రోగ్రామ్ అధికారి-1,అసిస్టెంట్ అకడమిక్ మానటరింగ్ అదికారి(ఉర్దూ)-1 ఉన్నాయన్నారు. పోస్టులకు దరఖాస్తులను ఈ నెల 10వ తేది సాయింత్రం 5 గంటలలోపు అందించాలన్నారు. సంబందిత అధికారుల ధృవీకరణ దరఖాస్తులను విద్యాశాఖాధికారి,ఎస్స్ అఫీషియా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సమగ్ర శిక్ష కార్యాలయంలో అందించాలన్నారు.ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు విడివిడిగా దరఖాస్తులను అందించాలని ఆయన తెలిపారు.

# యువతలో సృజనాత్మకతను పెంపొందించేందుకు కళలు దోహదం

**బాపట్ల, డిసెంబర్ 2,ప్రభాతవార్త:**యువతలో దాగియున్న సృజనాత్మకత పెంపోందెందుకు కళలు దోహద పడతయాని సాంఘీక సంక్షేమశాఖ మ ంత్రి మేరుగ నాగార్జున అన్నారు.స్థానిక వ్యవసాయకళాశాలలోని బివినాద్ అడిటోరియంలో యువజన సర్వీసుల శాఖ అధ్వర్యంలో జిల్లా యువజనోత్సవ పోటీలనను శుక్రవారం ప్రారంబించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మేరుగ నాగార్జున,మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతిలు తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ అంటే కూచిపూడికిపెట్టిందిపేరన్నారు.పోటీలలో గెలుపు ఓటములుసహాజమని గెలిచిన వారికంటే ఓడిన వారు మరింత ఎదగడానికి ఉపయోగపడు తుందన్నారు. మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ యువత చదువుతోపాటు కళల అవస యకతను తెలుసుకుని వాటని నేర్చుకో వాలన్నారు. కళల ద్వారా భారతజాతీ ఔనత్యానిన ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి.వెంకటనారాయణ మాట్లాడుతూ యువజనోత్సవాల్లో నిర్వహించే పోటీలకు253 మంది రిజిస్టేషన్ చేసుకున్నారన్నారు.యువత దైనందికజీవితంలో కళలను కూడా అలవర్చుకోని అనందంగా జీవించాలన్నారు.ఈ పోటీలలో జానపద నృత్యాలు,జానపద గీతాలు,ఏకాకిక కూచిపూడి,భరతనాట్యం,మణిపురి,మృదంగం, తభల,ఎలక్యూషన్, మోడరన్‌సాంగ్ ,మోడరన్ డ్యాన్స్,మోనో యాక్షన్,పెయింటింగ్,క్విజ్,ఫ్యాన్సీ డ్రస్ మొదలైన అంశాలపై పోటీలనునిర్వహించటం జరుగుతుందన్నారు. గెలుపోందిన వారికి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్‌డీన్ జి.రామచంద్రరావు,కె.ఎస్ఎస్ ప్రసాద్,యువజనసర్వీసుల శాఖ సిబ్బ ంది,విద్యార్ధినీ,విద్యార్ధులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున

# బాపట్లలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం

## -నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి 'వేగేశన'

**బాపట్లరూరల్,డిసెంబర్02,ప్రభాతవార్త:** ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను తెలుసుకుని తెలుగుదేశం పార్టీ తరుపున వారికి అండగా నిలవడానికి చెపట్టిన కార్యక్రమమే ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం అని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు.జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా చెపట్టిన ఇదేమి ఖర్మ మన రా ష్ట్రానికి కార్యక్రమాన్ని శు క్రవారం పట్టణంలోని 9వ వార్డు చిల్లరగోల్ల పాలెంలో ప్రారంబించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మకు వార్డు ప్రజలు పూలమాలు,హారతీ తో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ పార్టీ నాయకులు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారాన్ని అందజేయటం జరుగుతుందన్నారు. నాటి టిడిపి జనరంజక పాలనకు నేటి వైసిపి ఆరాచక పాలనకు గల తేడా ను ప్రతి ఒక్కరికి వాస్తవాలను వివరిస్తూ వారిలోఒ అవగాహన కల్పిస్తున్నామన్నారు.ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి సమస్యలను తెలియజేస్తూ ఈ ప్రభుత్వ తీరుతో విసిగిపోయామని వారి అభిప్రాయలను తెలియజేస్తున్నారన్నారు. ప్రజలకు ఎప్పుడూ అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే నన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా ఈప్రభుత్వానికి బుద్ది చెప్పి మరళా చ ంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి 14 సమస్యల పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ,మానం విజేత,పల్లం సరోజిని,హైమావతి,జీవన్,గొలపల శ్రీనివాసరావు,కొల్లూరి వెంకటరావు,విన్నకోట వీరయ్య నాయుడు,జిట్టా ప్రమీలా రాణి,వార్డు ప్రజలు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



ఇదేమి ఖర్మ కార్యక్రమంలో ప్రజల అభిప్రాయాలను అడిగి తెసుకుంటున్న నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - విద్యాకమిటి ఛైర్‌పర్సన్ అరుణ

**పొన్నూరు, డిసెంబర్ 2,ప్రభాతవార్త:** విద్యార్థులు శ్రద్ధగా చదివి రానున్న పదోతరగతి పరీక్షల్లో మంచి మార్కులు, ఉత్తీర్ణత సాధించాలని విద్యాకమిటి ఛైర్‌పర్సన్ పి.అరుణ కోరారు. మండల పరిధిలోని చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జగనన్న విదా ్యజ్యోతి(స్టడీ మెటీరియల్)పుస్తకాలను అందజేశారు. అరుణ మాట్లాడుతూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మండలంలో మన పాఠశాలను నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన జాబితాలో ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన సలహాలు, సందేహాలను నివృత్తి చేస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అడపా పద్మలత, విద్యాకమిటి సభ్యులు ఎ.పద్మావతి, డి.ధనలక్ష్మి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా మహా కుంబాభిషేక మహోత్సవాలు

**పొన్నూరు, డిసెంబర్ 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పెద్దేటమ్మ అమ్మవారి ఆలయ పున : ప్రతిష్ఠా మహోత్సవం, మహా కుంబాభిషేక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు కార్యక్రమంలో భజరంగ్ సిఈవో అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పెద్దేటమ్మ తల్లి ఆశీస్సులతో ఇంతటి మహా పుణ్యకార్యక్రమంలో భాగస్వామి కావడం తన అదృష్టమని చెప్పారు. సుమారు మూడు శతాబ్దాలకు పూర్వం తమ పూర్వీకుల హయాంలో నిర్మితమైన పెద్దేటమ్మ తల్లి పీఠాన్ని నేడు తిరిగి ఈ తరంలో పున :ప్రతిష్ట గావించడం ఎంతో శుభపరిణామమన్నారు. పూర్వీకుల ఆశయాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా ఆలయ పున : ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వర్తమాన కాల పరిస్థితులకు అనుగుణంగా జీవిస్తున్న మనిషి తన పుట్టుపూర్వోత్రాలను, సంస్కృతి, సంప్రదాయాలను విస్మరిస్తూ వేగంగా పరిగెత్తుతుడున్నాడన్నారు. ఇది ఎంత మాత్రం సమర్ధనీయం కాదన్నారు. తమ పూర్వీకుల ఆచార వ్యవహారాలను, సంస్కృతి సంప్రదాయాలను తప్పనిసరిగా పాటించి, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత వర్తమాన సమాజంపై ఉందన్నారు. గ్రామ ప్రజలంతా సమిష్టిగా భాగస్వామ్యం వహిస్తూ, ఐక్యంగా ఇలాంటి ఉత్సవాలను జరుపుకోవడం హర్షణీయమన్నారు. అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ వేడుకలు జరగడం సంతోషంగా ఉందని చెప్పారు. తొలి రోజు పూజా కార్యక్రమాలు మంగళవాయిద్యంతో దేవత అనుజ్ఞ విఘ్నేశ్వరపూజతో ప్రారంభించారు.



# గ్రామాభివృద్ధిపై ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలి

## - ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ

**పొన్నూరు, డిసెంబర్ 2,ప్రభాతవార్త:**

గ్రామాభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిపెట్టి అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రామాభివృద్ధి ప్రణాళికల తయారీ శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పంచాయితీలలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆయా శాఖల వద్ద ఉన్న నిధులను ప్రాధాన్యతా క్రమంలో ఖర్చు చేసే విధంగా చూడాలన్నారు. ఎంపిటిసిలు, సర్పంచులు గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయడం కోసం అధికారులను సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు విధులు, నిధులు తదితర అంశాలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం తదితరులున్నారు.

# క్లెయిములు సత్వరమే పరిష్కరించాలి

## - నియోజకవర్గ ఓటు నమోదు అధికారి హరిహరనాథ్


**పొన్నూరు, డిసెంబర్ 2,ప్రభాతవార్త:** బియల్వోలు ఓటుకు సంబంధించిన క్లెయిములను సత్వరమే పరిష్కరించే విధంగా శ్రద్ధపెట్టాలని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గస్థాయి బిల్వోలు, ఎఈఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వీప్ కార్యక్రమాన్ని అన్ని కళాశాలల్లో నిర్వహించి అర్హులైన వారందరికీ ఓటు ఇవ్వాలన్నారు. అర్హులైనవారిని రిజిస్ట్రేషన్ చేసుకొనే విధంగా చైతన్యం తేవాలన్నారు. ప్రతి బియల్వో రోజు వారి రిపోర్టును కార్యాలయంలో అందజేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. డబుల్ ఓటర్లు, మైగ్రేషన్, మరణించిన వారి ఓటర్లను తొలగించేందుకు శ్రద్ధ పెట్టాలన్నారు. అర్హులైన యువత ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందే విధంగా వారిలో అవగాహన తేవాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా కానీ, శని, ఆదివారాల్లో నిర్వహించే ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం ద్వారా కానీ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జనవరి 5వ తేదీన ఓటర్ల తుది జాబితా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బియల్వోలు, సూపర్‌వైజర్లు, ఎఈఆర్వోలు ఓటర్ల జాబితా తయారీపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. సమావేశంలో తహశీల్దార్లు ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్, రత్నం, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, డిప్యూటీ తహశీల్దార్లు సివిఎల్ ఫణికుమార్, ప్రణతి, యన్.వాసు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక కర్షకుల కోసం కృషి చేసిన మహోన్నతుడు

## జి.వి.కృష్ణారావు

**తెనాలి, డిసెంబర్ 2, ప్రభాత వార్త :** ప్రజల కోసం, కార్మిక, కర్షకుల కోసం తెనాలి డివిజన్లో జీవితాంతం నిరంతరం కృషి చేసిన మహోన్నతుడు జీవి కృష్ణారావు అని ఏఐటియుసి తెనాలి అధ్యక్షులు గురుబ్రహ్మం అన్నారు. తెనాలి సిపిఐ కార్యాలయంలో ఏఊటీయుసీ తెనాలి ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ప్రజా గాయకుడు జీవి కృష్ణారావు వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సభకు ఏఐటియుసి మాజీ అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. గురుబ్రహ్మం తన ప్రసంగంలో తెనాలి ప్రాంతంలో జి.వి.కృష్ణారావు ఏఐటియుసి రాష్ట్ర నాయకులుగా, జిల్లా సిపిఐ కార్యదర్శిగా నెలనెలా అన్ని్నపరజా సంఘాల వారిని కలిసి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారన్నారు. తెనాలి మిల్లు ఓనర్స్ కూడా కృష్ణారావు సలహాలు తీసుకుని కార్మికుల జీతభత్యాలను పెంపుదల చేశారన్నారు. అసంఘటిత కార్మికులను ఐక్యం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జీవి స్పూర్తితో నేటి యువతరం ్రపజల కోసం పని చేసే నాయకులుగా ఎదగాలన్నారు. అధ్యక్షత వహించిన బొల్లిమంత కృష్ణ మాట్లాడుతూ రేయనక, పగలనక, ఏక్షణమైనా, కార్మికులకు సమస్యలు ఉన్న పార్టీ ఎఐటియుసి కార్యక్రమాల్లో పాల్గొనేవారన్నారు. ఆయన రాకతో వేల సంఖ్యలో కార్మికులు కార్యక్రమాల్లో పాల్గొనేవారని చెప్పారు. పోస్టల్ నాయకులు యు.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా గాయకుడు జీవి కృష్ణారావును స్పూర్తిగా తీసుకుని సిపిఐ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెనాలి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు జీవికే జీవిత విశేషాలను, పార్టీలో చేసిన సేవలను వివరించారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. సభలో ఎం.శ్రీకాంత్ స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గాయకులు విప్లవ గేయాలు ఆలపించారు. సభా ప్రాంగణంలో జీవి కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు పలికారు. సభలో ఎఐటీయూసి నాయకులు మునిపల్లి శ్రీకాంత్, కొరియో గ్రాఫర్ శశికిరణ్, జి.వి.ఎస్.రాంబాబు, జి.వెంకటేశ్వరరావు, కె.మహేష్, కె.సురేష్‌బాబు, కె.సత్యశివరావు, ఎం.సుధాకర్, కె.ప్రవీణ్‌కుమార్, ఎస్.అనిల్‌కుమార్, శ్రీధర్, డప్పుల దళం నాయకులు రవి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంత ప్రజల కోసం మ్యాక్సీకేర్ ఉచిత వైద్య సేవలు

**నరసరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మ్యాక్సీ కేర్ సాయి తిరుమల హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకట్రామయ్య ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలం లోని పమిడిపాడు గ్రామంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి 200 మంది హాజరయ్యారు. డాక్టర్ వై.శ్రీహర్ష, డాక్టర్ ఎం.గౌతమ్, డాక్టర్ శంకర్‌లు బిపి, షుగర్, ఇతర వైద్య పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి



ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ వై.శివప్రదీప్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనారోగ్యంతో బాధ పడుతున్నవారికి తమ మ్యాక్సీ కేర్ సాయి తిరుమల హాస్పటల్ సేవలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అన్నివర్గాల ప్రజలకు తమ వైద్యశాలలో పరీక్షలు, వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలు, ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఛైర్మన్ డాక్టర్ వై.వెంకట్రామయ్య తెలియజేశారు.

## ప్రభుత్వ తీరును ప్రజలు వ్యతిరేకిస్తున్నారు

### : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ తీరును ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, ప్రజా వ్యతిరేకతతో ప్రభుత్వం కూలిపోతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో కార్యక్రమ నిర్వహణకు ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జిలు షెడ్యూల్



ఇవ్వడం జరిగిందన్నారు. రెండు రోజులుగా పార్టీ నాయకులు సమావేశాల నిర్వహణ, గోడ పత్రికల ఆవిష్కరణ జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఎన్నో కష్టాలు పడుతున్నారని డాక్టర్ అరవింద్‌బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపాటి రాము, గోనుగుంట్ల కోటేశ్వరరావు, కొల్లి బ్రహ్మయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్‌లో క్రికెట్ టోర్నమెంట్

**నరసరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త : ఈశ్వర్** ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మూడవ రోజు దాదాసాహెబ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శివనాగేశ్వరరావు, కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, డైరెక్టర్ షరీఫ్, కార్యదర్శి కరీమ్ పోటీలను ప్రారంభించారు. శ్రీచైతన్య కళాశాల జట్టు, శాంతినికేతన్ కళాశాల జట్టు పోటీ పడగా శాంతినికేతన్ జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో శ్రీచైతన్య కళాశాల జట్టు, విజ్ఞానభారతీ జూనియర్ కళాశాల జట్లు పోటీ పడగా శ్రీచైతన్య జూనియర్ కళాశాల జట్టు (పిడుగురాళ్ళ) విజయం సాధించింది. మూడవ పోటీలో పిడుగురాళ్ళకు చెందిన శ్రీచైతన్య కళాశాల జట్టు, చిలకలూరిపేటకు చెందిన విజ్ఞానభారతీ కళాశాల జట్టు పోటీ పడ్డాయి. ఈ పోటీలో శ్రీచైతన్య జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది.

## పల్లెగుంతలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం

### మాజీ శాసనసభ్యుడు యరపతినేని

**గురజాల, డిసెంబరు 2 ప్రభాతవార్తః** టీడీపీ ఆధ్వర్యాన మండలంలోని పల్లెగుంతలో ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. మన రాష్ట్రానికి అతి పెద్ద కర్మ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానుల అంశంతో అమరావతి రాజధాని ప్రాంత రైతులను ఎంతో భయభ్రాంతులకు గురి



చేస్తున్నారన్నారు. రైతులు భూములిచ్చిన పాపానికి ఇదేం కర్మ అని వాపోతున్నారన్నారు. సరైన రోడ్డు కూడా వేయలేని చేతకాని ప్రభుత్వం వైసీపీ అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో 9 ఫ్యాక్షన్ హత్యలు జరిగాయన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వైసీపీ ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

**గురజాల, డిసెంబరు 2 ప్రభాతవార్తః** పట్టణ శివారులోని పంట పొలాల్లో పేకాట స్థావరంపై పట్టణ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని రూ. 29 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

## మాచర్ల మునిసిపల్ చైర్మన్‌గా రఘురామిరెడ్డి ప్రమాణ స్వీకారం

### - హాజరైన ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, డిసెంబరు 2 ప్రభాతవార్తః**

మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు లిఖితపూర్వకంగా ప్రకటించిన విషయం విధితమే. దీంతో వైస్ చైర్మన్‌గా ఉన్న బోయ రఘురామిరెడ్డి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాయలంలో రఘురామిరెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత విప్, శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి



వెంకట్రామిరెడ్డిలు హాజరై రఘురామిరెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు ఎమ్మెల్యే పీఆర్కే, వెంకట్రామిరెడ్డి, రఘురామిరెడ్డిలను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తురకా కిషోర్, పోలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

**మాచర్ల క్రైం, డిసెంబరు 2 ప్రభాతవార్తః**

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మాచర్ల పట్టణ శివారులోని సప్తగిరి టౌన్ షిప్ వద్ద చోటుచేసుకుంది. మండలంలోని కంభంపాడు గ్రామానికి చెందిన రెక్కల అంజిరెడ్డి తన భార్య లక్ష్మితో కలిసి ద్విచక్రవాహనంపై పలు పనుల నిమిత్తం మాచర్ల పట్టణానికి వస్తున్నాడు. మార్గ మధ్యంలోని సప్తగిరి టౌన్‌షిప్ వద్దకు రాగానే ఎదురుగా కారు రాకా ఇరు వాహనాలు ఢీకొన్నాయి. ఈ



సంఘటనలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలు కావడంతో వీరిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని వారిని పరామర్శించారు. కాగా వైద్యులు క్షతగాత్రులను పరీక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరుకు రిఫర్ చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## రావిపాడు గ్రామానికి రూ.34 కోట్ల అభివృద్ధి, సంక్షేమం అందించాం

### : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని రావిపాడు గ్రామానికి రూ.34 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.24 కోట్లు గ్రామస్తులకు అందించామన్నారు. ఈ మొత్తం నగదును నేరుగా వారి ఖాతాలలోకి ప్రభుత్వం జమ చేసిందన్నారు. అదే విధంగా మరో రూ.10 కోట్లతో గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు రెండు, సచివాలయాలు రెండు, ఆర్‌బికేలు రెండు, మిల్క్ చిల్లీ సెంటర్-1 ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా గ్రామంలోని రెండు పల్లెల్లో మంచినీటి సమస్యలను పరిష్కరిస్తున్నా



మన్నారు. పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా ఇంటింటికి కుళాయి కనెక్షన్ అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలియజేశారు. గ్రామంలో 675 మందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చామని, మరో 50 మందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ టిడిపి నిర్వాకం వలనే పూర్తి కావడం లేదన్నారు. ప్రతిపక్ష టిడిపి పనిలేని, పస లేని విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆరోపించారు. కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## 4న ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాల ఆవిష్కరణ

**నరసరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త : నర**సరావుపేట కళావేదిక ఆధ్వర్యంలో ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం 4వతేదీన టౌన్‌హాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు కళావేదిక అధ్యక్షులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, బి.ఆర్.సుశీల్‌కుమార్, దుర్గాబాబు, స్వర్ణ చిన్నరామిరెడ్డి, అయ్యప్పరాజు తదితరులు తెలియజేశారు. శుక్రవారం టౌన్‌హాల్లో



నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ విగ్రహాల ఆవిష్కరణకు పట్టణానికి చెందిన డాక్టర్ చారులత రూ.లక్షకు పైగా విరాళం అందజేశారని కళావేదిక తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మొత్తం విగ్రహాల ఏర్పాటుకు రూ.6 లక్షల వ్యయం అవుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నరసరావుపేటలో ప్రతిష్ఠాత్మకంగా గానగంధర్వులు ఘంటసాల వెంకటేశ్వరరావు, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాలను కలలకు వేదిక అయిన నరసరావుపేటలో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. విగ్రహాల ఆవిష్కరణకు సాలూరి కోటేశ్వరరావు, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఆర్డీవో ఎం.శేషిరెడ్డి హాజరౌతారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## డిసెంబర్ 7న అరుణాచలానికి ప్రత్యేక బస్ సర్వీస్

**నరసరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** నరసరావుపేట ఆర్టీసీ డిపో నుండి పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక బస్ సర్వీసులను నడపనున్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలియజేశారు. ఈ నెల 7వతేదీన అరుణాచలం గిరి ప్రదక్షిణ కొరకు స్పెషల్ హైటెక్ బస్ సర్వీస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక బస్ సర్వీసులు డిసెంబర్ 5వతేదీ రాత్రి 10 గంటలకు నరసరావుపేటలో ప్రారంభమై శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం, గోల్డెన్‌టెంపుల్ దర్శించుకుంటూ అరుణాచలం వెళ్తుందన్నారు. తిరిగి 7వతేదీ సాయంత్రం అక్కడి నుండి బయల్దేరి 8వతేదీ ఉదయం 4 గంటలకు నరసరావుపేట డిపోకు చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలియజేశారు. ఒకొ క్కరికి టిక్కెట్ ధర రూ.2750లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి కోరారు.

## జస్ట్ డయల్ సంస్థకు తిరుమల విద్యార్థుల ఎంపిక

**నరసరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు 20 మంది హైదరాబాద్‌కు చెందిన జస్ట్ డయల్ సంస్థ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో వివిధ బ్రాంచ్‌ల నుండి



మొత్తం 200 మంది విద్యార్థులు వ్రాత పరీక్షల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రూప్ డిస్కషన్స్, పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి 20 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వారికి వార్షిక వేతనం రూ.2.76 లక్షలు ఉంటుందని తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, అధ్యాపకులు అభినందించారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**నరసరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**

ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలో వివిధ స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆధ్వర్యంలో డైరెక్టర్లు ఏపివి నవీన్‌కుమార్, ఇందిరా, హరిత ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ డిసెంబర్ 2న ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వికలాంగుల కోసం ప్రత్యేకంగా మానసిక వికలాంగుల పరిశోధన పునరావాస కేంద్రం ఇంటిగ్రేటెడ్ హై స్కూల్‌గా ప్రారంభించడం జరిగిందన్నారు. డిసెంబర్ 3న ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 8న జిల్లాలోని వికలాంగులందరికీ ఎస్ఎస్ఎన్ కళాశాల నందు ఆటల పోటీలు జరుగుతాయని తెలిపారు. సమాజంలో సాధారణ విద్యార్థులతో పాటు వికలాంగ విద్యార్థులకు సమానత్వం కల్పించాలని ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని డైరెక్టర్ ఇందిరా తెలియజేశారు.

## పేదలకు నూతన వస్త్రాల పంపిణీ

**నరసరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని స్థానిక క్రిష్టియన్‌పాలెంలో సెమీ క్రిస్మస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చర్చి నందు ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ ఎస్.సి.సెల్ నాయకులు కందుల ఎజ్రా, చిన్న, మోషే, ప్రభాకర్ తదితరులు పర్యవేక్షించి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి మిఠాయిల ను పంచిపెట్టారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు



క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నాయకత్వంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీస్తు సందేశం అందరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. స్థానికులు కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డిని ఘనంగా సత్కరించారు.

## సమస్యల పరిష్కారానికే 'గడప-గడపకు మన ప్రభుత్వం'

### : ఎమ్మెల్యే బొల్లా

**నూజెండ్ల, డిసెంబర్2, ప్రభాతవార్త:** గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మండలంలోని దాట్లవారిపాలెం గ్రామంలో శుక్రవారం పర్యటించారు. గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మండల స్థాయి అధికారులు, సిబ్బంది, నాయకులతో కలసి ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి



ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. సమస్యలు పరిష్కరించేందుకే గడప-గడపకు మన ప్రభుత వ్ం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనంతగా నిధులు మంజూరు చేశామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, వినుకొండ మార్కెట యార్డు వైస్ ఛైర్మన్ కొమ్మిరిశెట్టి రామారావు, నూజెండ్ల, ఐనవోలు సొసైటీ ఛైర్మన్లు పొట్లపల్లి పిచ్చిరెడ్డి, పారా వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలతో విద్యార్థుల్లో పోటీతత్వం.'

**వినుకొండ, డిసెంబర్2, ప్రభాతవార్త:** విద్యార్థులు సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా సబ్జెక్టుపై ఆసక్తి, పోటీతత్వం ఏర్పడుతుందని గీతమ్స్ గ్లోబల్ మైండ్స్ స్కూల్ హెచ్‌ఎం సూర్యనారాయణ అన్నారు. స్థానిక మెయిన్ బజారులోని ఆ స్కూల్ నందు ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5



నుంచి 8వ తరగతి విద్యార్థులకు సైన్స్ ఒలంపియాడ్ పరీక్ష శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాలి

### -పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు జీ.వీ పిలుపు

**వినుకొండ, డిసెంబర్2, ప్రభాతవార్త:** వైకాపా అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీపై ఉందని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. తెదేపా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను తెదేపా నాయకులతో కలసి



జీ.వీ పట్టణంలోని 5వ వార్డు విద్యానగర్‌లో ఆవిష్కరించారు. అనంతరం వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జీ.వీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి పలు విమర్శలు చేశారు. రాష్ట్రాన్ని వైకాపా పూర్తిగా నాశనం చేసిందన్నారు. దుర్మార్గ పాలన చేస్తూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. వైకాపా ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్యవంతులై బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా

**శావల్యాపురం, డిసెంబర్2, ప్రభాతవార్త:** కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన మండలంలోని కారుమంచి గ్రామం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలెం గ్రామానికి చెందిన కూలీలు సుబాబుల్ చెట్లు నరికే కూలీ పనుల నిమిత్తం వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి.

## 'చెత్తసంపద కేంద్రం క్లాత్‌మిత్రుల సమస్యల పరిష్కారానికి కృషి'

**నూజెండ్ల, డిసెంబర్2, ప్రభాతవార్త:** చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం క్లాత్ మిత్రుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని మండల ప్రత్యేకాధికారి రవిబాబు అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన నూజెండ్లలో ఆ సభ్యులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గృహ నిర్మాణ



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపిడివో) జిలానీబాషా, ఈవోపిఆర్డి, హౌసింగ్ ఏఈ, కార్యదర్శి రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**నూజెండ్ల, డిసెంబర్2, ప్రభాతవార్త:** మండలంలోని ముకెళ్ళపాడు గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా







జరిగింది. వైకాపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులు గ్రామస్తులపై నియోజకర్గం ప్రజలపై మెండుగా ఉండాలని ప్రార్థించారు. అభయ ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా అభయాంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్టాపనలో పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు పూజలు చేశారు.

## భావన కళాశాల ఆధ్వర్యంలో విద్య, ఉపాధి అవకాశాలపై సదస్సు

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**

భావన ఐఐటి అకాడమి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక టౌన్‌హాల్లో విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జి.రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. డైరెక్టర్లు చేకూరి కోటేశ్వరరావు, మైనీడి శ్రీనివాసరావు, సి.హెచ్.పుల్లారావులు పర్యవేక్షించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నవల రచయిత యండమూరి వీరేంద్రనాథ్ హాజరయ్యారు.



ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలో పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. క్రమశిక్షణతో, ఏకాగ్రతతో చదువుకుంటే ఎటువంటి పెద్ద లక్ష్యాన్ని అయినా సాధించవచ్చున్నారు. తల్లిదండ్రులకు, కళాశాలకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తెచ్చే విధంగా మన అనుకునేవారు గర్వపడే విధంగా ఉన్నత స్థానాలకు ఎదగాలని యండమూరి వీరేంద్రనాథ్ సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హీరో సాయితేజ్ కొత్తచిత్రం స్టార్ట్

సుప్రీమ్ హీరో సాయితేజ్ హీరోగా ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై బాపినీడు సమర్పణలో సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మాతగా కొత్త చిత్రం శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది.. జయంత్ పానుగంటి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత బాపినీడు



బోగవల్లి కెమెరా స్విచ్చాన్ చేశారు.. హీరో సాయితేజ్ క్లాప్ ఇచ్చారు. హీరో సాయితేజ్ తల్లి విజయ దుర్గ, నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ సతీమణి విజయలక్ష్మి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. బుచ్చిబాబు సానా సహా పలువురు ప్రముఖులుపాల్గొన్నారు..ఈసందర్భంగా చిత్ర నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, సాయితేజ్‌తో మా నిర్మాణ సంస్థకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. అదే అనుబంధతో ఇపుడు ఆయన మా బ్యానర్‌లోమరోసినిమా చేస్తున్నారని అన్నారు. ఈచిత్రానికి జయంత్ పానుగంటి దర్శకుడిగా పరిచయం అవుతున్నారని తెలిపారు. అన్నివర్గాల ప్రేక్షకులు మెచ్చేలా సినిమాను ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుందని, త్వరలోనే సినిమాలో ఇతర నటీనటులు,సాంకేతిక నిపుణుల వివరాలను తెలియజేస్తామని అన్నారు.

# మనసును హత్తుకునే ఓ తల్లి కథ 'విట్‌నెస్'

పారిశుధ్య కార్మికుల కష్టాలను కళ్లకు కట్టినట్టు చూపించేలా తెరకెక్కినచిత్రం 'విట్‌నెస్'.. మన సమాజంలో ఇప్పటికీ ప్రభలంగా ఉన్న అత్యం అమానవీయ పద్ధతుల్లో మాన్యువల్ స్కావెంజింగ్ ఒకటి.. కార్మికులు ప్రాణాలకు తెగించి మురుగు కాల్వలుశుభ్రం చేస్తుంటారు.. అనేక చర్యలు, మరియు విధానాలు అమలులో ఉన్నప్పటికీ , దీనివల్ల ప్రతి ఏటా ఎందరో పేద కార్మికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఈ సమస్య ఆధారంగా తెరకెక్కిన విట్ నెస్‌ను సోనీలివ్



అందిస్తోంది.. పార్థిబన్ అనే 20 ఏళ్ల కుర్రాడు రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ సెప్టిక్ ట్యాంకును క్లీన్ చేస్తూ మరణిస్తాడు. ఆ కుర్రాడి మరణానంతరం, అతని తల్లి ఇంద్రాణి న్యాయం కోసంపోరా డుతుంది.. ఆ పోరాటంలో ఆమె గెలిచిందో లేదో తెలియాలంటే సినిమాను చూడాల్సిందే అంటు న్నారు మేకర్స్... ప్రముఖ నిర్మాత టీజీ విశ్వమోహన్ నిర్మించిన ఈచిత్రానికి దర్శకుడిగా, సినిమాటో గ్రాఫర్‌గా దీపక్ వ్యవహరించారు.. ఈసినిమాకు వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, రోహిణి, షణ్ముగ రాజా, అజగం పెరుమాళ్, జి.సెల్వ, రాజీవ్ ఆనంద్, తమిళరసన్,. శ్రీనాద్ తదితరులు నటించారు. ఈచిత్రం డిసెంబర్ 9న తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో సోనీలివ్‌లో ప్రసారం కానుంది.



కేతికాశర్మ..అందం, అభినయం కలబోసిన ముద్దుగుమ్మ..ఆమె కెరీర్‌లో వరసగా ఆఫర్లుదక్కించు కుంటూనే ఉంది.. హీరోయిన్‌గా ఈభామ మరో రెండు సినిమాలకు కమిట్ అయ్యిందనే సమాచారం విన్పిస్తోంది.. అందాల ఆరబోత విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గని ఈ ఒయ్యారి ఇటీవల ఫొటోషూట్లతో కుర్రకారు కంటిమీద కునుకులేకుండా చేసింది.. అమె అందంగా ఉండటంతో పాటు ఆమె అందాన్ని కెమెరా ముందు చక్కగా ప్రజెంట్ చేయటంలో ఆమెకు ఆమే సాటి అనే కామెంట్లు విన్పిస్తున్నాయి.. కాగా జయాపజయాలను పక్కన పెడితే వచ్చిన అఫర్లను చక్కగా సద్వినియోగం చేసుకుంటోంది.. ఒక్క సక్సెస్ కనుక పడితే టాలీవుడ్‌లో ఈ భామ టాప్‌హీరోయిన్ అవ్వటం ఖాయం అంటూ కామెంట్లు వస్తున్నాయి.

# సీనియర్ నటి కృష్ణవేణికి 'ఆకృతి'-'ఘంటసాల' శతాబ్ది పురస్కారం

దేశ చరిత్రలో అందరూ గుర్తుంకుని గర్వించదగ్గ నటి,గాయని, నిర్మాత కృష్ణవేణి అని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్ కూర్మచలం అన్నారు.. ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో శుక్రవారం 'ఆకృతి'-'ఘంటసాల' శతాబ్ది పురస్కారాన్ని నటి కృష్ణవేణికి ప్రదానం చేశారు. ఆమె ఎన్టీఆర్ లాంటి మహానటుడికి తమ 'మనదేశం' చిత్రంలో తొలి అవకాశం ఇవ్వటం మర్చిపోలేని విషయం అన్నారు.. ఘంటసాల శతాబ్ది పురస్కారం అయనను తొలిసారి సంగీత దర్శకుడిని చేసిన కృష్ణ వేణికి ఆకృతి సంస్థ ఇవ్వటం అత్యంత ఔచిత్యంగా ఉంద న్నారు. ఎవరినైనా సక్సెస్ తర్వాతనే గుర్తుపెట్టుకుంటారని, కానీ ఎంతో మందికి సక్సెస్ ఇచ్చిన కృష్ణవేణిగారికి తగిన గుర్తింపురాక పోవటం బాధాకరం అన్నారు. ఈ వేదిక ద్వారా ఈ మహనీ యురాలితో పరిచయం కావటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లేటి దామోదర్ మాట్లాడుతూ, ఘంటసాల శతజయంతి పురస్కారాన్ని కృష్ణవేణికి ఇవ్వటం ఆమెకు ఆకృతి ఇచ్చిన అరుదైన గౌవరం అన్నారు. ఇప్పటితరం సినిమా వాళ్లకు



ఆమె జీవితం ఒక పుస్తకంలా ఉపయోగపడుతుందన్నారు.. ప్రముఖ సినీనటి రోజా రమణి మాట్లాడుతూ కృష్ణవేణిగారు ఒక లెజెండ్ అంటూ ప్రశం సించారు. ఘంటసాల కోడలు ఈ కార్యక్రమంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నా రు. పూర్వ ప్రధాని దివం గత పివి మనుమరాలు అజిత మాట్లాడుతూ, కృష్ణవేణిగారిని చూడా లన్న నా కల ఇప్పటికి నెరవేరిందని అన్నారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఫిక్కీ సిఎండి అచ్యుత జగదీష్‌చంద్ర, నటుడు మోహన కృష్ణ, తది తరులు పాల్గొన్నారు.. కృష్ణవేణిగారిని ఆమె నివాసంతో కలిసి ఆమెకు ఈ పురస్కారం అందించారు.

మాజీ మిస్‌ఇండియా ఈషా గుప్తా.. తాజాగా ముంబై వీధుల్లో కన్పించింది. మోడల్‌గా తన సత్తా ఏంటో చాటిన ఈ వయ్యారి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది కూడ.. తన గ్లామర్‌తో కెరీర్‌ను కొనసాగిస్తోంది. అంతేకాదు మరీ ముఖ్యంగా ఎప్పటికపుడు ఫొటోషూట్స్ చేస్తే ఆమె తర్వాతే ఎవరైనా అన్పించేలా యువతను కవ్విస్తోంది.. కాగా తాజా ఆమె క్యాజువల్ లుక్ ఒకటి అదరగొడుతోంది.. అందమైన శరీరాకృతి కోసం గానూ జిమ్‌కు వెళ్తున్న సమయంలో కెమెరా కళ్లకు చిక్కింది.. బ్లూ కలర్ స్లీవ్‌లెస్ టీషర్ట్, బ్లాక్




ట్రాక్‌తోఈషా సింపుల్‌గా కన్పిస్తూ ఫాలోవర్స్‌కు అందాల విందు వడ్డించింది. ఇదిలా ఉండగా గ్లామర్‌షోలో ఆమెస్టైలే డిఫరెంట్ అనే టాక్ కూడ ఉంది.. ఎవ్వరూ సాహసంచేయని కొత్త క్రేజీ ఫొటోషూట్స్‌తో అభిమానులకు ఒకింత షాకిస్తోంది.. కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం దేశీ మా ్యజిక్, హెరా ఫేరి3 మూవీస్ చేస్తోంది.. తెలుగులో సచిన్‌జోషితో 'వీడే వాడు' సినిమాలో నటించిన ఈషా రాంచరణ్ 'వినయ విధేయ రామ' సినిమాలో సె ్పషల్‌సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ భామ ఇన్‌స్టాగ్రామ్‌లో13 మిలియన్స్‌కు పైగా ఫాలోవర్స్ ఉన్నారు..

# 'కథ వెనుక కథ' ఫస్ట్‌లుక్

విశ్వంత్ దుద్దుంపూడి శ్రీజిత ఘోష్, శుభశ్రీ హీరోహీరోయిన్లుగా సాయి స్రవంతి మూవీస్ సమర్పణలో దండమూడి బాక్సాఫీసు , సాయి స్రవంతి మూవీస్ బ్యానర్లపై ప్రొడక్షన్ నెం1గా దండమూడి అవనింద్ర కుమార్ నిర్మిస్తున్న చిత్రం 'కథ వెనుక కథ'.. ఈచిత్రానికి కృష్ణ చైతన్య దర్శకత్వం వహించారు. ఈచిత్రానికిన సంబంధించి టైటిల్‌లాంచ్, ఫస్ట్‌లుక్‌ను ఇటీవల ప్రసాద్




ల్యాబ్స్‌లో విడుదల చేశారు.. నిర్మాత దండమూడి అవనింద్ర కుమార్ మాట్లాడుతూ, ఈ సిని మా ఫస్ట్‌కాపీ చూశామని,ట్విస్టులు బాగున్నాయని అన్నారు. ఇకపై అన్ని భాషల్లో చిత్రాలను తెరకెక్కిస్తు న్నామని అన్నారు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించాలని కోరుకుంటున్నామని అన్నారు. సినిమా కోసం ఎగ్జికూ ్యటివ్ ప్రొడ్యూసర్ సాయి ఎంతో కష్టపడ్డారన్నారు. చిత్రానికి పనిచేసిన అందరికీ థాంక్ ్స అన్నారు. ఆలీ, సుమన్ ఇలా అందరూ చక్కగా నటించారన్నారు.. పాటలు అద్భుతంగా వచ్చాయన్నారు.. సునీల్ మాట్లాడుతూ, కథ వెనుక కథలో చాలా కథలుంటా యన్నా రు.. స్క్రీన్‌ప్లే బాగుంటుందన్నారు.. నాకు మంచి పవర్‌ఫుల్ పాత్ర దొరికిందన్నారు. సినిమాలో నాకు మంచి పాత్ర ఇచ్చినందుకు మేకర్స్‌కు ధన్యవాదాలు అన్నారు. ఆలీ మాట్లాడుతూ దండమూడి అవనింద్ర కుమార్ గారిది గోల్డెన్ హ్యాండ్ అన్నారు. ఏ వ్యాపారం చేసినా కలిసి వస్తుందని, సినిమా హిట్ అయితేనే డబ్బులు వస్తాయి కానీ డబ్బులకోసం ఆలోచించకుండా సిని మాలు తీస్తూనే ఉంటాను అని చెబుతున్నారని అన్నారు. ఈ కథ చెప్పిన వెంటనే నచ్చిందన్నారు. రఘుబాబు, బెనర్జీ, ఆర్పీ పట్నాయక్, హీరో దుద్దుంపూడి విశ్వంత్, మురళీమోహన్, హీరోయిన్ శ్రీజిత ఘోష్, హీరోయిన్ శుభశ్రీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి, చిత్ర దర్శకుడు కృష్ణచైతన్య మాట్లాడారు.

# భార్యకు ఖరీదైన కారు బహుమతిగా అందించిన త్రివిక్రమ్

త్రివిక్రమ శ్రీనివాస్.. ఈపేరు గురించి ప్రత్యేకించి పరిచయంచేయాల్సి న పనిలేదు.మాటల మాంత్రికుడు గా ఆయన ఘనతికెక్కారు.. రైటర్‌గా ఇండస్ట్రీలోకెరీర్‌ను స్టార్ట్‌చేసిన ఆయన స్టార్ డైరక్టర్‌గా ఎదిగారు. ఇదంత ఆషామాషీగానే, లేదా యాదృచ్ఛికంగానో జరిగింది కాదు. తను



నమ్ముకున్న కష్టం ఇచ్చిన ఫలితంగానే ఇదంతా జరిగింది.. ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమాలేకాదు. ఆయన స్టేజ్‌పై స్పీచ్‌లకు లక్షలాది మందిఫ్యాన్స్ ఉన్నారు. దర్శకుడిగానే కాకుండా నిర్మాతగా మారి తన అభిరుచికి తగ్గ సినిమాలు నిర్మిస్తు న్నారు. త్రివిక్రమ ప్రొడక్షన్ బ్యానర్‌లో ఫార్చ్యూన్ ఫోర్ ప్రొడ క్షన్స్ బాధ్యతను త్రివిక్రమ్ భార్య సౌజన్య చూసుకుంటున్నారు. విశేషం ఏంటంటే స్వత హాగా ఆమె డ్యాన్సర్ కావటంతో సినిమాపై ఆసక్తి ఉంది.. అందుకే ప్రొడక్షన్ బాధ్యతలను ఆయన తన శ్రీమతికి అప్పజెప్పారు.. సితార బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్ మూవీస్ చేస్తున్నారు.. సోలోగా త్వరలో సినిమాలుచేసే ఆలోచనలో ఉన్నారని తెలిసింది.. హారిక హాసిని బ్యానర్ సపోర్ట్ తోనే సొంత ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేశారు.. ప్రస్తుతానికి ఆయన భార్య సౌజన్య ఆ పనులన్నింటినీ దగ్గరుండిచూసుకుంటున్నారు. ఈసందర్భంగా తన భార్యకు త్రివిక్రమ్ ఓ ఖరీదైన కారును గిఫ్ట్‌గా ఇచ్చారు. బిఎండబ్ల్యు కారుని కొనుగోలు చేసి సౌజన్యకుఅందించారు.. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.. భార్యపై ప్రేమతో ఆయన ఈ భారీ కానుకను బహుమతిగా ఇవ్వటంపట్ల ఆయన అభిమానులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

# పీవీఆర్ ఆర్ట్స్ ప్రొడక్షన్ నెం1 షూటింగ్ ప్రారంభం

పీవీఆర్ ఆర్ట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రామ్‌తేజ్, గరిమ జంటగా రూపొందుతున్న నూతన చిత్రం శుక్రవారంఫిలిం ఛాంబర్‌లో షూటింగ్ ప్రారంభమైంది.. అక్షయ్‌కృష్ణ నల్ల దర్శకత్వం వహిస్తున్నారు.. పీవీఆర్ నిర్మిస్తున్నారు. ఆనంద్ రాజ్ ఓంకారం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను , అక్రమాలను ఓసామాన్య యువ కుడు ఎలా ఎదుర్కొన్నాడు. అన్నది ఈచిత్రం కథాంశం.. ఈచిత్రం ప్రారంభోత్సవానికి ముఖ్య




అతిథులుగా తెలంగాణ ఫిలింఛాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ కెమెరా స్విచ్చాన్ చేశారు. అనంతరం మీడియాతో డాక్టర్ ప్రతాని మాట్లాడారు. పీవీఆర్ ప్యాషన్‌తో ఈసినిమానునిర్మిస్తున్నాడని అన్నారు. దర్శకుడు అజయ్ కృష్ణకు ఫిలిం ఇండస్ట్రీలోఎంతో అనుభవంఉందన్నారు. కాన్సెప్ట్ బాగుంటే కొత్త, పాత , చిన్నా, పెద్ద అని చూడకుండా ప్రేక్షకులు సినిమాలను ఆదరిస్తున్నారని అన్నా రు. అలాంటి మంచి కంటెంట్‌తో రూపొందుతున్న ఈచిత్రం విజయవంతం కావాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.. దర్శకుడు అజయ్‌కృష్ణ నల్ల మాట్లాడుతూ కథ నచ్చి మా నిర్మాత పీవీఆర్‌గారు నిర్మించటానికి ముందుకు వచ్చారన్నారు.. ఎక్కడా రాజీపడకుండా నిర్మించ టానికి ప్లాన్‌చేశారన్నారు.మీడియా నేపథ్యంలో సినిమా ఉంటుందన్నారు. ప్రస్తుతం అమ్మాయిలపై ఎలాంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయో చూస్తునానమని,అలాంటి వాటిని మా హీరోఎలా ఎదుర్కొన్నాడు అన్నది కథాంశమన్నారు. ప్రతి సన్నివేశం రియాలిటీకి దగ్గరంగా ఉంటూ మంచి సందేశం అందించే ప్రయత్న ంచేస్తున్నామని తెలిపారు. అన్నివర్గాలకు నచ్చేలా ఉంటుందన్నారు. త్వరలో చీరాలో షూటింగ్ ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో నిర్మాత పీవీఆర్ మాట్లాడుతూ, దర్శకుడుచెప్పిన కథ నచ్చటంతో వెంటనే సినిమాను ప్రారంభించటం జరిగిందన్నారు. దీనికి ఆనంద్‌రాజ్‌గారు పరిచయమైన అతి తక్కువ కాలంలోనే భాగస్వామిగా చేరారన్నారు. మంచి టీంతోసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హీరో రామ్‌తేజ్, హీరోయిన్ గరిమ, మధుప్రియ, నాగరాజు, ఆనంద్‌రాజు ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమల్లికార్జునస్వామి క్రియేషన్స్ చిత్రం జనవరిలో ప్రారంభం

మా ఊరి ప్రేమకథ.. చిత్రంలో హీరోగా నటించిన ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న మంజునాథ్, అదే ఉత్సా హం, ఎనర్జీతో మరో డిఫరెంట్ కథా చిత్రంతో ప్రేక్షకులముందుకు రానున్నారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈచిత్రంలో నయామి హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీమల్లికార్జున స్వామి క్రియేషన్స్‌పతాకంపై వర్ష-వర్షిణి సమర్పణలో మంజునాథ్ స్వీయ దర్శకత్వంలో శ్రీమతి లక్ష్మీదేవి-ఎస్వీ మంజునాథ్ సంయు క్తంగా నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం2 చిత్రం జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. కాగా ఈచిత్రం విశే షాలను దర్శక, నిర్మాతలు తెలిపారు.. హీరో, దర్శకుడు, నిర్మాత మంజునాథ్ మాట్లాడుతూ, ఒక లేబర్ కుర్రాడు జీవితంలో జరిగిన యదార్థ సంఘటనలు ఆధారంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నా మని అన్నారు. విలేజ్ నుంచి సిటీకి వచ్చిన ఒక లేబర్ యువ కుడు అనుకోని పరిణామాల వద్ద అతని జీవితం ఎలా టర్న్ అయ్యింది అనేది మెయిన్ కాన్సెప్ట్‌ఫ్యామిలీ, సెంటిమెంట్, యాక్షన్,థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ అన్నీ ఈ చిత్రంలో ఉంటాయ న్నారు.. హీరోగా,



దర్శకుడిగా నాకు ఈచిత్రం మంచి టర్నింగ్ పాయింట్ అవుతుందని గట్టిగా నమ్మకం ఉందన్నారు. నిర్మాత శ్రీమతి లక్ష్మీదేవి మాట్లాడుతూ, తెలుగు తెరపై ఇప్పటి వరకూ రాని ఒక సరికొత్త కాన్సెప్ట్‌తో కమర్షియల్ అంశాలు జోడించి అత్యధిక భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని అన్నారు.. ప్రముఖ నటీనటులు అందరూ ఈచిత్రంలో నటిస్తున్నారని అన్నారు. జనవరి మొదటి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు.

# ఇస్రో నంబి నారాయణ్ కేసుపై సుప్రీం కీలక తీర్పు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇసో) గూఢచర్యం కేసులో సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. గూఢచర్యం వ్యవహారంలో శాస్త్రవేత్త నంబి నారాయణ్‌ను ఇరికించారన్న కేసులో మాజీ డిజిపి సహా నలుగురు నిందితులకు కేరళ హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసును తిరిగి హైకోర్టుకే బదలీ చేస్తున్నామని, దీనిపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. 1994లో క్రయోజనిక్ ఇంజిన్ తయారీకి సంబంధించిన కీలక పత్రాలను శాస్త్రవేత్త నంబి నారాయణ్ విదేశీయులకు అప్పగించారంటూ కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం న్యాయస్థానం ఈ కేసును కొట్టివేసింది. క్రయోజనిక్ ఇంజిన్ పనులు ఆలస్యం కావాలన్న విదేశీ కుట్రలో భాగంగానే కేరళ పోలీసులు నంబి నారాయణ్‌పై ఈ ఆరోపణలు చేశారంటూ సిబిఐ కేసు నమోదు చేసింది. అప్పటి పోలీసు అధికారులైన గుజరాత్ మాజీ డిజిపి ఆర్.బి.శ్రీకుమార్, విశ్రాంత నిఘా అధికారి పి.ఎస్. జయ్‌ప్రకాశ్, ఇద్దరు పోలీసు అధికారులు ఎస్.విజయన్. థంపి ఎస్ దుర్గా దత్‌పై కేసులు పెట్టింది. అయితే వారికి కేరళ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. దీంతో హైకోర్టు తీర్పుపై సిబిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నంబి నారాయణ్‌పై కేసు పెట్టడం ద్వారా క్రయోజనిక్ ప్రాజెక్ట్ పనులు ఆగిపోయాయని, రోదసీ కార్యక్రమాలు ఒకటి, రెండు దశాబ్దాల పాటు వెనకబడ్డాయని సిబిఐ వాదించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని, విదేశీ కుట్రలో భాగస్థులయి పోలీసులు ఇలా చేసి ఉండవచ్చని తెలిపింది. నిందితులకు బెయిల్ ఇస్తే, విచారణకు ఆటంకం కలుగుతుందని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ ఎం.ఆర్.షా, జస్టిస్ సి.టి.రవికుమార్ ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది. సిబిఐ అప్పీళ్లను అంగీ కరిస్తున్నాం. ఈ కేసులో నిందితులకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేస్తున్నాం. ఈ కేసుకు సంబంధించిన అన్ని పిటిషన్లను తిరిగి హైకోర్టుకే పంపిస్తున్నాం. నిందితుల బెయిల్ దరఖాస్తులను మళ్లీ మొదటి నుంచి విచారించండి. నాలుగు వారాల్లోగా దీనిపై తీర్పు వెలువరించండి అని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# పారదర్శకంగా కొనసాగుతున్న కొలీజియం

## ఆర్‌టిఐ అప్పీలు పిటిషన్ విచారణలో

# సుప్రీం వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** కొల్లిజియం ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి న్యాయమూర్తుల నియామకం అత్యంత పారదర్శకంగానే కొనసాగుతోందని సుప్రీంకోర్టు వెల్లడించింది. జడ్జిల నియామకాలకు సంబంధించి జాతీయ స్థాయిలో చెలరేగిన చర్చపై సుప్రీం కోర్టు స్పందిస్తూ నియామకాలు పూర్తిస్థాయి పారదర్శకంగా ఉంటాయని వెల్లడించింది. ప్రస్తుతం కొనసాగుతున్న వ్యవస్థను మార్చవద్దని, కొల్లిజియం పనిని చేయనీయాలని సూచించింది. పూర్తిస్థాయి పారదర్శకత ఉన్న సంస్థగా సుప్రీంకోర్టు నడుస్తోందని, ఈ వ్యవస్థపై వ్యాఖ్యలుచేయడం మాజీ కొల్లిజియం సభ్యులకు ఫ్యాషన్‌గా మారిందని జస్టిస్ ఎంఆర్‌షా, సిటి రవికుమార్‌లు వ్యాఖ్యానించారు. హక్కుల కార్యకర్త అంజలీ భరద్వాజ్ దాఖలుచేసిన కేసును విచారించిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలుచేసింది. ఢిల్లీ హైకోర్టు ఆమె దాఖలుచేసిన విజ్ఞప్తిని తిరస్కరించడంతో ఆమె సుప్రీంకోర్టులో సవాల్‌చేసింఇ. సుప్రీంకోర్టు కొల్లిజియం 2018 వివాదాస్పద సమావేశం వివరాలు సమాచారహక్కు చట్టం కింద అందచేయాలని ఆమెకోరారు. విచారణపరంగా సీనియర్ న్యాయవాది ప్రశాంత్‌భూషన్ మాట్లాడుతూ ఆర్‌టిఐ కింద ఈ నిర్ణయాలు వెల్లడించే వీలుందా అని ప్రశ్నించారు. ఈదేశ ప్రజలకు తెలుసుకునే హక్కు ఉందా అని ఆయన న్యాయమూర్తులను వివరణకోరారు. కోర్టు ధర్మాసనం స్పందిస్తూ ఆర్‌టిఐ అనేది ప్రాథమిక హక్కు అని ఇపుడు సుప్రీంకోర్టు వెనక్కి తగ్గుతోందని వివరించారు. అన్ని సంప్రదింపులు సమాచారం ప్రభుత్వం చీఫ్‌జస్టిస్ మధ్య జరిగినదంతా కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రశాంత్‌భూషణ్ అభిప్రాయపడ్డారు. ఆయన వ్యాఖ్యలపై జస్టిస్ షా స్పందించారు. ఆ కొల్లిజియం సమావేశంలో ఎలాంటి తీర్మానం ఆమోదించలేదని, పూర్వపు కొల్లిజియం సభ్యులు చేసిన వివరాలపై మేం వ్యాఖ్యలుచేయబోమని కొల్లిజియం మాజీ సభ్యులకు వ్యవస్థలో తీసుకున్న నిర్ణయాలపై వ్యాఖ్యలుచేయడం పెద్ద ఫాష్యన్‌గా మారిందని ఆయన అన్నారు. ఎంతోపారదర్శకమైన సంస్థ అని మేం వెనక్కి తగ్గడంలేదని, అనేక మౌఃక నిర్ణయాలుకూడా తీసుకున్నట్లు షా వెల్లడించారు. కోర్టు తన నిర్ణయాన్ని రిజర్వులో ఉంచుతున్నట్లు బెంచ్‌న్యాయమూర్తులుప్రకటించారు. జులైనెలలో ఢిల్లీ హైకోర్టు అంజలి దాఖలుచేసిన పిటిషన్‌ను తిరస్కరించింది. సుప్రీంకోర్టు కొల్లిజియం 2018 డిసెంబరు 12వ తేదీ నిర్వహించిన సమావేశం మినిట్స్, అజెండాలు కావాలనికోరిన దరఖాస్తుపై దాఖలయిన అప్పీలును కొట్టివేసింది. అంతకుముందు ఈ విజ్ఞప్తిని అనేకస్థాయిల్లో తిరస్కరించారు. కేంద్ర సమాచార కమిషన్‌కూడా ఈ విజ్ఞప్తిని తిరస్కరించింది. మాజీ ఛీఫ్‌జస్టిస్ రంజన్‌గగోయ్ ఆటోబయోగ్రఫీ జస్టిస్ ఫర్‌ది జడ్జి పుస్తకంలోని కొన్ని అంశాలను ప్రస్తావించారు. కొల్లిజియం తన డిసెంబరు 2018 సమావేశంలో జస్టిస్ ప్రదీప్ నంద్రాజోగ్‌ను సుప్రీం న్యాయమూర్తిగాను, జస్టిస్ రాజేంద్రమీనన్‌ను ఢిల్లీ హైకోర్టునుంచి సుప్రీంకోర్టుకు పదోన్నతికి సిఫారసుచేసిందని ఈ ఇద్దరికి పదోన్నతి కల్పించడంలో వీరిపేర్లను పెండింగ్‌లో ఉంచారని, కొత్త కొల్లిజియం 2019 జనవరి పదవ తేదీ సమావేశంలో జస్టిస్ నంద్రజోగ్, జస్టిస్ మీనన్‌లను పదోన్నతికి ఆమోదించలేదని రంజన్‌గగోయ్ ప్రస్తావించారు.



## సరకు రవాణా ద్వారా రైల్వేశాఖకు 8 నెలల్లోనే రూ.లక్ష కోట్ల ఆదాయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** కొవిడ్ అనంతరం రైలు ప్రయాణాలు, సరకు రవాణా మునుపటిస్థాయికి చేరుకున్నాయని భారతీయ రైల్వేశాఖ తెలిపింది. గతేడాదితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం నవంబర్ వరకు సరకు రవాణాలో 16 శాతం పెరుగుదల నమోదైందని పేర్కొంది. 2022..23 ఆర్థిక ఏడాది మొదటి 8 నెలల్లోనే రూ.1,05,905 కోట్ల ఆదాయం సరకు రవాణా ద్వారా వచ్చిందని వెల్లడించింది. గతేడాది ఇదే కాలానికి రూ.91,127 కోట్లు వచ్చిందని గుర్తు చేసింది. రైళ్లలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు 978.72 మెట్రిక్ టన్నుల సరకు రవాణా జరిగింది. గతేడాది ఇదే కాలంలో 903.16 మెట్రిక్ టన్నుల సరకు రవాణా జరిగింది. అంటే..దాదాపు 8 శాతం వృద్ధి నమోదైంది. ఈ ఏడాది కేవలం ఒక్క నవంబర్‌లోనే 123.9 మెట్రిక్ టన్నుల సరకు రవాణా జరిగింది. ఇదే నెలలో గతేడాదిలో పోలిస్తే 5 శాతం అధికం. రైళ్లలో సరకు రవాణాను వృద్ధి చేయడంలో హంగ్రీ ఫర్ కార్గో పథకం ఎంతో తోడ్పడిందని రైల్వేశాఖ తెలిపింది. దేశంలో కరోనా వైరస్ విజృంభణ సమయంలో ప్రయాణికుల సర్వీసులు రద్దు కావడంతో సరకు రవాణాపై రైల్వేశాఖ దృష్టి పెట్టింది.

# జాత్యహంకారం ఎక్కడ ఎదురైనా ఎదిరించాల్సిందే

## బ్రిటన్ ప్రధాని రిషి సునాక్

లండన్: జాత్యాహంకార ధోరణి ఎప్పుడు, ఎక్కడ ఎదురైనా దానిని తప్పనిసరిగా ఎదిరించాలని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అన్నారు. తాను బాల్యంలో జాత్యహంకారాన్ని ఎదుర్కొన్నానని..అయితే, ఆ తర్వాత దేశం పురోగమించిందని, జాత్యహంకారాన్ని ఎదుర్కోవడంలో అద్భుతమైన ప్రగతి సాధించిందని, ఆ దిశగా మరింత కృషి జరగవలసి ఉన్నదని ఆయన హితవు పలికారు. బ్రిటీష్ రాజవంశంలో జాత్యహంకారానికి సంబంధించిన ఘటన ఒకటి ఇటీవల బహిర్గతం కావడంతో సునాక్ వ్యాఖ్యలు ప్రాధాన్యత కలిగి ఉన్నాయి.



అయితే, ఆయన ఇటీవలి ఘటనను నేరుగా ప్రస్తావించకుండా ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రిన్స్ విలియం గాడ్ మదర్ లేడీ సుసాన్ హసీ జాత్యహంకార ధోరణి ప్రదర్శించారనే ఆరోపణలున్నాయి. ఆమె దివంగత రాణి ఎలిజెబెత్ 2కు లే ఇన్ వెయిటింగ్‌గా పని చేశారు. ఈ ఏడాది నవంబర్ 29న హసీ ఓ ఆఫ్రికన్ మహిళతో వ్యవహరించిన తీరు వివాదాస్పదమైంది. ఆఫ్రికా, కరేబియన్ మూలాలున్న ఎన్‌గోజీ ఫులానీ ట్విటర్ ద్వారా హసీపై ఆరోపణలు చేశారు. రాయల్ ఎయిడ్‌గా పని చేసే హసీ తనను పదేపదే అడిగిన ప్రశ్న తనను మానసిక హింసకు గురి చేసిందని ఫులానీ పేర్కొన్నారు. కింగ్ చార్లెస్, ఆయన సతీమణి కేమిల్లా ఆతిథ్యమిచ్చిన ఓ కార్యక్రమానికి తాను హాజరయ్యానని, తనతో హసీ మాట్లాడుతూ..ఎఆఫ్రికాలో ఏ ప్రాంతం నుంచి వచ్చార్జు అని అడిగారని ఫులానీ తెలిపారు. పదేపదే అదే ప్రశ్న వేయడంతో తాను చాలా బాధపడ్డానని ఫులానీ పేర్కొన్నారు. నేను ఇక్కడే పుట్టాను, నేను బ్రిటిషర్న్ని అని చెప్పా నన్నారు. ఈ నేపథ్యంలో లేడీ హసీ తన పదవికి రాజీనామా చేశారు. తాను ప్రవర్తించిన తీరుకు క్షమాపణ కోరారు. బకింగ్‌హాం ప్యాలెస్ విడుదల చేసిన ఓ ప్రకటనలో హసీ వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది.

# ప్రపంచదేశాల్లో 64.87 కోట్లకుపైగా మహమ్మారికేసులు

## 66.42 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 64.87 కోట్లమందికిపైగా కరోనా బారినపడి 66.42 లక్షలమందిచనిపోయారు. మరో 36,935 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.58 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.87 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.62 లక్షలమంది చనిపోయారు. మరో7627 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.29 కోట్లకుపైగా నమోదు కాగా మరో 38.37 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.93 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 15.65 లక్షలమంది చనిపోయారు. మరో 8634 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.15కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.96 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదయ్యాయి. 14.99 లక్షలమంది చనిపోయారు. మరో 9526 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.06 కోట్లకుపైగా నమోదుకాగామరో 75.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.36 లక్షలమంది చనిపోయార9ఉ. రికవరీలు 6.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.48 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదు కాగా వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.31 కోట్ల మందికిపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 22,338 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదు అయ్యాయి.




# అఖిలేష్ సిఎం కాలేరు ఎవ్వరినీ కానీయరు

## యుపి డిప్యూటీ సిఎం కేశవ్‌ప్రసాద్ మౌర్య

**లక్నో, డిసెంబరు2:** ఉత్తరప్రదేశ్‌లోసమాజ్‌వాది చీఫ్ అఃలేష్‌యాదవ్ ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరని, మరొకరిని ఎవ్వరినీ ముఖ్యమంత్రిని చేసేందుకు అంగీకరించరని యుపి డిప్యూటి ముఖ్యమంత్రి కేశవ్‌ప్రసాద్‌మౌర్య పేర్కొన్నారు. సమాజ్‌వాది అధ్యక్షుడి ఆఫర్‌కు స్పందించిన అఃలేష్‌యాదవ్‌మాట్లాడుతూ ఇద్దరు డిప్యూటి ముఖ్యమంత్రులు కేశవ్‌ప్రసాద్‌మైర్య, బ్రజేష్‌పాథక్‌లు ఇద్దరికీ ముఖ్యమంత్రి కావాలన్న బలమైన కోరిక ఉందని, సమాజ్‌వాదిపార్టీలో 100 మంది బిజెపి ఎమ్మెల్యేలతోచేరితే మద్దతిస్తామని చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. అంతేకాకుండా డిప్యూటిసిఎంగా కనీసం మీరు ముఖ్య వైద్య అధికారిని కూడా బదలీచేయలేరని అసలు అధికారాలు లేని పదవులెందుకని ఎద్దేవాచేసారు. అంతేకాకుండా మానుంచి వందమంది ఎమ్మెల్యేలను తీసుకోండి మీతో మేం ఉంటాం. ఎప్పుడు సీఎం కావాలనుకున్నా మీరు కావచ్చు అని అఃలేష్‌చేసిన వ్యాఖ్యలపై మౌర్య ట్విట్టర్‌లో స్పందించారు. ఎస్‌పిచీఫ్ అఃలేష్ యాదవ్ మీరు ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేదరని, అలాగని మరెవ్వరినీ ముఖ్యమంత్రిని కానీయరని పేర్కొన్నారు. మీప్రకటనలు బట్టిచూస్తుంటే మీరెంతో అసహనంతో ఉన్నారని, మీ మానసిక స్థితి కూడా దెబ్బతిన్నదని, మైయిన్‌పురి, రాంపూర్ ఉప ఎన్నికల్లో మీ పార్టీ ఓటమితో మీలో సహనం చచ్చిపోయిందని ఎద్దేవాచేసారు. బూత్‌క్యాప్చరింగ్‌కూడా చేయలేరని ప్రజలు మీ సైకిల్‌ను తిరస్కరించారనిపేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నేటిముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ఫైలు తనవద్దకు వచ్చిందని, ఆ ఫైలులో యోగిని బుక్‌చేయాలని స్పష్టంచేసారని, అయితే తామెప్పుడూ కక్షపూరిత, విద్వేషపూరిత విధానాలకు పాల్పడలేదని రామ్‌పూర్ ర్యాలీలో వెల్లడించారు. తాను ఆ ఫైలును తిప్పిపంపించానని, తమపై ఒత్తిడి తీసుకురావద్దనిచెప్పానని గుర్తుచేసారు. మేం ప్రభుత్వం ఏర్పాటుచేస్తే ఇపుడు మేం కూడా ఇలాగే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. యుపి ఎస్‌పి వ్యవస్థాపకుడు ములాయంసింగ్‌యాదవ్ మృతితో ఏర్పడిన మెయిన్‌పురి లోక్‌సభ స్థానం ఉప ఎన్నిక ఈనెల ఐదోతేదీ జరగనున్నది. దీనితో ఈపరిధిలోని ఐదు శాసనసభా నియోజకవర్గాల్లో పోలింగ్‌ప్రచారం ఊపందుకుంది. మెయిన్‌పురి, భోవ్‌గావ్, కిష్ని, కర్హాల్, జస్వంత్‌నగర్‌లు ఈ లోక్‌సభపరిధిలోఉన్నాయి. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్‌పి కర్హాల్; కిష్ని,జస్వంత్‌నగర్‌స్థానాలను గెలుచుకోగా, బిజెపి మెయిన్‌పురి, భావ్‌గావ్‌స్థానాలను గెలిచింది. అఃలేష్‌యాదవ్ కర్హాల్ అసెంబ్లీస్థానం కూడా మెయిన్‌పురి స్థానంలోకే వస్తుంది.

# కేంద్ర మాజీమంత్రి చిన్మయానంద అరెస్ట్‌కు ప్రత్యేక కోర్టు ఆదేశం



**షాజహాన్‌పూర్, డిసెంబరు2:** కేంద్ర మాజీమంత్రి స్వామి చిన్మయానంద సరస్వతిని అరెస్ట్ చేయాలని యుపిలోని ప్రత్యేక కోర్టు పోలీసులను ఆదేశించింది. డిసెంబర్ 9న నిందితుడిని తమ ముందు హాజరు పరచాలని సూచించింది. నవంబర్ 30న తమ ముందు(షాజహాన్‌పూర్‌లోని ప్రత్యేక కోర్టులో) హాజరు పరచాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను చిన్మయానంద ధిక్కరించారని ప్రత్యేక కోర్టు గుర్తు చేసింది. లైంగిక దాడి ఆరోపణలున్న చిన్మయానంద విషయంలో ఎంపీలు,ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులను విచారించే ప్రత్యేక కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. 2011లో చిన్మయానందపై లైంగిక దాడి కేసు నమోదైంది. చిన్మయానంద స్థాపించిన ముముక్షు ఆశ్రమంలోని ఓ మహిళ అతనిపై ఈ కేసు పెట్టింది. 2018లో ఈ కేసును ఉపసంహరించాలని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఓ లేఖను కోర్టుకు పంపింది. దానిపై బాధితురాలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో, చిన్మయానందపై కేసు ఉపసంహరణకు కోర్టు అంగీకరించలేదు. ఈ విషయంలో ఆయన హైకోర్టును ఆశ్రయించగా..అక్కడా చుక్కెదురే అయింది. చివరికి సుప్రీంకోర్టులోనూ ఆయన అభ్యర్థన తిరస్కరణకు గురైంది. తన అరెస్ట్‌ను అడ్డుకునేందుకు చిన్మయానంద హైకోర్టులో యాంటిసిపేటరీ బెయిల్ కోసం పిటిషన్ వేశారు. దానిపై డిసెంబర్ 6న విచారణ ఉన్నందున, తాను కోర్టులో హాజరయ్యేందుకు గడువు ఇవ్వాలని చిన్మయానంద కోరగా, ప్రత్యేక కోర్టు తిరస్కరించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 275, మృతులు 2

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,72,913

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 275 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,913 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,37,617 మంది కోలుకోగా 4672 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,624కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,800కి చేరగా,79,86,998 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,290కి చేరింది.అందులో 67,53,140 మంది కోలుకున్నారు.71,497మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,268కి చేరింది.అందులో 40,29,346మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,144కి చేరింది.అందులో 35,55,897 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# మనసులో అనుకుంటే కంప్యూటర్ చేసేస్తుంది.. మస్క్ కొత్త ప్రాజెక్ట్

**వాషింగ్టన్, డిసెంబరు 2:** మనిషి ఆలోచించడం ఆలస్యం దాన్ని కంప్యూటర్ ఆచరణలో పెట్టేస్తుంది. అది ఎలా అంటే మనిషి మెదడులో ఓ పరికరాన్ని ఇంప్లాంట్ చేస్తారు. అది కంప్యూటర్‌తో అనుసంధానమై ఉంటుంది. ఇక ఆ తర్వాత మెదడుకు, కంప్యూటర్‌కు మధ్య లింక్ ఏర్పడుతుంది. దీంతో మనిషి ఆలోచనలు కంప్యూటర్ కు సంకేతాలుగా వెళతాయి. వాటికి అనుగుణంగా కంప్యూ టర్ పనిచేస్తుంటుంది. టెస్లా అధినేత, ప్రపంచ సంపన్నుడు ఎలాన్ మస్క్ కంపెనీ న్యూరాలింక్, వచ్చే ఆరు నెలల్లో దీన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించబోతోంది. ఈ విషయాన్ని మస్క్ స్వయంగా ప్రకటించారు. ‘ యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌కు ఈ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని పత్రాలను సమర్పించాం. దాదాపు వచ్చే ఆరు నెలల్లో మొదటి న్యూరాలింక్‌ను మనిషి మెదడులో ప్రవేశపెడతాం. మొదటి మానవ ఇంప్లాంట్‌ను సిద్ధం చేసేందుకు ఎంతో కష్టపడి పనిచేస్తున్నాం. ఈ విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తాం’ అని మస్క్ కంపెనీ ప్రెజెంటేషన్ సందర్భంగా




ప్రకటించారు. అంతేకాకుండా త్వరలోనే తాను కూడా ఓ చిప్‌ను తన మెదడులో ఇంప్లాంట్ చేయించుకోనున్నట్లు చెప్పారు. న్యూరాలింక్ ఇంప్లాంట్లను ఇప్పటికే కొన్ని కోతుల మెదళ్లలో ప్రవేశపెట్టి పరీక్షించారు. అని బేసిక్ విడియో గేమ్‌లను ప్లే చేయడం లేదా కర్సర్ ద్వారా స్క్రీన్‌పై కదలించడం చేశాయి. ఇంప్లాంట్ ద్వారా మొదట ఎటువంటి చలనం లేని వారిలో కండరాల కదలికలను తీసుకురావాలని అనుకుంటున్నాం. ఇతరుల కంటే వేగంగా ఫోన్‌ను ఆపరేట్ చేసేలా చేస్తాం. వినడానికి అద్భుతంగా అనిపించొచ్చు. కానీ వెన్నెముక పూర్తిగా దెబ్బతిన్న వారిలోనూ పూర్తిస్థాయి శరీర కదలికలను తీసుకురాగలమని మేము పూర్తి నమ్మకంతో ఉన్నాం అని కూడా ఎలాన్ మస్క్ ప్రకటించారు.

# ఛత్తీస్‌ఘర్ సిఎం డిప్యూటీ సెక్రటరీ అరెస్టు

## బొగ్గురవాణా కుంభకోణంలో ఆమెపేరును చేర్చిన ఇడి

**రాయ్‌పూర్, డిసెంబరు 2:** ఛత్తీస్‌ఘర్‌లోని ఉన్నతస్థాయి అధికారిని ఇడి అధికారులు మనీలాండరింగ్ అభియోగాలపై అరెస్టుచేసారు. ఛత్తీస్‌ఘర్ సిఎం భూపేష్ భాగెల్ డిప్యూటి కార్యదర్శి సౌమ్య చౌరాసియాను ఇడి అధికారులు అరెస్టుచేసి నాలుగురోజుల కస్టడీకి తీసుకున్నారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఎస్కార్టుగా రాగా చౌరాసియాను వైద్యపరీక్షలకు తీసుకునివెళ్లారు. స్థానిక కోర్టులో హాజరుపరిచి నాలుగురోజుల కస్టడీకి తీసుకున్నారు. అక్టోబరులోనే ఐఎఎస్ అధికారి సమీర్ విష్ణోయి మరో ఇద్దరిని అరెస్టుచేసింది. మనీలాండరింగ్ దర్యాప్తులో ఇడి ఆదాయపు పన్నుశాఖనుంచి ఫిర్యాదు రావడంతో చౌరాసియాపై దృష్టిపెట్టారు. ఛత్తీస్‌ఘర్‌నుంచి రవాణా అయిన ప్రతి టన్ను బొగ్గునుంచి రూ.25 చొప్పున సుంకం అక్రమంగా వసూలుచేసారని ఈ కుంభకోణంలో సీనియర్ అధికారులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు, దళారిలు ఉన్నట్లు ఇడి గుర్తించింది. చౌరాసియా ఇంటిపై నిర్వహించిన దాడుల్లో కొన్ని ఆధారాలు లభించాయి. 2020 ఫిబ్రవరిలోనే చౌరాసియా ఇంట్లో సోదాలునిర్వహించారు. ముఖ్యమంత్రి భాగెల్ మాత్రం ఈ దాడులు కేవలం రాజకీయకక్షతోనే కొనసాగిస్తున్నారని ప్రభుత్వం నిర్వీర్యంచేసేందుకు వీలుగా ఈ దాడులుచేసారని ఆరో పించారు. గతవారంలోనే భాగెల్ ఇడి, ఆదాయపు పన్ను



అధికారులు వ్యాపారులను, అధికారులను రాడ్లతో కొడుతున్నారని ఆరోపించారు. అదుపులో ఉన్న వారిని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వకుండా వారికి సమన్లు ఇచ్చి స్పాట్‌లోనే తీసుకుపోతున్నారని, వారికి ఎలాంటి ఆహారం, మంచినీళ్ల రాత్రివరకూ కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని, రాడ్లతోకొడుతున్నారని, ఇడి అధికారులు కేసుల్లో ఇరికిస్తే వారిని జైళ్లకు పంపిస్తామని భయపెడుతున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్; ఆదాయపు పన్ను అధికారులు అవినీతికి పాల్పడినవారిపైన్యాయపరంగా చర్యలు తీసుకోవచ్చని మేం అందుకు స్వాగతిస్తున్నట్లు పేర్కొన్న సీఎం అక్రమ కార్యకలాపాలపేరుతో అందరినీ అదుపులోకి తీసుకుని ఇడి, ఐటి అధికారులు అనుసరిస్తున్న తీరు ఆమోదయోగ్యం కాదన్నారు.

# మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది హర్‌ప్రీత్ అరెస్ట్

**అమృత్‌సర్‌న్యూఢిల్లీ: డిసెంబరు 2:** మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది హర్‌ప్రీత్‌సింగ్‌ను పోలీసులు అరెస్టు చేసారు. న్యూఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలోనే ఆతడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎన్‌ఐఎ అధికారులు తెలిపారు. లూథియానా కోర్టు బాంబుపేలుడుకుప్రధాన సూత్రధారి. హర్‌ప్రీత్‌సింగ్ పంజాబ్‌లోని అమృత్‌సర్‌కి చెందిన వ్యక్తి అక్కడినుంచి మలేసియా పారిపోయాడు. ఇన్నాళ్లకు భారత్ వస్తున్నాడనే పక్కా సమాచారంతో ఎయిర్‌పోర్టులో అధికారులు నిఘా వేసి పట్టుకున్నారు. హర్‌ప్రీత్‌సింగ్ పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చెందిన వ్యక్తి. అక్కడినుంచి మలేసియా పారిపోయాడు. ఇన్నాళ్లకు భారత్‌కు వస్తున్నాడనే పక్కాసమాచారంతో ఎయిర్‌పోర్టులో పట్టుకున్నారు. హర్‌ప్రీత్‌సింగ్‌పై రూ.10 లక్షల రివార్డు ఉంది. గత ఏడాది డిసెంబరులో లూథియానా కోర్టుభవనంలో బాంబుపేలుడు ఘటన




సంభవించింది. ఆపేలుడులో ఒకరు మృతిచెందగా ఆరుగురికి గాయాలయ్యాయి. ఈకేసులోనే హర్‌ప్రీత్‌ను అరెస్టుచేసారు. ఈకేసు మొదట పోలీస్‌స్టేషన్ లూథియానా కమిషనరేట్‌లో నమోదుచేసారు. తర్వాత జనవరి 13వ తేదీ ఎన్‌ఐఎ తిరిగి నమోదుచేసింది. పాకిస్థాన్‌కు చెందిన స్వీయశైలి అంతర్జాతీయ సిక్కు యువజన సమాఖ్య (ఐఎస్‌వైఎఫ్)చీఫ్ లఖ్‌బీర్‌సింగ్‌రోడ్ సహచరుడుగా తేల్చారు.

# 13వేల మంది ఉక్రెయిన్ సైనికుల మృతి !

**మాస్కో, డిసెంబరు 2:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో భారీగా ప్రాణనష్టం చోటు చేసుకుంటోంది. ఉక్రెయిన్ వైపు భారీ సంఖ్యలో సైనికులు మరణించారు. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సలహాదారు మైఖైలో పొడొల్యాక్ వెల్లడించారు. 10వేల నుంచి 13వేల మంది వరకు తమ సైనికులు మరణించి ఉంటారని పేర్కొన్నారు. యుద్ధం మొదలై దాదాపు తొమ్మిది నెలలు దాటినా ఇరుపక్షాల నుంచి మృతుల సంఖ్యపై కచ్చితమైన వివరాలు వెలువడలేదు. మైఖైలో జూన్‌లో ఒకసారి మాట్లాడుతూ యుద్ధంలో ప్రతిరోజు 100 నుంచి 200 మంది ఉక్రెయిన్ సైనికులు మరణిస్తున్నట్లు చెప్పారు. తాజాగా ఆయన ఓ టివి కార్యక్రమంలో మాట్లాడుతూ ఉక్రెయిన్ మృతుల సంఖ్యను పారదర్శకంగా చెబుతుందని పేర్కొన్నారు. మా కమాండర్ ఇన్ చీఫ్ అధికారికంగా మూల్యాంకనం చేస్తారు. వారి లెక్క ప్రకారం మృతుల సంఖ్య 10వేల నుంచి 13వేల మంది అని పేర్కొన్నారు. పౌరుల సంఖ్య అధికంగా ఉందని వెల్లడించారు. రష్యా వైపు లక్ష మంది మరణించగా, మరో లక్ష గాయపడి ఉంటారని పేర్కొన్నారు.

# అత్యంత ఖరీదైన నగరాలు న్యూయార్క్, సింగపూర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరాలుగా న్యూయార్క్, సింగపూర్ అగ్రస్థానంలో నిలిచాయి. పెరుగుతున్న జీవన వ్యయాల ఆధారంగా ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఇఐయు) అనే సంస్థ అత్యంత ఖరీదైన నగరాల జాబితాను రూపొందించింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 172 ప్రధాన నగరాలతోజాబితా విడుదల చేయగా, న్యూయార్క్, సింగపూర్ సంయుక్తంగా తొలి స్థానంలో నిలిచాయి. గతేడాది ఈ జాబితాలో అగ్ర స్థానంలో నిలిచిన ఇజ్రాయెల్‌లోని టెల్ అవివ్ నగరం, ఈ యేడాది మూడో స్థానానికి పడిపోయింది. ఇక నాలుగో స్థానంలో హాంకాంగ్, ఐదో స్థానంలో అమెరికా, ఆరో స్థానంలో స్విట్జర్లాండ్, ఏడో స్థానంలో జెనీవా, ఎనిమిదో స్థానంలో శాన్‌ఫ్రాన్సిస్కో, తొమ్మిదో స్థానంలో ప్యారిస్, పదో స్థానంలో కోపెన్‌హ్యాగెన్, సిడ్నీ (ఆస్ట్రేలియా నగరాలున్నాయి.ప్రపంచంలోనే అత్యల్ప జీవనవ్యయమున్న నగరాలుగా సిరియా రాజధాని దమాస్కస్.

# వైద్య విద్యార్థులు జీన్స్, టీ షర్టులు వేసుకోవద్దు

## డ్రెస్‌కోడ్ నిర్దేశిస్తూ డిఎఇ ఆదేశాలు

## ముఖాధారిత హాజరు విధానం అమలు

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య,విద్యార్థులు జీన్స్‌ఫ్యాంట్లు.టీషర్టులు ధరించకూడదని రా ష్ట్ర,వైద్య విద్య సంచాలక కార్యాలయం(డీఎంఈ) ఆదేశించింది.ఎట్టి పరిస్థితుల్లో ఈ ఆదేశాలు అమలు చేయాలని స్పష్టం చేసింది.అసిస్టెంట ,అసోసియేట్, ప్రొపెసర్లు.వైద్య విద్యార్థినులు చీర లేని పక్షంలో చుడీదార్లు మాత్రమే ధరించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.డీఎంఈ కార్యాలయవలో జరిగిన వారంతపు సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ నిర్ణయానికి సంబంధించి తీసుకున్న నిర్ణయాలతో బోధనాసుపత్రులకు పంపించారు.ఎంబీబీఎస్,పీజీ విద్యార్థులు నీట్‌గా ఉండే దస్తులు ధరించాలి.గడ్డం గీసుకోవాలి మహిళలు జుట్టు వదిలేయడం కుడా అనుమతించేది లేదని ఈ ఉత్తర్వులో తెలిపారు.విద్యార్థులు కచ్చితం ఫార్మల్ప్ ధరించాల్సి వుంటుంది. స్టెత్ స్కోపు,,యాప్రాన్‌ను ధరించాలని సూచించింది.నిజానికి మొదటి నుంచి వైద్య కళాశాలల్లో ఈ డ్రెస్‌కోడ్ అమలులో ఉంది.అయితే వైద్యకళాశాలల యాజమాన్యాలు ఈ విషయంలో స్పందించకపోవడంతో వైద్య విద్యార్థులు.విద్యార్థినిలు తమకు తొచిన దుస్తులు ధరిస్తున్నారు.కొన్ని వైద యకళాశాలల్లో విద్యార్థినిల ధరించే దుస్తులపై రోగుల నుంచి అభ్యంతరాలు వచ్చాయి.ఇదే సందర్భంలో విద్యార్థుల ఆహార్యంపైన విమర్శలు వచ్చాయి.

వీటన్నింటిపై డీఎంఈ వారంతపు సమావేశంలో లోతుగా సమీక్షను నిర్వహించారు.పారా మెడికల్ సిబ్బంది.విద్యార్థులకు డ్రెస్‌కోడ్ అంశాలు వర్తిస్తాయి.బోధనాస్పత్రులకు వచ్చే ఇన్‌పేషంట్లుగా చేర్చు ఓవాల్సివస్తే, సహాయకులు లేరని తిరస్కరించొద్దని తెలిపింది.

ముఖ ఆధారిత విధానాన్ని అమలు చేయాలని డీఎంఈ డాక్టర్ వినోద్‌కుమారఝ్ భోధనాస్పత్రులు సూపరింటెండ్లు ,ప్రిన్సిపాళ్ళకు ఆదేశాలిచ్చారు.

# జగన్మోహనరెడ్డి పరిపాలన రాష్ట్రానికి పట్టిన ఖర్మ

## టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట మండలం తిరుమలగిరిలో ఇదేం ఖర్మ బాబు కరపత్రాలు ప్రదర్శిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యంచేస్తూ, ప్రజావ్యతిరేక విధానాలతో నియంతలా పరిపాలిస్తున్న వైఎస్ జగన్మోహనరెడ్డి గురించి ప్రజలు ఈసడించుకుంటున్నారని, రాష్ట్రానికి పట్టిన ఖర్మగా భావిస్తున్నారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి, చిల్లకల్లు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఇదేం ఖర్మ బాబు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్ఆర్‌సిపి మూడున్నరేండ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నిత్యావసరాల ధరలు దారుణంగా పెంచివేశారని, యువతకు ఉపాధి కల్పనలు లేవని, రైతులు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, కొత్త పరిశ్రమలు, ఐటి సంస్థలు రాష్ట్రానికి రాలేదని, ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని, దిశ యాప్ ఏర్పాటుచేసినట్లు గొప్పగా చెప్పుకునే సిఎం అది ఎలా ఉపయోగపడిందో చెప్పాలని రాజగోపాల్ డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, నాయకులు దర్శి నరసింహారావు, గుమ్మ మధు, గుండు కిషోర్, గుడారు నాగార్జున గుమ్మా వెంకటేష్, పసుపులేటి శ్రీనివాసరావు, కసుకుర్తి శ్రీనివాసరావు, కారుపాటి డేవిడ్, కరిసె రవి, కాశినేడు బుచ్చిబాబు, కరిసే సల్మాన్, ఆళ్ళ వీరబాబు పాల్గొన్నారు.



డిఆర్‌ఎం రమణారెడ్డిని గౌరవ పూర్వకంగా కలిసిన రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి

## రైల్వే ప్రయాణికుల రక్షణకై సమన్వయంతో పనిచేద్దాం - డిఆర్‌ఎం రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 2 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల రక్షణ, భద్రతలను దృష్టిలో ఉంచుకుని రైల్వే, జిఆర్‌పి విభాగాల కలిసి సమన్వయంతో పనిచేయవలసిన అవసరం, బాధ్యత ఎంతైనా ఉందని గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వెంకటరమణారెడ్డి, తాజాగా రైల్వే ఎస్పీగా బాధ్యతలు చేపట్టి కె.చౌడేశ్వరితో అన్నారు. గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా ఎస్పీగా బుధవారం బాధ్యతలు చేపట్టిన అధికారిణి చౌడేశ్వరి, శుక్రవారం స్థానిక రైల్వే డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డిను, గౌరవ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గుంతకల్లు రైల్వే డివిజన్‌లో క్రైంరేట్, పరిస్థితుల గురించి విపులంగా చర్చించారు. రైల్వే ప్రయాణికుల రక్షణ, భద్రతలకై అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంటుం దన్నారు. మహిళా ప్రయాణికుల రక్షణను దృష్టిలో ఉంచుకుని గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని, రైల్వే డివిజన్ పరిధిలో ఒక్కో ప్రాంతంలో ఒక్క విధంగా నేరాల పరిస్థితులు ఉన్నాయన్నారు.

# విద్యుదాఘాతంతో ఏనుగు మృతి

**బంగారుపాళ్యం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలివారిపల్లి అటవీ ప్రాంతంకు సమీపంలో శుక్రవారం విద్యుత్‌ఘాతంకు గురై ఓ ఏనుగు మృతి చెందింది. గ్రామానికి చెందిన గాలి ఏకోధరనాయుడు మామిడితోట ప్రక్కన వున్న కుంటబయలు ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫారంను ట్రాన్స్‌కో అధికారులు ఏర్పాటు చేశారు. టేకుమంద సబ్‌స్టేషన్ నుండి 11 కెవి విద్యుత్ సరఫరా కామాక్షిపురం వరకు ఏర్పాటు చేయగా కుంటబయలు వద్ద ఈ 11 కెవికి ట్రాన్స్‌ఫారంను ఏర్పాటు చేశారు. సమీప అటవీ ప్రాంతం నుండి ఓ ఒంటరి ఏనుగు ఈ ట్రాన్స్‌ఫారంను ధ్వంసం చేయడానికి ప్రయత్నించింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా వుండటంతో విద్యుత్ షాక్‌కు గురై ఏనుగు మృత్యువాత పడింది. ఈ సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకోగా అటువైపుగా ఎవరు వెళ్ళకపోవడంతో శుక్రవారం మధ్యాహ్నం పశువుల కాపర్లు మృతి చెందిన ఏనుగును గుర్తించారు. వెంటనే ఏనుగు మృతి చెందిన సమాచారంను అటవీశాఖ అధికారులకు తెలియజేశారు. పలమనేరు ఎఫ్ఆర్ఓ నయిఆలీ, చిత్తూరు ఎఫ్ఆర్ఓ బాలకృష్ణారెడ్డి, ఫారెస్టర్లు శివకుమార్, రమేష్, సుకుమార్, ఇతర సిబ్బంది సంఘటనా స్థలంకు చేరుకొన్నారు. మృతి చెందిన ఏనుగును పరిశీలించి సమాచారంను డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డికి తెలియజేశారు. వెంటనే డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి, బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నరసింహారెడ్డి, తహసిల్దారు బెన్నురాజ్‌లు మొగిలివారిపల్లికి చేరుకొని మృతి



మృతి చెందిన ఏనుగును పరిశీలిస్తున్న డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి, ఇతర అధికారులు.

చెందిన ఏనుగును పరిశీలించారు. విద్యుత్‌ఘాతంతోనే ఏనుగు మృతి చెందిందని శనివారం తిరుపతి ఎస్వీ జూ అధికారులు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతి చెందిన ఏనుగును ఖననం చేయనున్నట్లు డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు. ఏనుగు మృతి చెందిన విషయం తెలియగానే పరిసర గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకొని మృతి చెందిన ఏనుగుకు పూజలు నిర్వహించారు. పంట నష్టపరిహారం పెంపుకు చర్యలు: డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి ఏనుగుల దాడుల వల్ల తమ పంటలు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని పరిహారం తగు రీతిలో అందించడం లేదని రైతులు జిల్లా అటవీ శాఖ అధికారి చైతన్యకుమార్‌రెడ్డికి విన్నవించారు. పంట నష్టపరిహారం పెంపు విషయమై ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని డిఎఫ్ఓ రైతులకు చెప్పారు. ఇప్పటికే తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో పంట నష్టపరిహారంపై ఆధ్యాయనం చేసి రైతులు ఆశించిన స్థాయిలో పరిహారం అందిస్తున్నారన్నారు. 2004లో ప్రభుత్వం నిర్ణయించిన పంట నష్టపరిహారం మేరకే ప్రస్తుతం నష్టపరిహారం అందిస్తున్నామని ఈ పరిహారం పెంపు విషయంపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. అలాగే అటవీ సమీప ప్రాంతాల్లో విద్యుత్ తీగలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఎత్తు పెంపు విషయంపై ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఎఇ రామిరెడ్డికి డిఎఫ్ఓ సూచించారు.

# సిఎం జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హెచ్చరికలు

**కావలి(నెల్లూరు), డిసెంబరు 2 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించేందుకు రాష్ట్ర ప్రజలు సంసిద్ధంగా వున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హెచ్చరికలు చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని కావలి పట్టణ స్పందన కళ్యాణమండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు, ఆక్వా రైతులు, కార్మికులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అభివృద్ధిని ఈ ముఖ్యమంత్రి విస్మరించారన్నారు. సియం జగన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా వున్నారన్నారు. పోలవరంను చూసేందుకు వెళ్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని వెళ్లనీయకుండా అడ్డుకోవడం దారుణమని, మంచిపద్ధతి కాదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వ పాలనలో రైతులు సంక్షోభంలో చిక్కుకొని తల్లడిల్లిపోతున్నారన్నారు. అకాల వర్షాలకు వేలాది ఎకరాలు దెబ్బతిన్నాయన్నారు. రైతుల్ని ఆదుకోలేదన్నారు. గోదావరి జిల్లాలో పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో అక్కడ రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. టిడ్కో గృహాలు లబ్ధిదారులకు ఇప్పటికైనా కట్టబెట్టాలని ఈ ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆక్వా రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తామనడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటైన విషయమన్నారు. ఆదాయ వనరులు తెచ్చి పెట్టే ఆక్వా రంగం ముఖ్యమంత్రి అనాలోచిత చర్యల వల్ల కుదేలైందన్నారు. ముఖ్యమంత్రి ఉలిక్కిపాటు పడుతున్నారన్నారు. ఉపాధ్యాయుల్ని ఎన్నికల విధుల నుంచి తప్పించడం అందుకు నిదర్శనమన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ ప్రభుత్వ పోకడల్ని తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో వారి వల్ల తన ప్రభుత్వానికి ముప్పు వాటిల్లుతుందన్న భయంతో సియం జగన్‌రెడ్డి భయపడుతూ ఉపాధ్యాయులను విధుల నుంచి తప్పించారన్నారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల నిధులు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. డిసెంబరు 5వ తేదిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని, 12వ తేదిన రైతులను ఆదుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన హెచ్చరికలు చేశారు.ఈ ధర్నా కార్యక్రమాలలో ప్రజలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.ఈ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో వైసిపి నేతల అరాచక పాలనపై ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో సిపిఐ కార్యదర్శివర్గ సభ్యులు పి.జగదీష్, రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, తదితర నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రం మీదుగా నాందేడ్ - యశ్వంతపూర్‌లకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 2 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే నాందేడ్-యశ్వంతపూర్-నాందేడ్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. నాందేడ్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07093 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 05, 12, 19, 26 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 1:5 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి మరుసటిరోజు ఉదయం 11:00 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07094 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు ఈ నెల 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి మంగళవారాల్లో సాయంత్రం 4:15 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మొదటి రోజు మధ్యాహ్నం 1:00 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లు పూర్ణా, పర్బనీ, గంగాఖేర్, పర్లివైనాద్, లాతూర్‌రోడ్, ఉద్గీర్, భల్కీ, బీదర్, హమ్నాబాద్, గుల్బర్గా, వాడి, రాయచూరు, మంత్రాలయం, ఆధోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్‌లో నిలుస్తాయి. హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 9:05 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 07,14, 21, 28తేదీల్లో ప్రతి బుధవారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, గురువారం తెల్లవారు జామున 5:45 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు సికింద్రాబాద్, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం(డోన్), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే మరో నెంబర్ 07233 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 08, 15, 22, 29 తేదీల్లో ప్రతి గురువారం రాత్రి 9:45 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, శుక్రవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07234 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 09, 16, 23, 30 తేదీల్లో ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి శనివారం తెల్లవారు జామున 4 : 15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాలా, కర్నూలు, ద్రోణాచలం (డోన్), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# రాష్ట్రపతి పర్యటనకు భారీ భద్రత

## రేపు విజయవాడ రాక

**గన్నవరం, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్మ ఈనెల 4వతేదీ కృష్ణాజిల్లాలో పర్యటించనున్నారు. ఇటీవల రాష్ట్రపతిగా ఎన్నికైన ద్రౌపతిముర్మకు రాష్ట్రప్రభుత్వం తరుపున పౌరసన్మాన కార్యక్రమంలో ఏర్పాటు చేసారు. ఇందుకోసం పోరంకిలోని మురళీ రిసార్ట్స్‌లో రాష్ట్రపతి సన్మాన ఏర్పాట్లు చేస్తున్నారు. 4వతేదీ ఆదివారం ఉదయం 7.55 గంటలకు డిల్లీ లో వాయుసేన ప్రత్యేక విమానంలో బయలుదేరి ఉదయం 10.15 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరు కుంటారు. ఇక్కడ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, పలువురు ప్రజాప్రతినిధులు, అదికారులు రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. అనంతరం 10.30గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలు దేరి 11గంటలకు విజయవాడలోని రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. 11.30గంటల ఇక్కడి నుండి రోడ్డుమార్గాన బయలుదేరి 11.45కి పోరంకిలోని మురళీరిసార్ట్స్‌కు వెళతారు. 12.30గంటల వరకు సన్మాన కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు. భోజనం అనంతరం మధ్యాహ్నం 1.45కు అక్కడి నుండి బయలుదేరి 2.15గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని వాయుసేన విమానంలో విశాఖపట్నం వెళతారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన బద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. రాష్ట్రపతికి గాడ్‌ఆఫ్ హానర్, జాతీయగీతాలాపన,



గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతి ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితర అధికారులు


పోలీస్‌బ్యాండ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఉదయం గన్నవరం విమానాశ్రయంతోపాటు, రాష్ట్రపతి రాకపోకలు సాగించే రోడ్డుమార్గాలను, సన్మానం జరిగే వేదిక తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అదేశించారు. కోవిడ్‌ప్రోటోకాల్ పాటిస్తూ టెస్టులు చేయాలని, ఫైర్‌సేఫ్టీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాఎస్పీ జాషువా మాట్లాడుతూ సన్మాన కార్యక్రమానికి వచ్చే అహ్వానితులు గంట ముందుగానే వేదిక వద్దకు రావాలని సూచించారు. రాష్ట్రపతి పర్యటన సాగే రహదారుల్లో గట్టిబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంటిలిజెన్స్ ఏఎస్‌డి శశిధర్‌రెడ్డి, ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌వర్మ, జేసి అపరాజితసింగ్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యారెడ్డి, ఏయిర్‌పోర్ట్ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్కార్ట్ అధికారి మేరీప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# 'పోలవరం' పై చంద్రబాబు ప్రగల్భాలు ఏమిటి?

## 'పోలవరం'లో కమిషన్లు దండుకున్న వైఎస్సార్సీ, టిడిపి

## సాగునీటి ప్రాజెక్టులపై రౌండ్ టేబుల్ సమావేశానికి సిద్ధమా?

## బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్ డిమాండ్




**ప్రభాతవార్త, విశాఖపట్నం:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చు అంతా కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే మధ్యలో చం ద్రబాబు ప్రగల్భాలు ఏంటని బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ప్రశ్నించారు. శుక్రవారం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధినేతపై హాట్ కామెంట్స్ చేశారు. ఉత్తరాంధ్రలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో వంశధార, తోటపల్లి, దక్షిణాంధ్రలో వెలుగోలు ప్రాజెక్టులు సంగతి ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు తన హాయంలో నీటి ప్రాజెక్టుల కోసం చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లోని నీటి ప్రాజెక్టులపై బీజేపీ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి నివేదికలు తయారు చేశామని, వీటి అభివృద్ధికి మీరు చేసిందేంటో చర్చకు సిద్ధమా అని నిలదీశారు. రాష్ట్రంలో భూ కుంభకోణాల్లో రాజకీయ నేతల పాత్ర సుస్పష్టమన్నారు. దీనిపై టీడీపీ, వైసీపీ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో రెండు పార్టీలు దోషులే అని ఆరోపించారు. విశాఖ భూ కుంభకోణంపై రెండు ప్రభుత్వాలు సిట్‌లు ఏర్పాటు చేసి వాటి నివేదికలను మాత్రం బహిర్గతం చేయడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎలా భూములు కొట్టేసారో వివరింగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిపై మంత్రి స్పందన లేదన్నారు. అసలు ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవన్నారు. ధర్మాన వ్యవహారం బయటపెట్టక పోవడంలో చంద్రబాబు పాత్ర ఏమిటని నిలదీశారు.

వీరిద్దరి మధ్య ఏం లాలూచీ ఉందని ప్రశ్నించారు. సిట్ నివేదికలు బహిర్గతం చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. మరో సారి గవర్నర్‌ను కలుస్తామన్నారు. రాష్ట్రంలో జనసేన, బిజేపీ మధ్య ఎలాంటి ఇబ్బందులూ లేవని, జనం కోసం జల పోరు యాత్ర చేశామని జీవీఎల్ వ్యాఖ్యానించారు. ఏపీలో 5జీ సేవలు ఏప్రిల్ నుంచి అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. వందే భారత్ రైలు విశాఖ నుంచి ప్రవేశపెట్టేందుకు అన్ని చర్యలు ప్రారంభమయ్యాయన్నారు. సంయుక్త ఏపీలో 8 సంవత్సరాలుగా టీడీపీ, వైసీపీ ఐటీ కి గండి కొట్టారని ఆరోపించారు. వైసీపీ ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ కూటమి పని చేస్తుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు వస్తున్న దాని కంటే ఏపీకి ప్రత్యేకంగా కేంద్రం నిధులు విడుదల చేస్తోందని వివరించారు. విశాఖలో జరిగిన ప్రధాని సభకు అయిన ఖర్చులో అధికశాతం కేంద్ర నిధులు విడుదల చేసిందన్నారు.

# రాష్ట్ర గవర్నర్ బిశ్వభూపణ్ హరిచందన్‌ను కలుసుకున్న హైకోర్టు న్యాయవాదుల జెఎసి

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:**న్యాయ వ్యవస్థ స్వతంత్రంగానే పనిచేసినప్పుడే కక్షిదారులకు న్యాయం జరుగుతుందని ఏపీ అడ్వోకేట్ జాయింట్ యాక్షన్ కమిటీ(జెఏసీ) అభిప్రాయపడింది. ఏపీ అడ్వోకేట్ జెఏసీకి చెందిన పలువురు న్యాయవాదులు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూపణ్ హరిచందన్ కలిసి వినతి పత్రం అందించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తుల బదిలీని నిలిపివేయాలని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను కోరినట్లు తెలిపారు.ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ డి,రమేష్‌లను కొలిజీయం సిఫార్సు మేరకు బదిలీ చేయడం సరికాదన్నారు.ఇది సాధారణ బదిలీల్లో భాగంగా జరిగింది కాదని అడ్వోకేట్ జేఏసీ న్యాయవాదులు తెలిపారు.ఈ అంశంపై గవర్నర్,ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కుడా కలిసి వివరించినట్లు చెప్పారు.దీనిపై గవర్నర్ సానుకూలరీతిలో స్పందించారన్నారు.అడ్వోకేట్ జేఏసీ అభ్యంతరాలను రాష్ట్రపతికి పంపాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు.ఈ నెల 4న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ విజయవాడ రానున్నారని ఆమెను కలసి వినతిపత్రం ఇచ్చే అవకాశం కల్పించాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూపణ్ హరిచందన్ కోరినట్లు వారు వివరించారు.



# 6 వేల కోట్లతో రైతులకు బహుళ ప్రయోజన కేంద్రాలు

## రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గాలి - దిగుబడులు పెరగాలి: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రైతు భరోసా కేంద్రాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మల్టీ పెసిలిటీ సెంటర్లు నిర్మించే కార్యక్రమాన్ని వచ్చే ఏడాది ఉగాది నాటికి పూర్తి చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ఎట్టి పరిస్దితుల్లో నిర్దేశిత కాలవ్యవధిలో ఇవి అందుబాటులోకి రావాలని అధికారులకు సూచించారు.వ్యవసాయశాఖ, సమా చార, పౌరసంబంధాల శాఖలు తెలిపిన సమాచారం మేరకు అన్ని నిర్దేశిత రైతుభరోసా కేంద్రాల,బహు ప్రయోజన కేంద్రాల నిర్మాణం పూర్తి కావాలని ఆదేశించారు,రూ.ఆరు వేల కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుభరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఈ బహుళ ప్రయోజన సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తు న్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.వీటిలో 13 రకాల సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు వీలైనంత వరకు లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలనే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. రైతులు ఆదాయం రెట్టింపు కావాలన్నారు.ఆ ప్రక్రియలో ఈ- మార్కెట్ ప్లాట్‌ఫామ్‌లను అందుబాటులోకి రావాలన్నారు .ప్రతి అంశం కుడా ఒక దానికొకటి కనెక్ట్ కావాలన్నారు.రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గాలి,ఉత్పత్తి సామర్ధ్యం పెరగాలన్నారు.మరో పక్క వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రావాలనా న్నరు.అప్పుడే వారు సంతోషంగా జీవించగలుగుతరన్నారు.ఆ దిశలో ఏ విధంగా రైతులకు మేలు జరుగుతుందో ఈ విధానాలను అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతులకు వ్యవసాయంపై అన్ని విధాలుగా నమ్మకం కలిగించేందుకు వీలుగా ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల వ్యవస్దలో అనేక మార్పులు చేస్తుం దన్నారు.రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా గోదాములు,డ్రైయింగ్ ప్లాట్‌పామ్, కలెక్షన్ సెంటర్లు,శీతల గదులు,శీతల గిడ్డంగులు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, అసేయింగ్ ఎక్విప్‌మెంట , జనతా బజార్లు.బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు,సెలక్టెట్టడ్ గ్రామాల్లో ఆక్వా ఇన్‌ఫ్రా,సెలక్టడ్ గ్రామాల్లో క్యాటిల్ షేడ్స్, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ల్లు,ఈ - మార్కెటింగ్ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు.మల్టీ పర్పస్ ఫెసిలిటీస్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు అన్ని కుడా ఆప్కాబ్ ద్వారా నాబార్డుకు పంపించి చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాలి ్సన చర్యలపై ముఖ్య మంత్రి అధికారులకు పలు మార్గదర్శ కాలు జారీ చేసారు.పీఏసీఎస్‌ల ముందున్న సవాళ్ళు,పరిష్కారం విష యంలో ప్రణాళిక యుతంగా చర్యలు తీసుకోవాలన్నారు.గోదాముల వద్ద జనతా బజార్లు ఏర్పాటు చేయడంపై అనుకూలతలు,ప్రతికూలతలపై అధ్యయనం చేసి నివేదిక సిద్ధం చేయాలన్నారు.పీఏసీలను ఆర్దికంగా బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు దిశా నిర్దేశనం చేసారన్నారు.దీనిపై ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలను జారీ చేసారు. రైతు భరోసా కేంద్రాలను బలోపేతం చేసేందుకు తగిన మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు. క్వాలిటీ మెటీరియల్ క్వాలిటీ సీడ్స్, క్వాలిటీ ఫర్టిలైజర్స్ ఉండాలన్నారు.ఈ-మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ వల్ల రైతులు తమ ఉత్పత్తులు దేశంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చనన్నారు. రైతుపంటను అమ్ము కోవాలంటే జనతా బజార్లు అందుబాటులోకి రావాల న్నారు.రైతు భరోసా కేంద్రాల పని విధానంలో అన్ని అందుబాటులోకి రావాలన్నారు. పంటల ఈ- క్రాపింగ్ వల్ల వాటికి సంబంధించిన సమగ్ర సమాచారం నమోదవుతుందన్నారు.దాని వల్ల పంటకు బీమా ప్రీమియం చెల్లింపుతో పాటు,వాటికి గిట్టుబాటు ధర కల్పన, పంట నష్టం జరిగితే పరిహారం చెల్లింపు వంటివి ఎంతో సులభతరం అవుతాయన్నారు.పాల ఉత్పత్తిరం గంలో రైతాంగానికి ప్రభుత్వ స్దాయిలో చేయూతను ఇస్తుందన్నారు, రంగం ద్వారా రైతుకు లాభాలను కల్పిస్తుందన్నారు.ఆర్దికంగా రైతుకు పాడి పరిశ్రమ పరంగా లాభాలను కల్పించడమంటే పాలధర పెంచితే సరిపోదన్నారు.పాడి పరిశ్రమకు అనుబం ధంగా అనేకంగా అందుబాటులో ఉన్నాయి,అందుకే ఆ దిశలో ప్రభుత్వం అమూల్ సంస్దతో ఒప్పందం చేసుకుంది. మహిళలకు ఉపాధి కల్పించడం,వారికి ఆదాయం పెంచడం కోసం పలు సంస్దలతో ప్రభుత్వం అవగాహన కుదుర్చుకుందన్నారు. ఉపాధి అవకాశాలు కోరుతూ ఇప్పటికే లక్షకుపైగా మహిళల నుంచి దరఖాస్తులు వచ్చాయ న్నారు. నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు.క్వాలిటీఫవర్ ఇవ్వాలంటే మీటర్లు ఉండాలన్నారు.అప్పుడే ఫీడర్లపై భారం ఎంతో కుడా తెలుస్తు ందన్నారు.ప్రభుత్వమే నేరుగా రైతుకు ప్రత్యేక అకౌంట్లలో డబ్బు జమచేస్తుందన్నారు.
అందువలన ఎక్కడా రైతులకు విద్యుత్తు బిల్లుల సమస్య ఉండదన్నారు.వారిపై ఒక్క రూపాయి కుడా భారం ఉందన్నారు, వచ్చే 30 ఏళ్ళ వరక ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.ఇదంతా కుడా ఒక విజన్‌తో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేస్తున్న ప్రణాళికని తెలిపారు.
నాడు శ్రీశైలం,నాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టులను కేవలం కొన్ని వేల కోట్ల రూపాయలతోనే కట్టారు.అదే ఇవాళ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.55వేల కోట్లు ఖర్చవుతున్నాయన్నారు.ఇదే మరో 10 ఏళ్ళు ఆలస్యం అయితే ఖర్చు రెండింతలు పెరుగుతుందన్నారు. అందుకే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు.

# టిడ్కో గృహాలను నిరుపయోగం చేస్తారా ?

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆగ్రహం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి చేయకుండా నిరుపయోగం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్తపట్నం రోడ్డులోని చింతల వద్ద టిడ్కో గృహాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం టిడ్కో గృహాల నిర్మాణ ం 90శాతం జరిపిస్తే మిగతా కొంచెం పూర్తి చేసి లబ్దిదారులకు అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ఇళ్ళ చుట్టూ నీరు చేరి అపరిశుభ్రంగా మారిందని,శిధిలావస్థకు చేరితే లబ్దిదారులకు మరింత నష్టం అన్నారు. ప్రభుత్వంలో కదలిక తెచ్చేందుకై ఈనెల 5 నుండి 10వ తేదీ వరకు అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తామని,చర్యలకు ఉపక్రమించకుంటే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామన్నారు.కేంద్రం చేతిలో సిబిఐ కీలుబొమ్మగా మారిందని, వివేకా హత్య కేసులో ఒక మాదిరిగా, ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమాదిరిగా వ్యవహరిస్తోందన్నారు.ప్రతి కేసులో నిజాల నిగ్గు తేలి దోషులకు శిక్షలు పడితేనే సిబిఐ పట్ల ప్రజలకు విశ్వసనీయత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, సీనియర్ నేత ఉప్పుటూరి ప్రకాశరావు,వ్యవసాయ కార్మిక సంఘం ఆర్ వెంకట్రావు, మహిళా సమాఖ్య విజయ,ప్రజానాట్య మండలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ అర్హత కలిగిన నిరుద్యోగులకు శుభవార్త

## -957 స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం నర్సింగ్ అర్హత కలిగిన నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది.రాష్ట్రంలో వైద్యఆరోగ్యశాఖలో స్టాఫ్‌నర్సు పోస్టుల నియమకానికి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.957 స్టాఫ్ నర్స్ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.పోస్టులకు డిసెంబర్2వ తేది నుంచి డిసెంబర్ 8వతేది వరకు అప్లికేషన్లు స్వీకరించనున్నారు. పూర్తి చేసిన అప్లిక్లేషన్లు డిసెంబరు 9 లోగా ఆయా రీజినల్ డైరుక్టర్ కార్యాలయాల్లో అందజేయాల్సి ఉంది.ప్రతిభ ఆధారంగా పోస్టుల భర్తీ ప్రక్రియ జరుగనుంది.వచ్చిన దరఖాస్తుల్లో ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను 19వ తేదిన తీస్తారు.అనంతరం 20వ తేదిన సెలక్షన్ లిస్టును తీస్తారు.డిసెంబరు 21, 22 తేదిల్లో కౌన్సిలింగ్, అపాయింట్ మెంట్ ఆర్డర్స్ ఇవ్వనున్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను విశాఖ బుల్లయ్య కాలేజీ ఎదురుగా ఉన్న ఆర్డీ కార్యాలయంలోను,రాజమండ్రి జిల్లా ఆస్పత్రి,గుంటూరు అశ్విని ఆస్పత్రి పక్కనున్న, కడప పాత రిమ్స్‌ప్రాంగణంలోని ఆర్డీ కార్యాలయాల్లో అభ్యర్దులు దరఖాస్తులు ఇవ్వాలి.

## ఆకతాయిల భరతం పడుతున్న

# షి బృందాలు

### రెండు కేసుల్లో ఇద్దరు నిందితులకు జైలు..

### బాలికను వేధిస్తున్న నేరగాడిపై పోస్కో కేసు

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** జంట నగరాలలో మహిళలు, బాలి కలను వేధిస్తున్న ఆకతాయిలతో పాటు నేరగాళ్లపై షీ బృందాలు కఠినంగా వ్యవహరించడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తున్నాయని నగర అదనపు పోలీసు కమిషనర్ (సిట్ అండ్ క్రైం) ఏ.ఆర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నాడు ఆయన గత నవంబర్ నెలలో షీ బృందాలు సాధించిన ఫలితాలను మీడియాకు వెల్లడించారు. గత నవంబర్‌లో మహిళలను వేధించిన విషయమై షీ బృందాలకు 103 ఫిర్యాదులు అందాయని ఇందులో 52 మంది బా ధితులు నేరుగా రాగా, 34 మంది బాధితులు వాట్సాప్ ద్వారా వచ్చారని, మిగతా వారు ఇతర మార్గాలను ఆశ్రయించారని ఆయన తెలిపారు. ఇందులో 12 కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా 26 ఘటనల్లో పెట్టి కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. 98 మంది ఆకతాయిలను చట్ట ప్ర కారం మందలించి, కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చామని ఆయన తెలిపారు. గత నెలలో వెలుగు చూసిన ఘటనల్లో రెండు కేసుల్లో నిందితులకు జైలు శి క్ష పడిందని ఆయన తెలిపారు. మొ దటి ఘటనలో 55 ఏళ్ల మహిళ కరోనా సమయంలో టెలి మెడిసిన్ వాడుతుందని, ఈ క్రమంలో ఫోన్‌లో సేవలు అందించిన పు రుష నర్సు ఆమెను వేధించినట్లు తేలిందని అదనపు సిపి తెలిపారు. మొదట బాధి త మహిళ తనకు ఫోన్‌లో వైద్య సేవలందించిన పురుష నర్సు మహమ్మద్ గులాం (31)ను మందలించినా, అతని ప్రవర్తనలో మా ర్పు రాకపోవడంతో షీ బృందాలకు ఫిర్యాదు చేసిందని, దీంతో పురుష నర్సుపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు ప రిస్తే నిందితుడికి ఎనిమిది రోజుల జైలు శిక్ష పడిందని ఆయన తెలి పారు. మరో ఘటనలో ఇద్దరు పిల్లలున్న విడాకులు తీసుకున్న 26 ఏళ్ల యువతిని అర్జున్ (33) అ నే వ్యక్తి పెళ్లి పేరిట వేధించాడని, బాధితురాలితో పాటు ఆమె కుటుంబ సభ్యులు పెళ్లికి నిరాకరించినా వినకపోవడంతో షీ బృందాలకు ఫిర్యాదు చేశారని, ఈ కేసులో నిందితుడు అర్జున్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిస్తే ఐదు రోజుల శిక్ష పడిందన్నారు.

# పెదకూరపాడు పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు తనిఖీ

**పెదకూరపాడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** సత్తెనపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఆర్.విజయభాస్కర్‌రెడ్డి పెదకూరపాడు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రికార్డులు తనిఖీ చేశారు. వార్షిక ఇన్స్‌ఫెక్షన్‌లో భాగంగా రికార్డులు పరిశీలించాలని విలేకర్ల సమావేశంలో తెలిపారు. రికార్డుల పరిశీలన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో రికార్డు అయిన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల అంశాలపై పలు సూచనలు చేశారు. అనంతరం రికార్డుల పరిశీలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార క్రమంలో సి.ఐ.వీరాస్వామి, ఎస్‌హెచ్‌ఓ కృష్ణారావు, సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో దాగివున్న మేధాశక్తిని వెలికి తీసేందుకే పోటీలు

**సత్తెనపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** విద్యార్థులలో దాగివున్న మేధాశక్తిని వెలికి తీసేందుకే పోటీలు నిర్వహిస్తున్నట్లు న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కమిటీ ఛైర్మన్, న్యాయమూర్తి డి.నాగ వెంకట లక్ష్మి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగిందన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రాథమిక హక్కులు, విధులు అనే అంశాలపై ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షేక్.సుభాని, అధ్యాపకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నల్ల తామర పురుగు, తెగుళ్ల నివారణకు సూచనలు

**వెల్దుర్తి, డిసెంబరు 2 ప్రభాతవార్త:** మిరప పంటను ఆశించే నల్ల తామర పురుగు, తెగుళ్ల నివారణపై మండలంలోని గొట్టిపాళ్లలో రైతులకు ఉద్యానవన శాఖ జిల్లా అధికారి బిజె బెన్ని పలు సూచనలు చేశారు. నల్ల తామర పురుగు నివారణకు ఎకరాకు 200 కేజీల వేప పిండిని భూమిలో కలపాలన్నారు. అలాగే పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు వేపనూనెను ఉపయోగించాలన్నారు. నత్రజని ఎరువులను అధిక మోతాదులో వాడవద్దని సూచించారు. ఎకరాకు 60 దాకా ఎరుపు రంగు, జిగురు రంగు అట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.తమ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, మీకు తగిన సూచనలు చేస్తారని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఉద్యానవన శాఖాధికారి సురేష్, గొట్టిపాళ్ల వీఏఏ ప్రభాకర్, బోదలవీడు వీహెచ్ఎ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టేందుకే ప్రజల్లోకి

## : తెదేపా నేతలు వెల్లడి

**మాచర్ల, డిసెంబరు 2 ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టేందుకే ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టి ప్రజల్లోకి వెళ్తున్నట్లు టీడీపీ నేతలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 30, 31 వార్డుల్లో వారు పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. టీడీపీ హయాంలో వార్డుల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు దుర్గారావు, సంతోష్, బాబు, పుల్లారావు, బాలశౌరీ, కంభంపాటి బాబు, ఆశీర్వాదం, బాబుఖాన్, అన్వర్‌బాషా, మురళి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.




# వైద్య ఖర్చులకు రూ. 10 వేల ఆర్థికసాయం

**వెల్దుర్తి, డిసెంబరు 2 ప్రభాతవార్త :** మండలంలోని దావుపల్లి తండాకు చెందిన పోలయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలను ఆర్థికసాయంగా అందించారు. అలాగే దివ్యాంగుడు అంజికి ట్రైసైకిల్ నిమిత్తం రూ. 15 వేలు అందించారు.



# రిక్రియేషన్ క్లబ్ గ్రామానికి అందేలా చర్యలు: పీఆర్కే

**విజయపురిసౌత్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** స్థానిక రిక్రియేషన్ క్లబ్ గ్రామానికి అందేలా చర్యలు తీసుకుంటానని ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామస్తులు ఎమ్మార్పీఎస్ నేత ఊరే మార్కుతో కలిసి రిక్రియేషన్ క్లబ్ గ్రామానికి కేటాయించాలని ఎమ్మెల్యే పీఆర్కేను కోరారు. గ్రామంలో ప్రజల అవసరాలతోపాటు అన్ని సంఘాలకు ఉపయోగపడేలా చూడాలని కోరారు. ఈ క్లబ్‌ను దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారని, ఇది ఆక్రమణకు గురవుతోందని ఎమ్మెల్యే పీఆర్కేకు వివరించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే పీఆర్కే తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# వైకాపా 'జయహో బీసీ-వెనుకబడిన కులాలే వెన్నెముక ' పోస్టర్ విడుదల

**మాచర్ల, డిసెంబరు 2 ప్రభాతవార్త:**
విజయవాడలో ఈనెల 7వ తేదీన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ-వెనుకబడిన కులాలే వెన్నెముక పోస్టర్‌ను శుక్రవారం మాచర్ల పట్టణంలో ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నేతలు తురకా కిషోర్, కామనబోయిన కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న కాలనీలో సందర్శించిన సిపిఐ శ్రేణులు

**పెదకూరపాడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెదకూరపాడులో శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో జగనన్న కాలనీలను, లబ్దిదారులకు అందజేసిన జగనన్న ఇంటి స్థలాలను బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సిపిఐ రాష్ట్ర పిలుపు మేరకు జగనన్న ఇళ్ళ స్థలాలను పరిశీలించి లబ్దిదారుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆట్లాడుతూ 1,80,000 నిర్మాణానికి సరిపోవని ఇల్లు నిర్మించుకోవాలంటే రూ.6 లక్షల వరకు అవుతుందని లబ్దిదారులు వాపోయారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి లబ్దిదారులకు రూ.ఐదు లక్షలు మంజూరు చేసి పేద ప్రజలను ఆదుకోఆవలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పేతురు ఏసోబు శేఖర్, రత్నబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణాలు సరే ...వాటర్ క్యూరింగ్ ఎక్కడ

**పెదకూరపాడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో సచివాలయ నిర్మాణాలు జరుగుతున్నాయని, కనీసం ప్లాస్టింగ్ చేసిన గోడలకి క్యూరింగ్ నీళ్ళు తడపాలని కనీస బాధ్యత లేని కాంట్రాక్టర్లు నిర్మాణాలు చేపడితే బిల్డింగ్‌లు ఎక్కువ కాలం ఉండవని పెదకూరపాడు ఎస్సీ సెల్ నాయకులు తాళ్ళూరి చింతయ్య అన్నారు. ప్రతి రోజు ఎంపిడిఓ ఆఫీసులో నిర్మితమవుతున్న సచివాలయం ప్రతి రోజు తాను గమనిస్తూనే ఉన్నానని మీడియాకు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణాలు చేపట్టిన సచివాలయం పరిశీలించాలని క్వాలిటీ కంట్రోల్ పర్యవేక్షణలో బిల్లులు చేయాలని ఆయన కోరారు.



# రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన జై భారత్ స్కూల్ విద్యార్థులు

**క్రోసూరు డిసెంబర్ 2 ప్రభాత వార్త :** మండల కేంద్రమైన క్రోసూరు జై భారత్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పి. లక్ష్మీ జస్విత, ఎస్. జోసెఫ్ ఇరువురు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్(కుస్తీ) పోటీలకు ఎంపికైనట్లు జై భారత్ విద్యా సంస్థల డైరెక్టర్ టి. జైనేంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ గురువారం అచ్చంపేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14-17 సంవత్సరాల బాల బాలికల జిల్లా స్థాయి రెజ్లింగ్ ఎంపికలు జరిగినట్లు తెలిపారు. ఈ ఎంపికల్లో మన జై భారత్ స్కూల్ విద్యార్థులు అండర్ 14 విభాగంలో ఎస్. జోసెఫ్ అండర్ 17 విభాగంలో పి. లక్ష్మీ జస్వితలు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.వీరు ఈ నెలలో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు హాజరవుతారని తెలిపారు.గత నెలలో జై భారత్ స్కూల్ నుండి రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు, అదేవిధంగా జిల్లా స్థాయి కబడ్డీ జట్టుకు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. చదువులోనే కాకుండా వివిధ రంగాలలో తమ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్ టి. జైనేంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఖదీర్ బాబ, పి.ఈ.టి. కె. స్వాతి, ఇతర ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.




# తనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడని కర్రతో దాడి

**రాజుపాలెం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** తాగి వస్తున్నాడని మహిళా పోలీసులకు ఫిర్యాదు శాడని భావించి వ్యక్తి కర్రతో కొట్టిన సంఘటన మండలంలోని ఇనిమెట్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇనిమెట్ల గ్రామానికి చెందిన పచ్చ వెంకటేశ్వర్లు ప్రతి రోజు మద్యం సేవించి వచ్చి తిడుతూ ఉంటాడు. ఈ క్రమంలో ఈ నెల 1వతేదీన వెంకటేశ్వర్లు తాగి వచ్చి తిడుతున్నాడు. ఈ విషయం దావీదు మహిళా పోలీసుకు చెప్పాడని వెంకటేశ్వర్లు దావీదును కర్రతో కొట్టాడు. ఈ సంఘటనలో దావీదు తలకు గాయం కావడంతో చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. దావీదు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మండలంలోని పాఠశాలల్లో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ

**అమరావతి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని పలు పాఠశాలల్లో విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి యం.డి.యం.ను తనిఖీ చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం వండి వడ్డిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బియ్యం, చిక్కీ, ఎగ్స్ స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. డైనింగ్ హాలు, పరిసర ప్రాంతాలు, ఆహారం భుజించే ప్లేట్ల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం విజిలెన్స్ అధికార బృందం విద్యార్థులతో కలిసి ఆహార పదార్థాలను రుచి చూశారు. ఈ సందర్భంగా ధరణికోట (వెస్ట్) పాటశాల శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్లో నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి లోటుపాట్లు లేకపోవడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీలో విజిలెన్స్ తహశీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, సి.ఐ. ఎన్.లక్ష్మారెడ్డి, ఎం.జి.ఎన్.ప్రసాద , ఏపిఎం టి.శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు యం.విజయ, సి.హెచ్.రవిచంద్ర, ఎంఆర్‌సి అకౌంటెంట్ రెబ్బా ప్రసన్నకుమార్, షేక్.బాషా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులు, అధికారులకు శిక్షణా కార్యక్రమం

**రాజుపాలెం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 2023-2024 ఆర్థిక సంవత్సరమునకు గాను గ్రామస్థాయి పంచాయితీరాజ్ ఆర్థిక ప్రణాళిక తయారీ



భాగం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 2 నుండి 8 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపాఈరు. శుక్రవారం మొక్కపాడు, రెడ్డిగూడెం, బ్రాహ్మణపల్లి, 3వతేదీన ఇనిమెట్ల, బలిజేపల్లి, ఉప్పలపాడు, 5న గణపవరం, కొత్తూరు, బీరవల్లిపాయ, చౌటపాపాయపాలెం, కొత్త భోజనం, అనుపాలెం, 7న అంచులవారిపాలెం, కోటనెమలిపురి, 8న రాజుపాలెం, దేవరంపాడు గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, ఎంఈఓ మల్లికార్జునశర్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భావన, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఐపిఎల్‌కొత్తరూల్ 'ఇంపాక్ట్‌ప్లేయర్'

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023లో బిసిసిఐ కొత్తరూల్ ప్రవేశపెట్టనున్నది. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ అమలవుతోంది. ఇంపాక్ట్‌ప్లేయర్ అంటే ఒక ప్రత్యామ్నాయం అలాగే ఉంటుంది. అయితే ఈ ఇంపాక్ట్‌ప్లేయర్‌రూల్ నిబంధనల్లో కొన్ని మార్పులున్నాయి. ఈ కొత్తరూల్‌ను వచ్చేసీజన్‌నుంచి అమలుచేస్తున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. ఐపిఎల్‌కు పరిచయం అవుతున్న ఈ కొత్తనిబంధన భిన్నంగా ఉంది. రెండు ఇన్నింగ్స్‌లోనూ 14వ ఓవర్‌ముగిసేలోపే ఈ ఇంపాక్ట్‌ప్లేయర్‌ను బరిలోకి దించాల్సి ఉంటుంది. కెప్టెన్, హెడ్‌కోచ్, మేనేజర్ ఈ సమాచారం ఆన్‌ఫీల్డ్ అంపైర్లు, లేదా నాలుగో అంపైర్‌కు చెప్పాలి. ఒకవేళ గాయపడిన ప్లేయర్‌స్థానంలో ఇంపాక్ట్‌ప్లేయర్ వస్తే ఇక గాయపడిన క్రికెటర్ మళ్లీ వచ్చే ఛాన్స్ ఉండదు. రూల్‌ప్రకారం రెండు టీమ్స్ తమ తుదిజట్టులోని ఓ ప్లేయర్‌ను మ్యాచ్ ఆడుతున్న సమయంలో మరో ప్లేయర్‌తో భర్తీచేయవచ్చు. ఇది నిర్బంధం ఏమీకాదు. వాళ్లకు ఉపయోగపడుతుందనిభావిస్తే ఆప్షన్ తీసుకోవచ్చు. ఇప్పటికే సయ్యద్‌ముస్తాక్ ఆలీట్రోఫీలో ఈ నిబంధనను బిసిసిఐ అమలుచేసింది. ఢిల్లీకి చెందిన 22 ఏళ్ల హృతిక్‌షోకీన్ తొలి ఇంపాక్ట్ ప్లేయర్‌గానిలిచాడు. ఆతడిని తీసుకున్న తర్వాత ఢిల్లీ టీమ్ 71 పరుగులతో గెలిచింది. ఈలెక్కన మ్యాచ్‌ఫలితాలను తారుమారుచేసే సత్తా ఇంపాక్ట్‌ప్లేయర్‌కు ఉంటుంది.

## సౌరాష్ట్రకే విజయ్ హజారే ట్రోఫీ

**ముంబయి:** విజయ్ హజారే ట్రోఫీని సౌరాష్ట్ర జట్టు సాధించింది. ఫైనల్‌లో రాణించిన జట్టు విజేతగా ట్రోఫీని సాధించింది. మహారాష్ట్రపై పోరాడి విజయంసాధించింది. సౌరాష్ట్ర బ్యాటర్ షెల్డన్ జాక్సన్‌కే గెలుపుఘనత దక్కుతుంది. మరో ఎండ్‌లో వికెట్లుపడుతున్నా ఒంటరి పోరాటంచేసి జట్టుకు విజయం సాధించాడు. 133 పరుగులుచేసాడు. 12ఫోర్లు, ఐదు సిక్స్‌లు సాధించాడు. మహారాష్ట్ర నిర్దేశించిన 249 పరుగుల లక్ష్యాన్ని సౌరాష్ట్ర 46.3ఓవర్లలో ఐదు వికెట్లునష్టంతో ఛేదించింది. చివరిసారిగా రెండేళ్ల క్రితం ట్రోఫీఫైనల్ వరకూ వెళ్లిన సౌరాష్ట్ర జట్టు ఐదేళ్ల తర్వాత తన కల నెరవేర్చుకుంది. సౌరాష్ట్ర ఇన్నింగ్స్ చివరిలో షెల్డన్ జాక్సన్‌కు చిరాగ్‌జానీ 30 పరుగులుచసి అద్భుత సహకారం అందించాడు.

# ఐపిఎల్ వేలంలో 991 మంది క్రికెటర్లు

## 277 మంది విదేశీయులే

### 714 మంది భారత క్రికెటర్లు నమోదు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ మినీ వేలం ఈనెల 23వ తేదీ కొచ్చిలో జరగనున్నసంగతి తెలిసిందే. ఈ వేలానికి మొత్తం 991 మంది క్రికెటర్లు పాల్గొంటున్నారు. వీరిలో 714 మంది భారతీయులుకాగా 277 మంది విదేశీక్రికెటర్లు ఉన్నారు. నవంబరు30వరకూ ఆటగాళ్లవేలంకోసం రిజిస్ట్రేషన్ పూర్తి అయింది. మొత్తం పదిఫ్రాంచైజీలు కలిపి 87 మంది ఆటగాళ్లను ఎంపికచేసుకోనున్నాయి. 20 అసోసియేట్‌దేశాలకు చెందిన 185 మంది క్యాప్డ్ ప్లేయర్లు, 786 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు వేలంలో పాల్గొంటున్నారు. వేలానికి రానున్న 991 మంది ఆటగాళ్లలో 19 మంది భారతక్యాప్డ్ ప్లేయర్లుకాగా 166 మంది అంతర్జాతీయ క్యాప్డ్ ప్లేయర్లు. 604 మంది భారత అన్‌క్యాప్డ్ ఆటగాళ్లు, 88 మంది అంతర్జాతీయ అన్‌క్యాప్డ్ ఆటగాళ్లున్నారు. వేలంలో పాల్గొంటున్న విదేశీ క్రికెటర్ల విషయానికి వస్తే ఆస్ట్రేలియానుంచి అత్యధికంగా 57 మంది ఆటగాళ్లు ఉండగా దక్షిణాఫ్రికానుంచి 52 మంది ఉన్నారు.

ఇంగ్లండ్‌నుంచి 31 మంది పాల్గొంటుండగా వెస్టిండీస్‌నుంచి 33 మంది క్రికెటర్లు,న్యూజిలాండ్‌నుంచి 27 మంది, శ్రీలంకనుంచి 23 మంది వేలంలో పాల్గొంటున్నట్లు తేలింది. ఇంగ్లండ్ క్రికెటర్లు శామ్‌కరన్, బెన్‌స్టోక్స్, ఆదిల్‌రషీద్‌లతోపాటు సన్‌రైజర్స్ హైదరాబాద్ రిలీజ్‌చేసిన కేన్ విలియమ్సన్, ఆస్ట్రేలియా ఆటగాడు కామెరాన్‌గ్రీన్ వేలంలోప్రధాన ఆకర్షణగా ఉంటారు. టి20 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా నిలిచిన సామ్‌కరన్ రూ.2 కోట్ల బేస్‌ధరతో వేలంలోకి వస్తున్నాడు. భారత ఆటగాళ్లెవరకూ కూడా రూ.2కోట్ల బేస్‌ధరతో వేలంలోకి రాలేదు. మినీవేలం క్రిస్మస్ పండుగ ముందుజరుగుతుండటం ఎక్కువశాతం ఫ్రాంచైజీల సహాయక సిబ్బంది విదేశాలకు చెందినవారు కావడంతో వేలాన్ని వాయిదా వేయాలని ఫ్రాంచైజీలు బిసిసిఐని కోరుతున్నాయి. దీనికి బోర్డు సుముఖంగా ఉంటుందని అంచనావేసారు. కానీ బోర్డు మాత్రం ముందునిర్ణయించిన తేదీల్లోనే వేలం నిర్వహించేందుకు సిద్ధం అయింది. హ్యూజ్ అడ్మిడెస్ ఆధ్వర్యంలో మినీ వేలంప్రక్రియ జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఐపిఎల్ 2022 మెగా వేలం సమయంలో అడ్మిడెస్ కుప్పకూలడంతో ఆయనస్థానంలో చారుశర్మ వేలాన్ని నిర్వహించారు. మెగావేలం తుదిదశలో ఎడ్మిడెస్ వేలంలో పాల్గొన్నారు.

# సిఎస్కే బౌలింగ్‌కోచ్‌గా డ్వేన్‌బ్రావో



**ముంబయి:** ఐపిఎల్‌చరిత్రలో ఎక్కువ వికెట్లుతీసిన బౌలర్‌గా గుర్తింపు పొందిన కరేబియన్ ఆల్‌రౌండర్ డ్వేన్‌బ్రావో ఐపిఎల్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఇప్పటివరకూ తాను ఆడిన సిఎస్కేకు బౌలింగ్‌కోచ్‌గా వ్యవహరిస్తున్నట్లు వెల్లడించాడు. బ్రావోను బౌలింగ్‌కోచ్‌గా నియమించిన అంశాన్ని చెన్నై సూపర్‌కింగ్స్ తన వెబ్‌సైట్‌లో ప్రకటించింది. వ్యక్తిగత కారణాలతో లక్ష్మీపతి బాలాజీ ఏడాదిపాటు కోచింగ్‌కు దూరంగా ఉండనుండటంతో ఆతడిస్థానంలోబ్రావో తమ బౌలింగ్‌కోచ్‌గా వ్యవహరిస్తాడని సూపర్‌కింగ్స్ తెలిపింది. సూపర్‌కింగ్స్ అకాడమీకి బాలాజీసేవలుకొనసాగుతాయని సీఎస్కే ప్రకటించింది. ఐపిఎల్‌లో తాను ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్ అనుకోవడంలేదని, ఐపిఎల్‌చరిత్రలోభాగం కావడం సంతోషంగా ఉందని బ్రావో వెల్లడించాడు. అద్భుతమైన ఐపిఎల్‌కెరీర్‌పూర్తిచేసుకున్న బ్రావోకు సిఎస్కే సిఇఒ కెఎస్‌విశ్వనాథన్ అభినందనలు తెలిపారు. దశాబ్దానికిపైగా సూపర్‌కింగ్స్ ఫ్యామిలిలో బ్రావో కీలక ఆటగాడిగా ఉన్నాడని ఆయన గుర్తుచేసారు. బ్రావోతో తమ అనుబంధం కొనసాగుతుందన్నారు. బ్రావో అనుభవాన్ని తాము ఉపయోగించుకుంటామన్నారు. ఆతడి మార్గదర్శకంలో తమ బౌలింగ్ విభాగంమరింత బలపడుతుందని విశ్వనాథన్ పేర్కొన్నారు.

161 ఐపిఎల్ మ్యాచ్‌లు ఆడిన బ్రావో 183 వికెట్లు తీసాడు. దాదాపు 130 స్ట్రైక్‌రేట్‌తో 1560 పరుగులుచేసాడు. సిఎస్కే విజయాల్లోబ్రావోకీలకపాత్రపోసించాడు. 2011నుంచి సూపర్‌కింగ్స్ తరపున ఆడుతున్న బ్రావో ఆ జట్టు 2011,2018,2021ల్లో ఐపిఎల్‌గెలిచింది. 2014లో ఛాంపియన్స్ లీగ్ టి20 గెలవడంలో కీలకం అయ్యాడు. రెండుసార్లు పర్పుల్‌క్యాప్‌సాధించిన తొలి విదేశీ బౌలర్‌గాబ్రావో రికార్డుసాధించాడు. 2013, 2015సీజన్లలో అత్యధికవికెట్లు తీసాడు. సిఎస్కే తరపున 144 మ్యాచ్‌లు ఆడిన కరేబియన్ ఆల్‌రౌండర్‌ఫ్రాంచైజీ తరపున 168 వికెట్లు తీయడంతోపాటు 1556 పరుగులుచేసాడు. ముంబయి ఇండియన్స్ కీరన్‌పోలార్డ్‌కూడా ఇటీవలే ఐపిఎల్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ వెంటనే ఆతడిని తమ బ్యాటింగ్‌కోచ్‌గా నియమించుకుంది.



# నాకౌట్‌చేరిన జపాన్, స్పెయిన్ జట్లు

**దోహా:** ఖతార్‌వేదికగా జరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ పోటీల్లో సంచలనాలు నమోదవుతున్నాయి. జపాన్, స్పెయిన్‌జట్లు నాకౌట్స్‌కుచేరాయి. నాలుగుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన జర్మనీ ఇంటిదారిపట్టింది. తమ తొలిమ్యాచ్‌లో ఏడుగోల్స్ తేడాతో నెగ్గిన స్పెయిన్ జపాన్‌తో మ్యాచ్‌ను డ్రా చేసుకున్నా నాకౌట్స్ చేరుతోంది. ఇలాంటి నేపథ్యంలో మ్యాచ్‌ప్రారంభించిన స్పెయిన్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. ఆట మొదలైన పదో నిమిషంలోనే స్పెయిన్ ప్లేయర్ అల్వారో మొరాటా గోల్‌చేసాడు. దీనితో స్పెయిన్ 1:0 తేడాతో నిలిచింది. తర్వాత జపాన్‌కు గోల్‌చేసే ఛాన్స్ ఇవ్వలేదు. విజయంతోగ్రూప్ టాపర్‌గా నిలిచేందుకు యత్నించింది. సెకండాఫ్‌లో జపాన్‌దూకుడు పెంచింది. మూడోనిమిషంలోనే జపాన్ ప్లేయర్ రిత్సు డోన్ అద్భుతగోల్‌తో స్కోర్లు సమంచేసాడు. తర్వాతమూడోనిమిషానకే టనాక మరోగోల్‌చేసి జపాన్‌ఖు ఆధిక్యంలో ఉంచాడు. గోల్‌చేసేక్రమంలో బంతి ఆటపరిధిని దాటి బయటకువెళ్లినట్లు కనిపించింది.

కానీ విడియో అసిస్టెంట్ రిఫరీ టనాకచేసిన గోల్‌ను లెక్కలోకి తీసుకున్నాడు. దీనితో జపాన్ 2:1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన జపాన్‌గ్రూప్ టాపర్‌గా నాకౌట్స్‌లోకి వచ్చింది. జపాన్ ఇకపై గత వరల్డ్‌కప్ రన్నరప్‌లు క్రోయేషియాతో తలపడుతుంది. తొలినాకౌట్ మ్యాచ్‌లో మొరాకోను ఢీకొనేందుకు స్పెయిన్ సిద్ధం అవుతోంది.

# ఆసుపత్రిలో చేరిన రిక్కీపాంటింగ్



**పెర్త్:** ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రిక్కీపాంటింగ్ ఆసుపత్రిలో చేరారు. పెర్త్‌వేదికగా ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌మధ్య టెస్టుమ్యాచ్ జరుగుతుండగా మూడోరోజు లంచ్ సమయంలో గుండెసంబంధిత సమస్య కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఛానెల్7 తరపున వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఆయన ముందు జాగ్రత్తగా టెస్టులు చేయించుకోవడంకోసం ఆసుపత్రిలో చేరారని చెపుతున్నారు. తొలిటెస్టు మిగతా రెండురోజుల్లో పాంటింగ్ అందుబాటులో ఉంటాడా లేదా అన్నఅంశంపై స్పష్టత రాలేదు. మూడోరోజు లంచ్ సమయంలో పాంటింగ్ వ్యాఖ్యాతగా రాలేదు. దీనితో ఆరాతీస్తే ఆయన ఆసుపత్రిలో చేరినట్లు చెపుతున్నారు. తాను సజావుగానే ఉన్నానని, సహచరులకు పాంటింగ్ చెప్పినట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్తల కోసమే ఆసుపత్రికివెళ్లినట్లు చెపుతున్నారు. 1974లో జన్మించిన రిక్కీపాంటింగ్ భారత దిగ్గజక్రికెటర్ సచిన్ టెండూల్కర్‌కు సమకాలికుడు. ప్రపంచక్రికెట్‌లోనే అత్యంత విజయవంతమైన సారథిగా పాంటింగ్ గుర్తింపుపొందాడు. 324 మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియాకు కెప్టెన్‌గా వ్యవహరించిన రిక్కీ 220 మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించాడు. ఆతడి విజయాలశాతం 67.91కావడం గమనార్హం. ఆధునిక క్రికెట్‌లో ఉత్తమ బ్యాటర్లలో ఒకడిగా గుర్తింపుపొందిన పాంటింగ్ టెస్టుల్లో ఆస్ట్రేలియా తరపున అత్యధికశతకాలుబాదిన ఆటగాడిగా రికార్డు సాధించాడు. పాంటింగ్ ఆసీస్‌కు రెండు ప్రపంచ కప్‌లుఅందించాడు. 2012లోనే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్‌ప్రకటించిన రిక్కీప్రస్తుతం కామెంటేటర్‌గా, కోచ్‌గా సేవలందిస్తున్నారు. ఐపిఎల్‌లో ఆయన ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్‌గా ఉన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిది రోజులుగా లాభపడ్డాయి. శుక్రవారం ఆ లాభాలను పోగొట్టుకుని నష్టాల్లో ముగిసింది. ఉదయమే నష్టాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరోవైపు వరుస లాభాల నేపథ్యంలో గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారు. చివరికి సెన్సెక్స్ 415.69 పాయింట్లు నష్టపోయి 62,868.50 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 116.40 పాయింట్లు క్షీణించి 18,696.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాక్టర్ రెడ్డీస్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతీ సుజుకి, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.33వద్ద నిలిచింది. వీనస్ పైప్స్ షేరు శుక్రవారం 5.10 శాతం పెరిగి రూ.715 వద్ద స్థిరపడింది. హిమాలయన్ ఫైనాన్స్ ఓపెన్ మార్కెట్‌లో 5 మిలియన్ల షేర్లను కొనుగోలు చేయడమే ర్యాలీకి కారణంగా చెప్పవచ్చు. టాటా స్టీల్ గత నాలుగు రోజుల్లో ఆరు శాతానికిపైగా పెరిగి 3 నెలల గరిష్టానికి చేరింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఉక్కు ఎగుమతులపై సుంకాన్ని తొలగించిన విషయం విదితమే. అయితే శుక్రవారం ఈ షేరు ఒకశాతం పెరిగి రూ.111.95 వద్ద నిలిచింది. బ్లాక్ డీల్ ద్వారా 5శాతం షేర్లు చేతులు మారిన నేపథ్యంలో పాలసీబజార్ మాతృ సంస్థ పిబి ఫిన్‌టెక్ షేరు ఇంట్రాడేలో 6శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.10శాతం పెరిగి 485.60 రూపాయల వద్ద స్థిరపడింది.




# పాలసీబజార్‌లో సాఫ్ట్‌బ్యాంకు వాటాల అమ్మకం!

**ముంబై, డిసెంబరు 2:** గత కొన్ని వారాలుగా పెద్ద ఇన్వెస్టర్లు స్టార్టప్ కంపెనీల్లోని తమ వాటాలను క్రమంగా తగ్గించుకుంటున్నాయి. బ్లాక్ డీల్స్ రూపంలో తమకు ఉన్న వాటాలను విక్రయిస్తున్నాయి. అయితే ఈ సారి పాలసీ బజార్ వంతు వచ్చినట్లు ప్రముఖ బిజినెస్ సంస్థలు వెల్లడించాయి. తాజా వివరాల ప్రకారం డిసెంబరు 2న బ్లాక్ డీల్ రూపంలో సాఫ్ట్‌బ్యాంకు తన వాటాలను విక్రయిస్తున్నాయని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సాఫ్ట్‌బ్యాంకుకు పాలసీబజార్‌లో 10శాతం వాటాను కలిగి ఉంది. ఈ క్రమంలో ఫిన్‌టెక్ కంపెనీలో తన వాటాలను సగానికి తగ్గించుకుంటున్నట్లు తెలుస్తోంది. సాఫ్ట్ బ్యాంకు విక్రయిస్తున్న వాటాల విలువ దాదాపు రూ.వెయ్యి కోట్లు ఉంటుందని సమాచారం. బ్లాక్ డీల్‌లో ఒక్కో షేరును రూ.440 బేస్ ధరకు విక్రయించనున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ వార్తల నేపథ్యంలో పిబి ఫిన్ టెక్ లిమిటెడ్ స్టాక్ ఎన్ఎస్ఇలో 2.30శాతం పెరిగి రూ.471.65 వద్ద ట్రేడవుతోంది. సిటి బ్యాంకు ఈ డీల్‌కు ఏకైక బ్రోకరేజ్‌గా ఉన్నట్లు తెలుస్తోంది.

SoftBank

policybazaar.com Compare. Buy. Save.

## మారుతీ కార్ల ధరల పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహన తయారీ సంస్థ మారుతీ సుజుకి కొత్త యేడాదిలో కార్ల ధరలను పెంచనున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా ద్రవ్యోల్బణ పరిస్థితులు కొనసాగుతుండడం, ఇటీవల ఖర్చులను నియంత్రించే క్రమంలో ఒత్తిడి కారణంగా జనవరి నుంచి తమ వాహనాల ధరలను పెంచాలని భావిస్తున్నట్లు కంపెనీ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. వ్యయాన్ని తగ్గించేందుకు కంపెనీ అవసరమైన అన్ని చర్యలు తీసుకునే ప్రయత్నాలు చేస్తోందని, వీలనంత తక్కువగా ధరలను పెంచేందుకు చూస్తున్నామని, ఈ క్రమంలో ఇటీవల పరిణామాల కారణంగా వినియోగదారులపై కొంతమేరకు ప్రభావం పడక తప్పదని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే మోడల్‌ని బట్టి కార్ల ధరల పెరుగుదల ఉంటుందని స్పష్టం చేసింది. ప్రస్తుతానికి ఎంతమేరకు ధరలను పెంచాలనే దానిపై సమీక్షిస్తున్నామని, త్వరలో వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపింది.

## మార్కెట్లోకి బెంజ్ ఎలక్ట్రిక్ ఎస్‌యువి

**ముంబై, డిసెంబరు 2:** లగ్జరీ కార్ మేకర్ మెర్సిడెస్ బెంజ్ మరో కొత్త 'ఈక్యూబీ' ఎలక్ట్రిక్ కారును భారతీయ మార్కెట్లలో లాంచ్ చేసింది. బెంజ్ ఈక్యూబీ ఎలక్ట్రిక్ కారు కోసం బుకింగ్‌లను కూడా ప్రారంభించింది. ఆసక్తి ఉన్న కస్టమర్లు కేవలం రూ.1.5 లక్షలు చెల్లించి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. మెర్సిడెస్ బెంజ్ ఈక్యూబీ 300, మెర్సిడెస్ బెంజ్ ఈక్యూబీ 350 అనే రెండు వేరియంట్లలో స్కోస్ బ్లాక్, రోజ్ గోల్డ్, డిజిటల్ వైట్, మౌంటైన్ గ్రే, ఇరిడియం సిల్వర్ అనే 5 కలర్ ఆప్షన్స్‌లో లభ్యం. దీంతోపాటు జిఎల్‌బి త్రీ-రో ఎస్‌యువిని కూడా తీసుకొచ్చింది. బెంజ్ ఈక్యూబీ ఎలక్ట్రిక్ ఎస్‌యువిలో 66.5కెడబ్ల్యూహెచ్ బ్యాటరీని జోడించింది. ఈ బ్యాటరీ ప్యాక్ 225బిహెచ్‌పి, 390 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఎసి, డిసి ఛార్జింగ్ రెండింటినీ సపోర్ట్ చేసే మోడల్, డబ్ల్యూఎల్‌టిపి-సర్టిఫైడ్ బ్యాటరీ ఫుల్ ఛార్జ్‌తో గరిష్టంగా 423 కిలోమీటర్ల రేంజ్ అందిస్తుంది.

# వాణిజ్యం

## ఆరా ఎయిర్‌తో విప్రో టైఅప్

**ముంబై, డిసెంబర్ 2:** వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో పట్టణీకరణ కూడా అంతే వేగంగా జరుగుతోంది. దీనికి తగినట్లుగానే ఎయిర్ పొల్యూషన్ కూడా పెరుగుతోంది. అయితే చాలా కారణాల వల్ల తగ్గుతున్న గాలి నాణ్యత మనుషుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తూ, ఆయుర్దాయాన్ని తగ్గిస్తోంది. ఈ క్రమంలో ఎయిర్ క్వాలిటీకి సంబంధించిన పరికరాల వ్యాపారం ఊపందుకుంటోంది. గాలి నాణ్యత సమస్యలకు పరిష్కారాలను అందించేందుకు విప్రో లైటింగ్ ఇటలీకి చెందిన ఆరా ఎయిర్ కంపెనీతో జత కడుతోంది. ఈ ఒప్పందం దేశవ్యాప్తంగా కంపెనీ వ్యాపార విస్తరణకు ఎంతగానో ఉపయోగపడనుంది. దీని ఫలితంగా కంపెనీ తన వ్యాపార పోర్ట్‌ఫోలియోకు ఇండోర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ వ్యాపారాన్ని జోడిస్తోంది. ఈ కారణంగా ఇకపై రెండు కంపెనీలు సంయుక్తంగా దేశీయ మార్కెట్లో తమ సేవలను అందించనున్నాయి. మొబైల్ యాప్ ద్వారా గాలి నాణ్యతను గ్లోబల్ స్టాండర్డ్స్‌లో పర్యవేక్షించే సర్వీస్‌ను ప్రారంభించనున్నట్లు విప్రో వెల్లడించింది. ఈ వ్యాపారాన్ని బహుళ రంగాల్లోకి విస్తరించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు లైటింగ్, సీటింగ్ సేవల్లో ఉన్న విప్రో, ఆరా ఎయిర్‌తో జతకట్టి మరిన్ని సేవలను అందించడానికి సిద్ధమవుతోంది. ఈ రోజుల్లో మెరుగైన ఇండోర్ గాలి అవసరాలు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. నగరాల విస్తరణతో పాటు ఎత్తైన భవనాలు పెరగటంతో స్వచ్ఛమైన గాలి కోసం పరిష్కారాలు వసరం అవుతున్నాయి. దీనికి తోడు ప్రజలు ఎక్కువ సమయం ఆఫీసుల్లో గడపాల్సి రావడంతో అందుకు అవసరమైన పరిష్కారాలకు ప్రాథమిక అవసరాల్లో ఒకటిగా ఉంది. ఇది కంపెనీ వ్యాపారానికి, వేగంగా విస్తరించడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.




## ఎస్ బ్యాంకు వాటాలకు ఆర్‌బిఐ గ్రీన్ సిగ్నల్

**ముంబై, డిసెంబరు 2:** ఎస్ బ్యాంకులో 9.99 శాతం వరకూ వాటాలు కొనుగోలు చేయడానికి ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజాలు ది కార్లైల్ గ్రూప్, యాడ్వెంట్‌లకు రిజర్వ్ బ్యాంకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్ బ్యాంకులో రూ.8వేల కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయనున్నట్లు ఈ యేడాది జులైలో ఈ రెండు సంస్థలు ప్రతిపాదించాయి. నిబంధనల ప్రకారం బ్యాంకులో 5శాతానికి మంచి వాటాలు తీసుకోవాలంటే ఆర్‌బిఐ అనుమతి తప్పనిసరి. కార్లైల్, యాడ్వెంట్ ప్రతిపాదనలపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెండు వేర్వేరు లేఖల ద్వారా నవంబరు 30న షరతులతో కూడిన ఆమోదం తెలిపినట్లు బ్యాంకు వెల్లడించింది.





## ప్రీ-ఫైలింగ్‌తో ఐపిఒకు టాటా ప్లే!

**ముంబై, డిసెంబరు 2:** ప్రి-ఫైలింగ్ మార్గాన ఐపిఒకి దరఖాస్తు చేసుకున్న తొలి కంపెనీగా టాటా ప్లే నిలిచింది. నవంబరు 29న ఈ కంపెనీ రహస్యంగా సెబీకి ఐపిఒకు సంబంధించిన ముసాయిదా పత్రాలను అందించింది. ఐపిఒకి సంబంధించిన కొన్ని నిబంధనల్ని సెబి గత నెలలోనే సవరించింది. అందులో భాగంగా కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి సంబంధించిన వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఐపిఒకి సంబంధించిన అన్ని అంశాల్లో కంపెనీకి స్పష్టత వచ్చే వరకు ఈ వివరాల్ని రహస్యంగా ఉంచొచ్చు. ముసాయిదా పత్రాలు కేవలం సెబీకి మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యామ్నాయ విధానాన్ని రహస్య ఫైలింగ్‌గా పేర్కొంటున్నారు. ఇది అమెరికాలో ఇప్పటికే అమల్లో ఉంది. ఐపిఒ దరఖాస్తుపై సెబి తమ పరిశీలనలను సంస్థకు తెలియచేస్తుంది. తదనుగుణంగా కంపెనీలు మార్పులు చేసి మరోసారి పత్రాలు సమర్పించాలి. అప్పుడు మాత్రం వివరాల్ని బహిర్గతం చేయాల్సి ఉంటుంది. ఐపిఒకి వెళ్లేందుకు కంపెనీలు కచ్చితంగా నిర్ణయించుకునే వరకు వ్యాపార పరమైన రహస్యాలు బహిర్గతం కాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే సెబి ఈ విధానాన్ని ప్రవేశ పెట్టింది.




## దేహాత్‌కు రూ.486 కోట్ల నిధులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** అగ్రిటెక్ స్టార్టప్ దేహాత్ రూ.486 కోట్ల నిధులను సమీకరించింది. సోఫినా వెంచర్స్, టెమసెక్‌తో పాటు ఇప్పటికే కంపెనీలో పెట్టుబడులు పెట్టిన ఆర్‌టిపి గ్లోబల్ పార్ట్‌నర్స్, ప్రోసస్ వెంచర్స్, లైట్‌రాక్ ఇండియా ఈ మొత్తాన్ని సమకూర్చాయి. కంపెనీ నిధులు సమీకరించడం గడచిన రెండేళ్లలో ఇది మూడోసారి. 2012లో దేహాత్ ఏర్పాటైంది. 10వేలకు పైచిలుకు దేహాత్ సెంటర్ల ద్వారా దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో 15 లక్షల మంది రైతులను డిజిటల్ వేదికగా కొనుగోలుదార్లతో అనుసంధానించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14